ఆంధ్రజ్యోతి
చిత్తూరు
ఆదివారం, 13 ఆగస్టు 2017



SUNDAY SPECIAL

లాఠీ దెబ్బలకు కదుములు తేలిన ఒళ్లు, కొరడా వాతలకు నెత్తురోడిన చర్మం, ఇరుకు జైళ్లలో మగ్గిన బతుకులు.. చిత్తూరు జిల్లా పోరు వీరుల త్యాగాల చరిత్రలో ఆఖరి సంతకం అతడు. చిత్తూరు జిల్లాలో ఉప్పెనై ఎగసిన భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రకు సజీవ సాక్ష్యం అతడు. ఠానేదార్ చిన రాజన్న! పలమనేరు పట్టణంలో ఇరుకు అద్దె ఇంటిలో నిరాడంబరంగా బతుకుతున్న 98 ఏళ్ళ వృద్ధుడు. ఏడు పదులు నిండిన స్వతంత్ర భారత సంబరాలకు తిరుపతి వేదికవుతున్న వేళ మనకాలపు వీరుడి పోరు జ్ఞాపకాలను విందాం...

- సెంటర్‌స్ప్రెడ్‌లో -

మనకాలం వీరుడు
ఠానేదార్ చిన రాజన్న

తాను పోతే అనాథలవుతారనుకుందేమో ఆ తల్లి.ఎన్నో మొక్కులు,మరెన్నో నోముల తరువాత పుట్టిన ఇద్దరు బిడ్డలకు విషం తాగించి తానూ తాగేసింది.అయితే విధి మరోలా వుంది.బిడ్డలిద్దరూ చనిపోయారు.ఆ విషయం తెలియని అమ్మ మాత్రం ఆస్పత్రిలో కొనప్రాణంతో కొట్టుమిట్టాడుతోంది. అత్తగారన్న చిన్న మాట తట్టుకోలేక బిడ్డలతో పాటు ప్రాణం తీసుకోబోయిన ఓ ఆవేశపరురాలి విషాద వుదంతమిది.



మృతులు వైష్ణవి,వర్షిణి

కాటేసిన కనురెప్ప!

- అమ్మ క్షణికావేశానికి ఇద్దరు పసికందుల బలి
- శోకసంద్రమైన కురవపల్లె

వివరాలు 3వ పేజీలో

రేపు తిరుపతికి
సీఎం రాక

- అవిలాల హౌసింగ్ కాలనీకి, ఏసీబీ, విజిలెన్స్ ఆఫీసులకు ప్రారంభోత్సవం
- స్వయం సహాయక గ్రూపులతో ఇష్టాగోష్టి
- ఆగస్టు 15 వేడుకల్లో పాల్గొని తిరుగుపయనం

2



'సంప్రదాయ' హొయలు

కొంగులు రెపరెపలాడాయి..జూకాలు ఊయలలూగాయి..గాజులు గలగలమన్నాయి.. హారాల్లో పూసలు ఊసులాడాయి.. వడ్డాణాలు శూన్యంలో ఉండలేక కిందికి జారాయి.. ఆ వయ్యారం తట్టుకోలేని యువత గుండెలు జారి గల్లంతయ్యాయి...కుప్పంలో శనివారం నిర్వహించిన సంప్రదాయ దినోత్సవ వైభవమిది.

వివరాలు 6లో..



భాషాపండితులు మినహా ముగిసిన బదిలీల జాతర

- ఎనిమిదేళ్లకుపైగా ఒకే పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లు 4,929 మంది
- రిక్వెస్టు బదిలీపై వెళ్ళిన టీచర్లు 4,620
- ఇద్దరు ఎల్పీల మధ్య పదోన్నతి పంచాయితీతో ఆగిన 700మంది ఎల్పీల బదిలీ కౌన్సెలింగ్

వివరాలు 2లో..

రేపు తిరుపతికి సీఎం రాక

ఆంధ్రజ్యోతి, తిరుపతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వాతంత్ర్య దిన వేడుకల్లో పాల్గొనడానికి ఒక రోజు ముందే తిరుపతికి వస్తున్నారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు గన్నవరం నుంచి తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా వెళ్లి అవిలాల హౌసింగ్ కాలనీని ప్రారంభించి, ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. అక్కడి నుంచి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌కు చేరుకుంటారు. సాయంత్రం ఆరు గంటలకు ఏసీబీ, ఇంటరాక్షన్ కార్యాలయం, విజిలెన్స్-ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయాలను ప్రారంభిస్తారు. అనంతరం పద్మావతి అతిథిగృహానికి చేరుకుంటారు. సాయంత్రం 6.30 గంటలకు స్వయం సహాయక గ్రూపులతో ఇష్టాగోష్టి ఉంటుంది. ఆ తర్వాత కుప్పంలోని సేంద్రీయ వ్యవసాయ కేంద్రాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తారు. రాత్రి 7.45 నుంచి 8.30 గంటల వరకు పార్టీ సమావేశం ఉంటుంది. రాత్రికి అక్కడే బస చేస్తారు. మంగళవారం ఉదయం 8.50 గంటలకు పద్మావతి అతిథిగృహం నుంచి తారాకరామ స్టేడియానికి చేరుకుని స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొంటారు. తేనీటి విందు స్వీకరించి.. ఉదయం 11.30గంటలకు స్టేడియం నుంచి విమానాశ్రయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రత్యేక విమానంలో బయల్దేరుతారు.

ముక్కంటి సేవలో జస్టిస్ నాగార్జునరెడ్డి



శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని శనివారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగార్జునరెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డి, ఎస్ఐ సంజీవకుమార్, పీఆర్వో హరిబాబుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రెడిట్ కార్డు ద్వారా రూ.3.40 లక్షల డ్రా

ఆన్‌లైన్ మోసంపై డీఈఈ ఫిర్యాదు

సైబర్‌క్రైం కింద కేసు నమోదు

చిత్తూరు టౌన్: క్రెడిట్ కార్డు నుంచి రూ.3.40 లక్షలు డ్రా చేసినట్లు సెల్‌ఫోన్‌కు మెసేజ్ రావడంతో ఆ ఇంజనీర్ ఆందోళన చెందారు. వెంటనే ఆన్ లైన్ లో ఆరా తీయగా ఆ మొత్తానికి వస్తువులు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. దీనిపై శనివారం ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలివీ.. చిత్తూరు ఆర్అండ్‌బీ కార్యాలయంలో ప్రసాద్‌రెడ్డి డీఈఈగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో రూ.3.4 లక్షల వస్తువులు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసినట్లు శనివారం సాయంత్రం ఆయన సెల్‌ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. దీనిపై ఆయన ఆన్ లైన్ లో వివరాలు పరిశీలించగా తన క్రెడిట్‌కార్డును ఉపయోగించి అక్రమ కొనుగోళ్లు జరిగినట్లు గుర్తించారు. ఈ మోసంపై వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై సైబర్‌క్రైం కింద కేసు నమోదు చేసినట్లు సీఐ విజయకుమార్ పేర్కొన్నారు.

ముగిసిన టీచర్ల బదిలీల జాతర

మొత్తం 9,549 మందికి బదిలీ ● 712 మంది భాషా పండితులకు పెండింగ్

నాలుగైదు రోజుల్లో ఆన్‌లైన్ ద్వారా జాయినింగ్ ఆర్డర్స్

చిత్తూరు సిటీ: జిల్లాలో గత 12 రోజులుగా కొనసాగిన టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ ఎట్టకేలకు శనివారం మధ్యాహ్నంతో ముగిసింది. 715మంది భాషా పండితులు మినహా అన్ని కేటగిరీల టీచర్లకు కౌన్సెలింగ్ పూర్తయింది. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో రెండు వారాలకు ముందుగానే ఈ ప్రక్రియ పూర్తయినా, పలుకారణాలతో జిల్లాలో ఆలస్యమైంది.

రేషనలైజేషన్‌పై ప్రభుత్వ జీవో మేరకు మూతపడే పాఠశాలల సంఖ్య నివేదికను విద్యాశాఖ అధికారులు సకాలంలో సిద్ధం చేయలేక పోవడమూ కారణమే. మరోవైపు కలెక్టర్, జిల్లా మంత్రి, విద్యాశాఖ కమిషనర్ పలురకాల ఆదేశాలూ జాప్యానికి తోడయ్యాయి. ఈ నేపథ్యంలో రేషనలైషన్ ఫైల్ సిద్ధమైనా ఉన్నతాధికారుల ఆమోదం పొందడానికి నెలరోజుల సమయం పట్టింది. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ మేరకు నెలరోజుల సమయమున్నా, వీలైనంత త్వరగా కౌన్సెలింగ్ ముగించాలంటూ విద్యాశాఖ కమిషనర్ నుంచి మౌఖిక ఆదేశాలందాయి. దీంతో రెండువారాల్లోపు ఈ ప్రక్రియను జిల్లా విద్యాశాఖ అధికారులు పూర్తి చేశారు. తొలుత టీచర్ల నుంచి అభ్యంతరాలు అధికంగా రావడం తదితర కారణాలతో ఒకటి రెండు రోజులు బదిలీల కౌన్సెలింగ్‌కు ఆటంకం కలిగింది. వీటిని పరిష్కరించడంలో అధికారులు విఫలమవడంపై ప్రభుత్వం స్పందించింది. దీంతో విద్యాశాఖ ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డిని జిల్లా పరిశీలకులుగా నియమించింది. ఆయన అమరావతి నుంచి టెక్నికల్ టీంను పిలిపించి కౌన్సెలింగ్ ప్రక్రియను వేగవంతం చేశారు. దీంతో అధికారులు నిర్ణయించిన షెడ్యూలు మేరకు బదిలీ కౌన్సెలింగ్ పూర్తయింది.

9,549 మందికి పూర్తయిన కౌన్సెలింగ్

జిల్లాలో వివిధ కేటగిరీలకు చెందిన 10,264 మంది టీచర్లకు బదిలీల కౌన్సెలింగ్ జరగాల్సి ఉంది. అయితే 715 మంది భాషా పండితులకు మినహా 9,549 మంది బదిలీలు నిర్వహించారు. ఈ మేరకు ఒకే పాఠశాలలో ఎనిమిదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న 4929 మంది కంపల్సరీ ట్రాన్స్‌ఫర్ కింద, 4620 మంది రిక్వెస్ట్ బదిలీ కింద కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారు. వీరిలో గ్రేడ్-2 హెడ్‌మాస్టర్లు 271 మంది, పీఎస్‌హెచ్ఎంలు(తెలుగు) 137 మంది, పీఎస్‌హెచ్ఎంలు(ఉర్దూ) 8 మంది బదిలీ అయ్యారు. ఇక బయోలాజికల్ సైన్స్ స్కూల్‌అసిస్టెంట్ (ఇంగ్లీష్) ఒకరు, బయోలాజికల్ సైన్స్(తమిళం) 14 మంది, బయోలాజికల్ సైన్స్ స్కూల్‌అసిస్టెంట్(తెలుగు) 699 మంది, బయోలాజికల్ సైన్స్ స్కూల్‌అసిస్టెంట్(ఉర్దూ) 27 మందికి బదిలీలు జరిగాయి. గణితం స్కూల్ అసిస్టెంట్స్(తమిళం) 16 మంది, గణితం స్కూల్ అసిస్టెంట్స్(తెలుగు) 824 మంది, గణితం స్కూల్ అసిస్టెంట్స్(ఉర్దూ) 30 మంది బదిలీ అయ్యారు. పీడీ స్కూల్ అసిస్టెంట్స్(తెలుగు) 51 మంది, ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్స్ (ఇంగ్లీష్) ఇద్దరు, ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్స్(తమిళం) 9 మంది, ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్స్(తెలుగు) 786 మంది, ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్స్(ఉర్దూ) 16 మంది, సాంఘికశాస్త్రం స్కూల్ అసిస్టెంట్(తమిళం) నలుగురు, సాంఘికశాస్త్రం స్కూల్ అసిస్టెంట్(తెలుగు) 556 మంది, సాంఘికశాస్త్రం స్కూల్ అసిస్టెంట్(ఉర్దూ) 20 మంది, స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) 803 మంది, స్కూల్ అసిస్టెంట్(హిందీ) 228 మంది, స్కూల్ అసిస్టెంట్(సంస్కృతం) ఒకరు, స్కూల్ అసిస్టెంట్(తమిళం) ఏడుగురు, స్కూల్ అసిస్టెంట్(తెలుగు) 315 మంది, స్కూల్ అసిస్టెంట్(ఉర్దూ) 14 మంది బదిలీ అయ్యారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్(తెలుగు) 280 మంది, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్(ఉర్దూ) ముగ్గురు, ఎస్జీటీలు(తెలుగు) 4206 మంది, ఎస్జీటీలు(ఉర్దూ) 149 మంది కౌన్సెలింగ్ ద్వారా బదిలీ అయ్యారు.

నాలుగైదు రోజుల్లో జాయినింగ్ ఆర్డర్స్....

ప్రస్తుత కౌన్సెలింగ్ ద్వారా బదిలీ అయిన టీచర్లకు నాలుగైదు రోజుల్లో జిల్లా విద్యాశాఖ అధికారులు జాయినింగ్ ఆర్డర్స్ అందజేయనున్నారు. బదిలీల జాబితా పరిశీలన తర్వాతే ఈ ప్రక్రియ జరగనుంది. కాగా, ఆన్‌లైన్‌లో ఉన్న జాయినింగ్ ఆర్డర్స్‌ను టీచర్లు స్థానిక నెట్ సెంటర్ల నుంచి తీసుకోవాలని అధికారులు పేర్కొన్నారు.


ఇద్దరు మహిళా ఎల్పీల మధ్య పదోన్నతి పంచాయితీ

తేల్చలేక వాయిదావేసిన విద్యాశాఖ అధికారులు ● ఆగిన 700మంది ఎల్పీల బదిలీ కౌన్సెలింగ్

చిత్తూరు సిటీ: ఇద్దరు మహిళా భాషాపండితులు పదోన్నతిపై కుస్తీకి దిగడంతో ఎవరు ముందో తేల్చలేని విద్యాశాఖ అధికారులు చివరకు వారిద్దరి పదోన్నతులను వాయిదా వేశారు. దీంతో జిల్లాలో మిగిలిన 700 మంది భాషాపండితుల పదోన్నతులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. జిల్లాలోని 56 మంది తెలుగు భాషాపండితులకు శుక్రవారం సాయంత్రంనుంచి పీసీఆర్ హైస్కూల్‌లో పదోన్నతుల ప్రక్రియను నిర్వహించారు. అయితే 55, 56 క్రమ సంఖ్య వచ్చేసరికి ఎ.జ్ఞానప్రసూన, పి.జ్ఞానప్రసూన అనే ఇద్దరు భాషాపండితులు డీఎస్సీలో తనకే ఎక్కువ మార్కులొచ్చాయని.. దాని ఆధారంగా తనకే ముందుగా పదోన్నతిని ప్రకటించాలని పట్టుబట్టారు. దాంతో వారిద్దరి సర్టిఫికెట్లు, ఎస్ఆర్‌లు చూడకుండా తేల్చితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని గుర్తించిన అధికారులు వారి పదోన్నతులను మాత్రమే వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అయితే జిల్లాలోని భాషాపండితుల్లో 56మందికి మాత్రమే పదోన్నతులు రావాల్సివుంది. దాంతో 55, 56 సీరియల్ నెంబర్లు కలిగిన వీరిద్దరి పదోన్నతులు మాత్రమే వాయిదా వేశారు. మిగిలిన వారందరికీ పదోన్నతుల ధ్రువపత్రాలను అందజేసి పంపేశారు. కాగా జిల్లాలో అన్ని క్యాటగిరీలకు చెందిన టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ పూర్తయినా 700 మంది భాషా పండితులకు మాత్రం ఎప్పుడు నిర్వహిస్తారనేది సమాధానం లేని ప్రశ్నగా తయారైంది. జిల్లాలోని భాషాపండితులకు న్యాయస్థానం ఆదేశాల మేరకే ప్రస్తుతం పదోన్నతులు కల్పిస్తున్నారు. అయితే వారిలో అర్హులందరికీ పదోన్నతులు కల్పించకుండా ఆ కేటగిరీకి చెందిన మిగిలిన టీచర్లకు బదిలీల కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తే న్యాయపరమైనా చిక్కులేవన్నా ఎదురవుతాయా అనే కోణంలో అధికారులు ఆలోచిస్తున్నట్లు తెలిసింది. జిల్లాలోని ఎస్జీటీలకు కౌన్సెలింగ్ ముగిసేలోగా భాషాపండితులకు కూడా పూర్తిచేయాలనే సంకల్పంతో ఏర్పాట్లు చేసినప్పటికీ ఇద్దరి మధ్య పంచాయితీ తెగక పోవడంతో వాయిదా వేశారు. ఈ విషయం విద్యాశాఖ కమిషనర్ కార్యాలయ అధికారుల దృష్టికి వెళ్ళడంతో వారు కూడా సంకోచిస్తూ జిల్లాలోని మిగిలిన 700 మంది భాషాపండితుల సీనియారిటీ జాబితాను విడుదల చేయలేదు.దీంతో శనివారం శెలవు దినమైన ప్పటికీ డీఈవో కార్యాలయం చుట్టూ భాషాపండితులు తిరగడంతో ఎప్పుడు నిర్వహిస్తామనే విషయాన్ని పత్రికల ద్వారా ప్రకటిస్తామని చెప్పిపంపేశారు. విద్యాశాఖ కమిషనరేట్‌లో ఐటీ విభాగం సిబ్బంది వరుస శెలవుల కారణంగా నాలుగు రోజులు అందుబాటులో వుండరు. కాబట్టి నాలుగు రోజుల తరువాతే బదిలీలకు కౌన్సెలింగు జరగనుంది.

మళ్లీ జీవించు..!

అవయవ దాతలవుదాం రండి ● నేడు అవయవదాన దినోత్సవం



తిరుపతి (వైద్యం): అంపశయ్యపై అల్లాడుతున్న బతుకులకు అవయవ దానం పునర్జన్మ. జీవితంపై ఆశ వదిలేసుకున్న అనేక మందికి అది అపర సంజీవని. తాము చనిపోతూ అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు అవయవదాతలు. దీనికి జీవన్‌దాన్ ట్రస్ట్ ఆసరాగా నిలుస్తోంది. ఒకప్పుడు అవయవదానం చేసే వాళ్లెవరూ ఉండేవారు కాదు. నేడు తెలుగు రాష్ట్రాల్లో మరణానంతరం తమ అవయవాలను జీవన్‌దాన్ ట్రస్ట్ ద్వారా బాధితులకు అమర్చాలని కోరుతూ పది వేల మంది లేఖలు రాశారు. రోడ్డు ప్రమాదాల్లోనూ ఇతరత్రా జీవన్మృతులుగా మారిన అనేక మంది కుటుంబీకులు ముందుకొస్తున్నారు. అయితే, అవయవ గ్రహీతల సంఖ్యకు అనుగుణంగా ఈ సంఖ్య లేదు. అంతో ఇంతో అవగాహన ఉన్న దాతలు ముందుకు రావడంతో నగరంలోని స్విమ్స్ ఆస్పత్రిలో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి.

13 ఏళ్లలో పదిమందికి

రాష్ట్ర విభజన అనంతరం జీవన్‌దాన్ ట్రస్ట్ ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ చేతికొచ్చింది. ఇందులో మన రాయలసీమ ప్రాంతానికి స్విమ్స్ ఆస్పత్రికే జీవన్‌దాన్ కేంద్రం కోసం అనుమతి వచ్చింది. 2014 నుంచి ఇప్పటి వరకు 10 మందికి జీవన్‌దాన్ కింద అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు చేశారు. ఇందులో నలుగురు బ్రెయిన్ డెడ్ కేసుల నుంచి అవయవాలను స్విమ్స్ సేకరించింది.

40 మందికి కిడ్నీలు అవసరం

జీవన్‌దాన్ కింద అవయవదానం దానం చేయాలనుకునే వారికోసం స్విమ్స్‌లోని 47వ గదిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశాం. స్విమ్స్‌లో చికిత్సకు వచ్చే ప్రమాదాల ద్వారా బ్రెయిన్ డెడ్ అయిన రోగుల కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి.. వారి సమ్మతితో అవయవాలు సేకరిస్తాం. స్విమ్స్‌లో 40 మంది కిడ్నీల (మూత్రపిండాల) కోసం ఎదురుచూస్తున్నారు. కిడ్నీ మార్పిడి మాత్రమే స్విమ్స్‌లో జరుగుతుంది. ఇతర అవయవాలను జీవన్‌దాన్ సూచించిన మేరకు చేరవేస్తాం. ఇప్పటివరకు రెడ్డెప్పరెడ్డి(మదనపల్లె), చిరంజీవి(తిరుపతి), మురళి(పాకాల), ధనంజయలు(మదనపల్లె) అవయవాలను స్విమ్స్‌లో సేకరించాం. పెరుగుతున్న కిడ్నీ జబ్బులకు అనుగుణంగా దాతలు లేకపోవడంతో చాలామంది మృత్యువాత పడుతున్నారు. 90 శాతం మంది కిడ్నీ బాధితుల పరిస్థితి ఇదే.

- ఎన్వీఎస్ ప్రసాద్, కో-ఆర్డినేటర్, జీవన్‌దాన్ ట్రస్ట్, స్విమ్స్

ఆ కుటుంబాలకు ప్రివిలేజస్ ప్రకటించాలి

అవయవదానం చేసిన కుటుంబాలకు ప్రభుత్వం కొన్ని ప్రివిలేజస్ ప్రకటిస్తే ప్రోత్సాహకరంగా ఉంటుంది. కేవలం బ్రెయిన్ డెడ్ బాధితులే కాదు, ఆరోగ్యంగా ఉన్నవారూ (లైవ్ డోనర్స్) ముందుకు రావచ్చు. చాలావరకు అవయవదానంపై అవగాహన లేదు. ఎప్పుడో ఒకరు ఇచ్చినప్పుడు ప్రచారం చేస్తున్నాం. తర్వాత వదిలేస్తున్నాం. కిడ్నీలు, లివర్, గుండె, కన్ను, పాంక్రియాస్ వంటివి బ్రెయిన్ డెడ్ అయినవారి నుంచి సేకరిస్తాం. 20-30 ఏళ్లున్న వాళ్లు ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో బ్రెయిన్ డెడ్ అవుతుంటారు. వీరి ఆర్గాన్స్‌కు ఎక్కువ పొటెన్షియాలిటీ ఉంటుంది. జీవన్ దాన్ లో అందరూ నమోదు కావాలి. అయినవారు పోయిన దుఃఖంలో ఉన్నప్పుడు డొనేషన్ ఆలోచన ఉండదు. అలాంటప్పుడు వారికి అవగాహన కల్పించాలి. ఇప్పటికి రక్తదానంపై చాలావరకు అవగాహన వచ్చేసింది. ఇక కళ్లు, అవయవదానంపై రావాలి. స్విమ్స్‌లో ప్రత్యేక ట్రాన్స్‌ప్లాంట్ బ్లాక్‌ను అవయవాలు దాచిపెట్టేలా కంటామినేషన్ లేకుండా రూపొందించాలి. స్విమ్స్, రుయా నుంచి ఒక బృందంలా ఏర్పడి చేస్తే సత్ఫలితాలు సాధించవచ్చు. ట్రామాకేర్ వస్తే అవయవదానం సులభమవుతుంది. ఇక్కడ కన్ను కాదు.. కేవలం కార్నియా పొరను మాత్రమే తీసుకుంటారు.

- డాక్టర్ కృష్ణప్రశాంతి, సీనియర్ ఫిజీషియన్

అమ్మ క్షణికావేశానికి

ఇద్దరు పసికందుల బలి

ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్న తల్లి ● శోకసంద్రంలో కురవపల్లె





చికిత్స పొందుతున్న ఈశ్వరమ్మ, చిన్నారుల మృతదేహాలపై పడి రోదిస్తున్న నానమ్మ వీరమ్మ, సదుం ఆస్పత్రి వద్ద చిన్నారుల తాత, తండ్రి రోదన

పుంగనూరు/సదుం : ఎన్నో మొక్కులు, మరెన్నో నోముల తరువాత పుట్టిన ఇద్దరు పసికందులు వారి కన్నతల్లి క్షణికావేశానికే బలయ్యారు. వివాహమైన చాలాకాలానికి పుట్టిన ఇద్దరు ఆడబిడ్డలు బడికి వెళ్లకనే కాటికి వెళ్లాల్సిరావడంతో సదుం మండలం బూరగ మంద పంచాయతీ కురవపల్లె శోకసంద్రంగా మారింది. పోలీసుల కథనం మేరకు.... కురవ పల్లెకు చెందిన బందార్ల నాగేంద్రకు సోమల మండలం కందూరు పంచాయతీ తమ్మినా యునిపల్లెకు చెందిన వీరభద్ర కుమార్తె ఈశ్వరమ్మతో 2006లో వివాహం జరిగింది. వ్యవసాయ పనులు చేస్తూ జీవిస్తున్న వీరికి చాలాకాలం పిల్లలు పుట్టకపోవడంతో ఆస్ప త్రుల చుట్టూ తిరిగారు.దైవానుగ్రహం కోసం బోయకొండ గంగమ్మ, చెర్లోపల్లె రెడ్డెమ్మలకు మొక్కుకున్నారు.నాగేంద్ర మూడుసార్లు అయ్యప్పస్వామి మాల ధరించి శబరిమలైకి కూడా వెళ్లాడు.ఎన్నో పూజలు, నోముల తరువాత వారికి ఐదేళ్లక్రితం వైష్ణవి జన్మిం చింది. ఏడాది క్రితం మరో కూతురు వర్షిణి పుట్టింది.దీంతో ఆ ఇద్దరు బిడ్డలను అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు.14వ తేది కృష్ణాష్టమి కావడంతో నాగేంద్ర తల్లి వీరమ్మ గ్రామంలోకి వచ్చిన బట్టల వ్యాపారి వద్ద చిన్నబిడ్డకు బట్టలు కొనింది. దీంతో పెద్ద మనవరాలు తనకూ బట్టలు కావాలని మారాం చేసింది.ఆమె వద్ద డబ్బులేకపోవడం, నాగేంద్ర, ఆయన తండ్రి కూడా ఇంటి వద్దలేకపోవడంతో మళ్లీ కొనిస్తానంటూ సర్ది చెప్పబోయింది. అయితే వైష్ణవి వినకుండా బట్టలు కొనివ్వాలంటూ తల్లి వెంటబడింది. ఏడుస్తూ మొండికేయడంతో ఈశ్వరమ్మ విసుగుపుట్టి ఎక్కడైనా పడి చావమంటూ తిట్టింది.బిడ్డను సముదాయించకుండా చావ మంటావేంటి, అంతకైతే నువ్వే చావుపో అని కోడలిని అత్త వీరమ్మ తిట్టింది.దీంతో మన స్తాపం చెందిన ఈశ్వరమ్మ చనిపోవా లనుకుంది. తాను చనిపోతే బిడ్డలు ఆనాథ లవుతారనే ఉద్దేశంతో శనివారం ఉదయం 9గంటల సమయంలో వేరుశనగపంటకు వాడి మిగలబెట్టిన గుళికల మందును బిడ్డలు వైష్ణవి, వర్షిణిలకు తాగించి తర్వాత తానూ తాగేసింది.టమోటాలు కోసుకుని ఇంటికి వచ్చిన అత్త వీరమ్మ అపస్మారకస్థితిలో పడిఉన్న తల్లీబిడ్డలను చూసి కేకలు వేయడంతో గ్రామస్తులు హుటాహుటిన వాహనంలో ముగ్గురినీ సదుం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ హర్షిణి, వైష్ణవి మృతి చెందగా ఈశ్వరమ్మ పరిస్థితి విషమంగా మారింది.దీంతో ఆమెను పీలేరు ప్రభుత్వవైద్యశాలకు 108 వాహనంలో తరలించారు. కన్నబిడ్డలు శవాలై పీలేరు ప్రభుత్వ వైద్యశాలలో మార్చురీగదిలో ఉండగా ఈశ్వరమ్మ ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడు తోంది. నాగేంద్రను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చిన్నారుల మృతితో కురవపల్లె శోకసంద్రంగా మారింది.పుంగనూరు రూరల్ సీఐ రవీంద్ర, ఎస్‌ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వరకట్న వేధింపులకు వివాహిత బలి

శ్రీకాళహస్తి అర్బన్: వరకట్న వేధింపులకు నిర్మల(28) అనే వివాహిత బలైంది. ఈ ఘటన శుక్రవారం రాత్రి శ్రీకాళహస్తి మండ లంలోని బొక్కిసంపాళెం గ్రామంలో చోటు చేసుకుంది. శ్రీకాళహస్తి రూరల్ సీఐ సుదర్శన ప్రసాద్ కథనం మేరకు... శ్రీకాళహస్తి మండలం బొక్కిసంపాళెంకు చెందిన చిరంజీవి రోజువారి ఒప్పంద ఉద్యోగిగా తొండమనాడు లోని గ్రామీణ బ్యాంకులో పనిచేస్తుంటాడు. ఇదే మండలం నారాయణపురం గ్రామానికి చెందిన నిర్మలకు, చిరంజీవికి మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి రెండేళ్ల కొడుకు ఉన్నాడు. నిర్మలకు భర్త, అత్తమామలు, బావ, తోడికోడలు నుంచి వరకట్న వేధింపులు ఎక్కువయ్యాయి. శుక్రవారం ఉదయం తీవ్రస్థా యిలో వివాదం తలెత్తింది. నలుగురు కలిసి నిర్మలను గాయపరిచారు. దీంతో నిర్మల కిరోసి



మృతి చెందిన నిర్మల

న్ పోసుకుని నిప్పటించుకుని ఆత్మహత్యకు ప్రయత్నించగా ఇరుగుపొరుగు వారు ఆమెను కాపాడారు. ఆ తర్వాత కూడా అత్తింటివారు నిర్మలను వేధించారు. తెల్లవారుజామున ఓ గదిలో నిర్మల ఉరి వేసుకుని మృతి చెంది కని పించింది. స్థానికులు నిర్మల తల్లి చిన్నమ్మకు సమాచారం ఇచ్చారు. చిన్నమ్మ ఘటనా స్థలా నికి చేరుకుని మృతదేహాన్ని చూసి బోరున విలపించింది. నిర్మలను హత్య చేసి ఆత్మహ త్యగా చిత్రీకరించారని ఆరోపిస్తూ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సమాచారం తెలుసుకున్న సీఐ సుదర్శనప్రసాద్ అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు మామ జయరామయ్య, అత్త సుందరమ్మ, భర్త చిరం జీవి, బావ మోహన్ , తోడుకోడలు లక్ష్మిపై కేసు నమోదు చేశారు. నిర్మల శరీరంపై స్వల్ప గాయాలు ఉన్నట్లు గుర్తించామని సీఐ తెలి పారు. హత్యా, ఆత్మహత్యా అనే విషయాలు విచారణలో నిగ్గు తేలుస్తామని సీఐ చెప్పారు.

కొత్త షాపులో పాత సారా

112 మద్యం సీసాల స్వాధీనం ● సేల్స్‌మన్ అరెస్టు

శ్రీకాళహస్తి అర్బన్ : ఏర్పేడులోని కొత్త మద్యం దుకాణంలో పాత మద్యం సీసాలు కలిపి అమ్ముతుండగా అధికారులు ఆకస్మి కంగా దాడి చేసి పట్టుకున్నారు. ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్, తిరుపతి టాస్క్ ఫోర్సు ఎస్‌ఐ శనివారం శ్రీకాళహస్తి సర్కిల్ పరిధిలోని మద్యం దుకాణాలపై ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఏర్పేడులోని మహేష్‌వైన్స్‌లో పాత లైసెన్సుదారులకు సర ఫరా చేసిన సీసాలు ఉన్నట్లు గుర్తించారు. వివిధ రకాల 112 సీసాలను స్వాధీనం చేసుకు న్నారు. సేల్స్‌బాయిగా పనిచేస్తున్న యువ కుడిని అదుపులోకి తీసుకుని శ్రీకాళహస్తి ఎక్సైజ్ స్టేషన్ కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గోపాల్ తెలిపారు.



స్వాధీనం చేసుకున్న పాత మద్యం, పోలీసులు అరెస్టు చేసిన సేల్స్‌మెన్

మతిస్థిమితం లేని వ్యక్తి వీరంగం

- తిరుమలలో పారిశుధ్య కార్మికురాలికి గాయాలు



గాయపడిన జానకి

తిరుమల: తిరుమలలో శనివారం మతిస్థిమితం లేని వ్యక్తి వీరంగం సృష్టించాడు. ఓ పారిశుధ్య కార్మికురాలినీ గాయప రిచాడు. నాల్గవ సెక్టార్ ఏవీఎస్వో చిరంజీవి కథనం మేరకు.. మహారాష్ట్రలోని గన్సావెంగీ గ్రామానికి చెందిన అర్జున్ బంగుల్ స్నేహితులతో కలిసి శ్రీవారి దర్శనార్థం శనివారం తిరుమలకు వచ్చాడు. తలనీలాలు సమర్పించి, శ్రీవారిని దర్శించుకున్న తర్వాత భద్రపరిచిన లగేజీని తీసుకోవడానికి పీఏసీ-4 వద్దకు వెళ్లాడు. అప్పటివరకు బాగానే ఉన్న అర్జున్ ఒక్కసారిగా పెద్దపెద్ద కేకలు వేస్తూ పరుగులు తీశాడు. అక్కడున్న భక్తులు భయందోళనకు గురయ్యారు. అనంతరం అక్కడ విధుల్లో ఉండిన జానకి అనే సులభ్ కార్మికురాలిని చీపురు కర్రతో కొట్టి గాయపరిచాడు. తలకు రక్తగాయమైన జానకి అరుపులతో భద్రతాసిబ్బంది అప్ర మత్తమై అర్జున్‌ను అదుపులోకి తీసుకుని, పోలీసులకు అప్పగించారు. బాధితురాలిని అశ్విని ఆస్పత్రికి తరలించారు. తలకి తీవ్రగాయం కావటంతో రెండు కుట్లు వేశారు.

డెంగ్యూతో విద్యార్థి మృతి



బైరెడ్డిపల్లె : మండలంలోని మూలతిమ్మేపల్లెకు చెందిన రాజేంద్ర కుమారుడు విజయ్‌కుమార్ డెంగ్యూతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విజయ్‌కుమార్ వారం రోజులుగా జ్వరంతో బాధపడుతూ స్థానికంగా చికిత్స చేయించినా తగ్గక పోవడంతో కుప్పం పీఈఎస్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందడంతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శనివారం ఎంఈవో సాయిలీల, ఉపాధ్యాయులు, సహచర విద్యా ర్థులు విజయ్‌కుమార్ మృతికి సంతాపం తెలియజేసి వారి కుటుంబీకులను పరామర్శించారు. దీంతో బైరెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శివప్రతాప్ ఆధ్వర్యంలో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

వైభవంగా గోకులాష్టమి వేడుకలు

గంగాధరనెల్లూరు: మండలంలోని ఎట్టేరి భానోదయ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రుక్మిణీ, సత్యభామ వేషధారణతో ఆకట్టుకున్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వరరావు, హెచ్ఎం లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సాంప్రదాయ వేషధారణతో చిన్నారులు

నేటి నుంచి ఎస్ఎస్‌వై యోగా శిక్షణ

చిత్తూరు టౌన్: నగర తపోవనం ప్రాథమిక పాఠశాలలో ఆదివారం నుంచి ఎస్ఎస్‌వై ఆధ్వర్యంలో యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు మాస్టర్లు నరేంద్రకుమార్, సుబ్రహ్మణ్యం తెలిపారు. ఇందులో ప్రాణాయామం, ధ్యానం, యోగాసనాలు, మంచి ఆహార అలవాట్లు, పంచకోశశుద్ధి, ఆత్మ బోధ తదితర వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. 15 ఏళ్ల పైబడిన ప్రతిఒక్కరూ 14 రోజుల శిక్షణకు హాజరు కావచ్చని చెప్పారు. ఇతర వివరాలకు నెం.9441473526 ఫోన్ చేయాలని వారు కోరారు.

పోలీసుస్టేషన్‌లో భార్యాభర్తల ఘర్షణ

చిత్తూరు టౌన్: కుటుంబ సమస్యలపై కౌన్సెలింగ్ కోసం వచ్చిన భార్యాభర్తలు పోలీసు స్టేషన్‌లోనే గొడవపడ్డారు. ఆవేశం తట్టుకోలేని భర్త భార్యను తీవ్రంగా గాయపరచడంతో, పోలీసులు బాధితురాలిని ప్రభుత్వాస్పత్రికి తరలించాల్సి వచ్చింది. వివరాలివీ.. గుర్రంకొండకు చెందిన ఖాజాభాను, ప్రొద్దుటూరుకు చెందిన యూసఫ్‌కు కొన్నేళ్ల కిందట వివాహమైంది. కాగా, పలు సమస్యలపై కొంతకాలంగా భార్యాభర్తల నడుమ గొడవలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి కౌన్సెలింగ్ ఇచ్చేందుకు శనివారం సాయంత్రం పోలీసులు ఇద్దరినీ నగర మహిళా ఫ్యామిలీ పోలీసు స్టేషన్‌కు పిలిపించారు. ఈ నేపథ్యంలో భర్త తీరును తప్పుబడుతున్న ఖాజాభానుపై యూసఫ్ చేయిచేసుకున్నాడు. ఆపై తీవ్రంగా కొట్టి బలంగా గొంతునులమడంతో ఆమె అపస్మారక స్థితికి చేరుకుంది. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు యూసఫ్‌పై కేసు నమోదు చేసి, ఖాజాభానును చికిత్స కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రేపు అరగొండలో కల్యాణోత్సవాలు

తవణంపల్లె: మండలంలోని అరగొండ స్వయంభువనేశ్వర కుమారస్వామి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త జయమ్మ తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి, కోదండరామస్వామి, వేణుగోపాలస్వామి కల్యాణోత్సవాలు జరుగుతాయని చెప్పారు. 15న సుబ్రహ్మణ్యస్వామికి కావడి చెల్లింపు, సాయంత్రం భక్త మార్కొండేయ, శ్రీవల్లి కళ్యాణం, పార్వతీ కళ్యాణం హరికథ కాలక్షేపం జరుగుతుందని వివరించారు. రాత్రి ఉత్సవమూర్తులకు పుష్పపల్లకిసేవ వైభవంగా నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

జోరుగా ఈసీపల్లె సింగిల్‌విండో భవనం పనులు

పూతలపట్టు: మండలంలోని ఈసీపల్లె సింగిల్‌విండో కార్యాలయ భవనం పనులు జోరందుకున్నాయి. రంగంపేట క్రాస్‌లోని పది సెంట్ల భూమిలో మొత్తం రూ.30 లక్షల నిధులతో భవనం నిర్మిస్తున్నారు. విజయదశమికి పనులు పూర్తి చేసి నూతన భవనంలో కార్యకలాపాలు చేపడతామని సింగిల్‌విండో అధ్యక్షుడు ఇంద్రసేన నాయుడు తెలిపారు. కాగా, 1960లో మండలంలోని కొండ్రెడ్డిపల్లెలో ఈసీపల్లె సింగిల్‌విండో ఏర్పాటైంది. 1995లో పాటూరు సంతగేటుకు కార్యాలయాన్ని మార్పుచేశారు. 2010లో రంగంపేట క్రాస్‌కు మార్చగా, ఇటీవల నూతన భవన నిర్మాణం చేపట్టారు. సింగిల్‌విండోలో ప్రస్తుతం 8300 మంది షేర్‌హోల్డర్లు ఉన్నట్లు సీఈవో దొరస్వామి వివరించారు.



రేపు అగస్త్యేశ్వరస్వామికి శంఖాభిషేకం

చిత్తూరు కల్చరల్: నగర ఈశ్వరగుడి వీధిలోని కామాక్షి అంబికా సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామికి శంఖాభిషేకం నిర్వహిస్తున్నట్లు కాళభైరవ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశన్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం స్వామికి మహాభిషేకం, మహారుద్ర హోమం, 1008 శంఖాలతో అభిషేకం జరుగుతుందని చెప్పారు మధ్యాహ్నం గోపూజ, మహాగణపతిపూజ, కలశపూజ, హోమం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం మహా అభిషేకం, మహాపూర్ణాహుతి నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేస్తామని వివరించారు.

వైభవంగా ఆనందగిరి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల ప్రారంభం

పాకాల: మండలంలోని ఊట్లవారిపల్లె ఆనందగిరి(పాళ్యంకొండ)పై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. సాయంత్రం అక్కగార్ల పూజ, గణపతిపూజ, అంకురార్పణ, రాత్రి మూషికవాహనంపై వినాయకస్వామి ఊరేగింపు నిర్వహించారు. ఆదివారం ఉదయం ధ్వజారోహణం, రాత్రి నందివాహన సేవ, సోమవారం నెమలివాహన సేవ, 15న స్వామి కళ్యాణోత్సవం, పుష్పపల్లకిసేవ, 16న యాగపూజ, కలశాభిషేకం, తెప్పోత్సవం, ధ్వజావరోహణం, పొన్నుసేవ నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ ఆర్.ఆనందచౌదరి, కార్యనిర్వహణాధికారి ఎన్.సీతారామిరెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలకు అధికంగా భక్తులు తరలి వస్తారని ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ రామలింగమయ్య ఆధ్వర్యంలో ఎస్ఐ వంశీధర్ భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. కాగా, ఉత్సవ ఏర్పాట్లపై శనివారం పోలీసులు ఆలయ అధికారులతో చర్చించారు. మంగళవారం ఉదయం నుంచి ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లు ఊట్లవారిపల్లె సమీపంలో పార్కింగ్ చేయాలని సూచించారు. ఉత్సవాల్లో ఉభయదారులు వి.నరసింహులు నాయుడు, వెంకట్ లలిత, బొల్లినేని కృష్ణమనాయుడు, బొల్లినేని ప్రసాద్, అశోక్, సంద్ర మురళీధర్ నాయుడు, కె.ఆర్.హరినాథ్, అర్చకుడు హెచ్.ఎన్.కృష్ణమూర్తిశర్మ తదితరులు పాల్గొన్నారు.





వినాయకస్వామి ఊరేగింపు - బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సీఐ రామలింగమయ్య

చిలక వాహనంపై వరసిద్ధుడి వైభోగం

ఐరాల(కాణిపాకం): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలో శనివారం చిలక వాహనంపై వినాయకుడు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కాణిపాకానికి చెందిన వేపాకుల సుబ్రహ్మణ్యం శెట్టి ఉభయదారులుగా వ్యవహరించగా, అర్చకులు స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం సిద్ధిబుద్ధి సమేత వినాయకస్వామి చిలక వాహనంపై పురవీధులలో ఊరేగారు. కార్యక్రమంలో ఏఈవో రవీంద్రబాబు, ఇన్‌స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.



పురవీధుల్లో వరసిద్ధుడి ఊరేగింపు

గుడిపాల టీడీపీ అధ్యక్షుడిగా కమలేష్

గుడిపాల: మండల టీడీపీ అధ్యక్షుడిగా కమలేష్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా చంద్రమోహన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమలేష్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి పదవిని కట్టబెట్టినందుకు జిల్లా టీడీపీ నేతలు, మండల నాయకులకు తన కృతజ్ఞతలను తెలిపారు.



ఆడికృత్తికకు ప్రత్యేక బస్సులు నడపాలి

పాలసముద్రం: ఆడికృత్తిక పురస్కరించుకొని చిత్తూరు నుంచి పాలసముద్రం మీదుగా తిరుత్తణికి ప్రత్యేక బస్సులు నడపాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఏటా జరిగే ఆడికృత్తిక ఉత్సవాలకు సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకోవడానికి అధికశాతం భక్తులు కాలినడకతో తిరుత్తణి తరలి వెళ్తుంటారు. పాలసముద్రం నుంచి తిరుత్తణికి వెళ్లేందుకు మూడు బస్సులు మారాల్సి వస్తోంది. ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి ఎట్టేరిలో ఆడికృత్తిక ఉత్సవం

గంగాధరనెల్లూరు: మండలంలోని ఎట్టేరిలో వెలసిన సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఆదివారం నుంచి 16వతేది వరకు ఆడికృత్తిక ఉత్సవాలు నిర్వహించనున్నారు. సోమవారం స్వామికి అభిషేకం, భరణి కావడి చెల్లింపు, ధ్వజారోహణం, 15న పాలాభిషేకం, కావడి చెల్లింపులు, హరికథ కాలక్షేపం, వీధినాటకం, 16న స్వామి కల్యాణోత్సవం జరగనుంది.

వంద అడుగుల రోడ్డు పనులు వేగవంతం చేయండి: కలెక్టర్ ఆదేశం

ఐరాల(కాణిపాకం): కాణిపాక భూముల్లో నిర్మిస్తున్న వంద అడుగుల రోడ్డు నిర్మాణం చేపట్టిన విషయం విదితమే. స్థానిక బస్టాండ్ నుంచి ప్రధాన రహదారి వరకు పనులు చేపట్టేందుకు ఆలయ అధికారులు భూసేకరణ పూర్తి చేశారు. ఈ మార్గంలో ఓ రైతుకు చెందిన ఇల్లు ఉండడం తదితర కారణాలతో రోడ్డు పనులు ఆగిపోయాయి. శనివారం వరసిద్ధుడి దర్శనార్థం వచ్చిన కలెక్టర్ ప్రద్యుమ్న వంద అడుగుల రోడ్డును పరిశీలించారు. రైతు ఇంటిని తొలగించడంపై ఆర్డీవో కోదండరామిరెడ్డితో చర్చించి రోడ్డు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్‌బాబు, ఏఈవో రవీంద్రబాబు, ఎస్ఐ నరేష్‌బాబు తదితరులు ఉన్నారు.



రోడ్డును పరిశీలిస్తున్న కలెక్టర్

నేడు నగర సంకీర్తన

ఐరాల: గోకులాష్టమిని పురస్కరించుకొని మండలవ్యాప్తంగా పలు భక్తి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు టీటీడీ ధర్మప్రచార పరిషత్ సభ్యుడు ఉగ్రేశ్వర నాయుడు తెలిపారు. ఇందులో భాగంగా నెల్లిమందలపల్లె రామాలయంలో ఆలయ శోభ, పేరయ్యగారిపల్లె శ్రీరామ ఆలయంలో నగర సంకీర్తన, ఇ.మిట్టూరు శ్రీకృష్ణాలయంలో ఉట్లోత్సవం నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతిఒక్కరూ పాల్గొని భక్తి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా మహాకుంభాభిషేకం

దామలచెరువు: దామలచెరువు పంచాయతీ గొల్లపల్లెలో నిర్మించిన గోపాల కృష్ణ భజన మందిరంలో శనివారం మహాకుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం నుంచి గణపతి ప్రార్థన, కలశపూజ, సుదర్శన హోమం, కుంభాభిషేకం జరిపారు. రాత్రి రుక్మిణీ కల్యాణోత్సవం, పుష్పపల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్.ఎన్.రాజశేఖర్ దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	లై
దేవి	వండర్ ఉమెన్
గురునాథ	పిదా
ఎంఎస్ఆర్	జయ జానకి నాయక
విజయలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
చాణక్య	నక్షత్రం
వెంకటేశ్వర	మీపై మురుక్కు(త)
ఆనంద్	రాక్షసి

కాణిపాకం కిటకిట

ఐరాల(కాణిపాకం): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయం శనివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. వరుస సెలవులు రావడంతో ఉదయం నుంచే భక్తుల అధికసంఖ్యలో తరలి వచ్చారు. ఆలయంలో రద్దీ వాతావరణం ఏర్పడడంతో భక్తులకు ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రతిఒక్కరికీ వరసిద్ధుడిని దర్శించుకునేలా స్వామి లఘుదర్శనం ఏర్పాటు చేశారు.



భక్తులతో నిండిన ఆలయ క్యూలైన్లు

రేపటి నుంచి ఆడికృత్తిక ఉత్సవాలు

గుడిపాల: మండలంలోని కందగిరికొండపై వెలసిన శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో సోమ, మంగళవారం ఆడికృత్తిక ఉత్సవాలు నిర్వహించనున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడా భక్తులకు ఇబ్బందులు రాకుండా బారికేడ్లను సిద్ధం చేశారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న చైర్మన్

జోరుగా పారిశుధ్య పనులు


రోడ్లను శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

చిత్తూరు రూరల్: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా శనివారం నగరంలోని పలువీధుల్లో కార్మికులు పారిశుధ్య పనులను చేపట్టారు. రెండురోజులుగా నగరంలో కురిసిన వర్షాలతో రోడ్లపైకి మురుగునీరు చేరి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ జగన్ ఆధ్వర్యంలో సీబీరోడ్డులోని పలువీధుల్లో గ్యాంగ్‌వర్క్ చేపట్టి మట్టిని తొలగించారు.

ప్రమాదాలకు నిలయంగా...!

చిత్తూరు లీగల్: ఆర్టీసీ బస్టాండ్‌లోని మురుగునీటి కాలువ ప్రమాదకరంగా మారింది. దీంతో తరచూ ప్రయాణికులు, వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. నగర ఆర్టీసీ రెండో డిపో పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్‌ను నిత్యం వేలాది మంది ఆశ్రయిస్తుంటారు. నెలరోజుల కిందట బస్టాండ్‌లోని మురుగుదొడ్డి పైపు పగిలిపోయింది. దీంతో మురుగునీరంతా రోడ్లపై ప్రవహించడంపై అధికారులు స్పందించి మరమ్మతులకు పూనుకున్నారు. ఇందుకు అనుగుణంగా నూతనంగా డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టారు. అయితే రోజులవుతున్నా నత్తనడకన నడుస్తూ ఉండడం సమస్యగా మారింది. ఈ కారణంగా తరచూ ప్రయాణికులు, వేగంగా వెళ్లే ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి కాలువ పనులను వేగవంతం చేయాల్సి ఉంది.



ప్రమాదకరంగా ఉన్న మురుగునీటి కాలువ

మనగుడి కంకణాల పంపిణీ


కంకణాలు పంపిణీ చేస్తున్న పార్థసారథి నాయుడు తదితరులు

చిత్తూరు కల్చరల్: హిందూ ధర్మప్రచార పరిషత్, హిందూ ధర్మప్రచార మండలి ఆధ్వర్యంలో శనివారం నుంచి మనగుడి కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఉదయం నగర ఈశ్వర గుడివీధిలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధర్మప్రచార మండలి సభ్యులు భక్తులకు కంకణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పార్థసారథి నాయుడు మాట్లాడుతూ ధర్మమార్గంలో నడిపించే భగవద్గీతను అందరూ చదవాలని కోరారు. ధర్మాన్ని పరిరక్షించేందుకు టీటీడీ ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రవి నాయుడు, రావూరి రవిబాబు, విశ్రాంత ఎస్‌ఐ చిన్నయ్య, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ భవన శిథిలాల తొలగింపు

చిత్తూరు క్రైం: నగర చర్చివీధిలోని అపూర్వ టెక్స్‌టైల్స్‌లో అగ్నిప్రమాదం జరిగిన విషయం విదితమే. శుక్రవారం తెల్లవారుజామున 1.30 గంటలకు జరిగిన ప్రమాదంతో భవనంలోని దుస్తులు తదితర విలువైన వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిమాపకశాఖ, నగరపాలక సంస్థ, పోలీసులు రాత్రి వరకు మంటలార్పడానికి కృషి చేశారు. ప్రమాద తీవ్రత అధికంగా ఉండడంతో భవనం కూలిపోయింది. శనివారం భవన శిథిలాలు తదితర వ్యర్థాల తొలగింపు పనులు చేపట్టారు. శిథిలాల కింది భాగం నుంచి మంటలు రావడంతో శనివారం ఉదయం వరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలంలో ఉంటూ పర్యవేక్షించారు. సమీప భవనాలకు మంటలు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. దీంతో రెండు రోజులుగా అపూర్వ టెక్స్‌టైల్స్ పరిసర ప్రాంత దుకాణాలు మూతపడ్డాయి. ఆ మార్గంలో పోలీసులు వాహనాల రాకపోకలనూ నిలిపి వేశారు. అగ్నిప్రమాదం తర్వాత మిగిలిన వస్త్రాలను దుకాణదారులు ఇతర ప్రాంతానికి తరలించారు. భవనం పక్కనున్న పూలమార్కెట్ దుకాణాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. భవన వ్యర్థాల తొలగింపు పనులు చూసేందుకు ఉదయం నుంచి జనం అధికసంఖ్యలో గుమిగూడారు.


అపూర్వ భవనం శిథిలాల తొలగింపు పనులు

నలుగురు జూదరుల అరెస్టు



చిత్తూరు టౌన్: నగర లక్ష్మీ థియేటర్ వెనుకవైపు పలువురు జూదం ఆడుతున్నారంటూ శనివారం పోలీసులకు సమాచారం అందింది. దీంతో టూటౌన్ సీఐ వెంకటప్ప, ఎస్‌ఐ రవిప్రకాష్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. పోలీసులు నలుగురిని అరెస్టు చేసి రూ.2,020 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిలో తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన కె.బాబు(59), చిత్తూరుకు చెందిన ఎం.సుధాకర్(38), కె.రాజు (58), సుబ్రహ్మణ్యం(75) ఉన్నారు. కాగా, పలువురి పాత నేరస్తులకు సీఐ వెంకటప్ప కౌన్సెలింగ్ ఇచ్చారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని హెచ్చరించారు. కష్టపడి పనిచేసి కుటుంబాలను పోషించాలనీ, జూదం తదితర వాటికి దూరంగా ఉండాలన్నారు. దాడుల్లో పట్టుబడితే కుటుంబ సభ్యుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు.

నేడు జిల్లా రచయితల సంఘం ఇష్టాగోష్ఠి

చిత్తూరు కల్చరల్: నగర జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం జిల్లా రచయితల సంఘం ఇష్టాగోష్ఠి నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం కార్యదర్శి సలీం తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి రచయితలు, కవులు, సాహితీప్రియులు హాజరు కావాలని ఆయన కోరారు.

రేపు సాంస్కృతిక కళా ప్రదర్శనలు


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కోడికిషోర్ తదితరులు

చిత్తూరు క్రైం: చిత్తూరు డ్యాన్సర్స్, డైరెక్టర్స్, కొరియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సాంస్కృతిక కళాప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ఉపాధ్యక్షులు కోడికిషోర్, యుగంధర్ తెలిపారు. శనివారం నగర ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కళాకారుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంగా గోకులాష్టమి, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు నాగయ్య కళాక్షేత్రంలో శ్రీకృష్ణ నాటకం, నృత్యం, సంగీతం, మిమిక్రీ, మ్యాజిక్ షో తదితర ప్రదర్శనలు ఉంటాయన్నారు. మొక్కల పెంపకంపై అవగాహన పెంచేందుకు 'సేవ్‌గ్రీన్' షార్ట్ ఫిలింను రిలీజ్ చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రవేశం ఉచితమనీ, ఆసక్తి కలిగిన కళాకారులు ముందుగా పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శివ, క్రాంతి, శంకర్, మోనిష్, ప్రవీణ్, శరవణ, చిన్న పాల్గొన్నారు.

ఆడికృత్తికకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

చిత్తూరు లీగల్: ఆడికృత్తికను పురస్కరించుకొని గ్రామీణప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నట్లు ఆర్టీసీ రెండవ డిపో మేనేజర్ శంకర్ రావు అన్నారు. శనివారం ఆయన తన ఛాంబర్‌లో మాట్లాడుతూ.. తిరుత్తణిలో జరిగే ఆడికృత్తిక ఉత్సవాలకు డిపో నుంచి 40 సర్వీసులను నడుపుతున్నట్లు చెప్పారు. ఈనెల 16వతేది వరకు నిత్యం ఐదునిమిషాకో బస్సు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. యాభై మంది గ్రూపుగా వస్తే ఆయా గ్రామాలకు బస్సులు పంపుతామని చెప్పారు. పాకాల మండలం ఉట్లవారిపల్లె సుబ్రహ్మణ్య ఆలయానికి ప్రత్యేక బస్సులను నడుపుతామనీ ఇతర వివరాలకు నెం.7382878629, 9492616561లకు ఫోన్ చేయాలన్నారు. సమావేశంలో ఆర్టీసీ అధికారులు అల్లాభాషా, బ్రహ్మం, రవీంద్ర, రఘు, పలుసంఘాల నేతలు జె.వి.భాస్కర్, వరదామయ్య, హరిప్రసాద్ నాయుడు, వి.ఎస్.మణి, గిరి తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజిని ప్రకటించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి రామానాయుడు

చిత్తూరు రూరల్: వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాకే ప్రభుత్వం తిరుపతిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామానాయుడు డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లవుతున్నా అభివృద్ధి పరంగా రాయలసీమ జిల్లాలు పూర్తిగా వెనుకబడి ఉన్నాయన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం తోనే ఈ పరిస్థితి దాపురించిందని విమర్శించారు. జిల్లావాసిగా ఉన్న సీఎం చంద్రబాబు రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి, తిరుపతిలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించాలని కోరారు. దళితులు, ముస్లింలపై నిత్యం దాడులు జరగడం శోచనీయమన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కార్మికవర్గం తిరబడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ నాయకులు నాగరాజన్, మణి, ఆర్ముగం, బాలాజీరావు, దేవయాని పాల్గొన్నారు.

యాక్సిడెంటల్ జోన్లలో హెచ్చరిక బోర్డులు

ట్రాఫిక్ డీఎస్పీ కేశప్ప ఆదేశం


పోలీసు సిబ్బందితో చర్చిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ కేశప్ప

చిత్తూరు టౌన్: జాతీయ రహదారుల్లోని యాక్సిడెంటల్ జోన్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ డీఎస్పీ కేశప్ప ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం చెన్నై-బెంగళూరు జాతీయ రహదారుల్లో ఇటీవల రోడ్డు ప్రమాదాలు జరిగిన మలుపులు తదితర ప్రాంతాలను డీఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా, సీటు బెల్టు లేకపోవడం, అతివేగం, మద్యం మత్తులో వాహనాలు నడపడంతో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నట్లు చెప్పారు. వీటికి సంబంధించిన ఫొటో చిత్రాలతో కూడిన ఫ్లెక్సీలను మలుపులు, ప్రమాదం జరిగే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలన్నారు. చిత్తూరు సరిహద్దు ప్రాంతాలను కలిపే రహదారులలో వాహన డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ వేణుగోపాల్, ఎస్‌ఐలు నాగార్జున, మనోహర్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన నీలావతమ్మ



చిత్తూరు కల్చరల్: చెన్నైకి చెందిన నీలావతమ్మ(85) అమ్మఒడి నుంచి సొంతగూటికి చేరింది. ఇంట్లో గొడవపడిన ఆమె గత నెల 8న చిత్తూరు చేరింది. బస్టాండ్ వద్ద రోదిస్తున్న ఆమెను చూసి పలువురు అమ్మఒడి ఆశ్రమ నిర్వాహకులకు సమాచారం అందించారు. దీంతో ఆశ్రమ నిర్వాహకుడు పద్మనాభ నాయుడు నీలావతమ్మను అమ్మఒడికి తీసుకొచ్చారు. వివరాలను ఆరా తీయగా చెప్పడానికి నిరాకరించింది. రెండ్రోజుల కిందట ఆమె సంచిలో బంధువుల ఫోన్‌నెంబర్ గుర్తించి నిర్వాహకులు ఫోన్ చేశారు. శనివారం వారు ఆశ్రమానికి చేరుకొని నీలావతమ్మ చెన్నై తీసుకెళ్లారు.

లక్కీడిప్ ద్వారా దుకాణాల కేటాయింపు


లక్కీడిప్ ద్వారా దుకాణాలను కేటాయిస్తున్న అధికారులు

చిత్తూరు రూరల్: నగర పరిధిలోని పూల వ్యాపారులకు శనివారం లక్కీడిప్ ద్వారా దుకాణాలను కేటాయించారు. శుక్రవారం స్థానిక అపూర్వ టెక్స్‌టైల్స్‌లో అగ్నిప్రమాదం జరిగిన విషయం విదితమే. దుకాణ భవన గోడలు కూలి పక్కనే ఉన్న పూలమార్కెట్ షెడ్లు ధ్వంసమయ్యాయి. ప్రత్యామ్నాయంగా నగరపాలక యంత్రాంగం కొంగారెడ్డిపల్లెలోని కూరగాయల మార్కెట్‌లో దుకాణాలను కేటాయిస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు శనివారం మేయర్ కఠారి హేమలత, కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, టీడీపీ నేతలు డీకే బద్రీనారాయణ, కఠారి ప్రవీణ్ లక్కీడిప్ నిర్వహించి 36 మందికి దుకాణాలను నిర్వహించారు. ఓ మహిళ గైర్హాజరు కాగా, లక్కీడిప్‌లో ఆమెకు ఒకటో దుకాణం రావడం విశేషం.

ముగ్గురికి ఇండియన్ పోలీసు మెడల్స్

● తిరుపతిలో ఎల్లుండి సీఎం చేతుల మీదుగా ప్రదానం

చిత్తూరు టౌన్: విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వారికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించే ఇండియన్ పోలీసు మెడల్ (ఐపీఎం) జిల్లాలో ముగ్గురికి ఎల్లుండి ప్రదానం చేయనున్నారు. వీరిలో చిత్తూరు డీఎస్పీ సుబ్బారావుకు గత ఏడాది ఆగస్టు 15న ప్రకటించగా,హెడ్ కానిస్టేబుల్ ఎ.మురళీమోహన్‌కు గత ఏడాది జనవరి 26న, మరో హెడ్ కానిస్టేబుల్ ఆర్ఎం చక్రవర్తికి 2015 జనవరి 26న మెడల్‌ను ప్రకటించారు. తిరుపతిలో మంగళవారం నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు మెడల్స్‌ను ప్రదానం చేయనున్నారు.

చిత్తూరు డీఎస్పీ సుబ్బారావు



కర్నూలు జిల్లా మద్దికెర మండలం బురుజువాండ్లపల్లెకు చెందిన సుబ్బారావు 1989లో ఎస్ఐగా పోలీసుశాఖలో బాధ్యత లు స్వీకరించారు. రామగిరి, అనంతపురం, గుత్తి, కదిరి స్టేషన్లలో పనిచేశాక సీఐగా పదోన్నతి పొందారు.ట్రాన్స్‌కోలో సీఐడీగా, పీటీసీలో సీఐగా పనిచేశారు. 2011లో డీఎస్పీగా పదోన్నతి వచ్చినా 2013 నవంబర్ 28ను అనంతపురం జిల్లా పెనుకొండ డీఎస్పీగా పోస్టింగ్ పొందారు. ఇటీవల బదిలీల్లో భాగంగా చిత్తూరు డీఎస్పీగా వచ్చారు. గతంలో రాష్ట్ర స్థాయి ఉ త్తమ సేవా పోలీసు పతకం అందుకున్నారు.

హెడ్‌కానిస్టేబుల్ ఎ. మురళి



1990లో సివిల్ కానిస్టేబుల్‌గా చేరిన ఎ.మురళీమోహన్ 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. చిత్తూరు వన్ టౌన్‌లో స్పెషల్ ఐడీ పార్టీలో, చిత్తూ రు క్రైం పోలీసు స్టేషన్ కానిస్టేబుల్‌గా ప నిచేశారు. ద్విచక్రవాహనాల చోరీ ముఠా సభ్యులను అరెస్టు చేయడంలో చురుగ్గా వ్యవహరించారు.ప్రస్తుతం చిత్తూరు ఇంటెలిజెన్స్ విభాగంలో విధు లు నిర్వర్తిస్తున్నారు.ఇప్పటివరకు 222 రివార్డులు, ఆరుసార్లు అప్రిసియేషన్ లెటర్లు, ఒక సేవా పతకం పొందారు.

హెడ్ కానిస్టేబుల్ చక్రవర్తి



ఆర్.ఎం.చక్రవర్తి 1987లో కానిస్టేబుల్‌గా చేరారు. 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాలైన ఖ మ్మం, కరీంనగర్ జిల్లాలతో పాటు, కేవీబీ పురం, కేవీపల్లె, బంగారుపాళ్యం, చిత్తూరులోని వివిధ పోలీసు స్టేషన్లలో కానిస్టేబుల్‌గా పనిచేశారు. దొం గతనాలు, దోపిడీ కేసుల్లో నిందితులను పట్టుకోవడంలోను, బాధితుల సొత్తును రికవరీ చేయడంలోను విశేష కృషి చేశారు. 2003లో ఏపీ పోలీసు సేవా పతకం, 2010లో ఏపీ ఉత్తమ సేవా పతకం, 99 రివార్డులు, 120 జీఎన్‌సీ రివార్డులు, 6 ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

పొన్నేరు భూములు వేలం వేద్దాం !

● ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి తీర్మానం



సమావేశమైన ధర్మకర్తల మండలి

శ్రీకాళహస్తి: తమిళనాడు రాష్ట్రం పొన్నేరు తాలుకా వల్లూరు గ్రామంలో ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయ భూములను వేలం వేయాలని ఆలయ ధర్మకర్తల మండలి తీర్మానించింది. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన భవనంలో శనివారం ధర్మకర్తల మండలి చైర్మన్ గురవయ్యనాయుడు అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ వల్లూరు గ్రామంలో సర్వే నెం:281లో ముక్కంటి ఆలయానికి సంబంధించి 24.25 ఎకరాల భూమి ఉందన్నారు. ఈ భూమిని రెండుగా విడదీసి... మధ్యలో రోడ్డు నిర్మాణానికి 44 సెంట్ల భూమిని వేలం వేయాలని దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం బాధాకరమన్నారు. ఇలా మధ్యలో ఉన్న భూమిని వేలం వేసి రోడ్డు నిర్మాణం చేపట్టడం వల్ల ఆలయ భూమి ఆక్రమణకు గురవుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఆలయ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాల్సిన అవసరం ఎందుకు ఏర్పడిందని సభ్యులు ప్రశ్నించారు. వల్లూరులో ఉన్న భూమిని కాపాడుకోవడం చాలా క ష్టంగా ఉందని సభ్యులు చెప్పడంతో 24.25 ఎకరాల భూమిని వేలం వేయాలని తీర్మానించారు. దీనివల్ల ఆలయానికి ఆదాయం కూడా వస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. దీనికనుగుణంగా దేవాదాయశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేయాలని సభ్యులు కోరారు. సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు కాసరం రమేష్, గుర్రప్పశెట్టి, నారాయణ యాదవ్, లోకనాథంనాయుడు, బాలాజీ, ప్రమీలమ్మ, పీఎం చంద్ర తదితరులు పాల్గొన్నారు.

భూతవాహనంపై కుమారస్వామి రాజసం



పురవిహారానికి బయలుదేరిన స్వామి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అ నుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో ఆడికృత్తిక వార్షికోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి శ్రీవల్లీ దేవసేన సమేత కుమారస్వామి భూతవాహనంపై పురవీధుల్లో ఊరేగారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను అలంకార మండపంలో విశేషంగా అలంకరించారు. అదే విధంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి అమ్మవార్లను భూతవాహనంపై అధిష్ఠింపజేసి పురవీధుల్లో ఊరేగించారు. చతుర్మాడ వీధుల్లో ఊరేగుతున్న శ్రీవల్లీదేవసేన సమేత కుమారస్వామికి భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇక స్వామి అమ్మవార్లు ఉదయం సూర్యప్రభ వాహనంపై పురవిహారం చేశారు. ఈ వేడుకల్లో ఈవో భ్రమరాంబ, ధర్మకర్తల మండలి చైర్మన్ గురవయ్యనాయుడు, సభ్యులు పాల్గొన్నారు.

సర్వమత సారం మానవత్వమే

గజల్ శ్రీనివాస్



గజల్స్ ఆలపిస్తున్న శ్రీనివాస్

శ్రీకాళహస్తి అర్బన్: మానవత్వమే సర్వమత సారమని ప్రముఖ గజల్ గాయకుడు శ్రీనివాస్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని హజరత్ ఖ్వాజా సయ్యద్‌షా జులేషా పీర్ చిష్టియల్ ఖాదరి వలీ అల్లా వారి దర్గాలో శనివారం జరిగిన ఉరుసు ఉత్సవంలో ఆయన పాల్గొన్నారు. దర్గా నిర్వాహకులు ఓరుగంటి నాగేశ్వరరావు, సయ్యద్ అహ్మద్, బాబా ఫరీద్‌ఖాన్ గజల్ శ్రీనివాస్‌కు ఘనస్వాగతం పలికారు. శ్రీనివాస్ దర్గాను దర్శించారు. అనంతరం ఆయన తెలుగు, ఉర్దూలో గజల్స్ ఆలపించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని మతాల బోధన ఒకటేనన్నారు. ప్రతి మతం మానవ హితం కోసమే ఉద్భవించిందని వివరించారు. రెండు బాషల్లో శ్రీనివాస్ ఆలపించిన గేయాలు భక్తులను రంజింపజేశాయి. కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త బియ్యపు మధుసూదనరెడ్డి, రాజేశ్వరరావు, గరికపాటి రమేష్ పాల్గొన్నారు.

బియ్యం వ్యాపారిపై దాడి..రూ.70వేల అపహరణ

మదనపల్లె అర్బన్: అమ్మాయి పేరుతో బియ్యం వ్యాపారిని నమ్మించి, దాడి చేసి, దోచుకున్న ముగ్గురి ఉదంతమిది. కడప జిల్లా కమలాపురం పట్టణం బీడీ కాలనీకి చెందిన కొండూరి బుడ్డా రెడ్డి బియ్యం వ్యాపారి. ఈ మేరకు శుక్రవారం ఉదయం 132 బియ్యం బస్తాలు ఓ లారీలో వేసుకుని విక్రయిం చేందుకు కర్ణాటక రాష్ట్రం బంగారుపేటకు వెళ్లాడు. బస్తాలను రూ.70 వేలకు విక్రయించిన, అక్కడి నుంచి కర్ణాటక ఆర్టీసీ బస్సులో బయలుదేరి రాత్రి 9 గంటలకు మదనపల్లె ఆర్టీసీ బస్టాండుకు చేరుకున్నాడు. స్వగ్రామానికి వెళ్లేందుకు బస్సు కోసం వేచి చూస్తుండగా అతన్ని గుర్తు తెలియని ముగ్గురు పరిచయం చేసుకున్నారు. ఇంటికి వెళ్లేందుకు చాలా ఆలస్యం అవుతుంది.. ఈ రాత్రికి ఇక్కడే ఉండి ఉదయాన్నే బయలు దేరు అని చెప్పగా తనకిక్కడ స్నేహితులు, బంధువులు ఎవరూ లేరని వ్యాపారి సమాధానం ఇచ్చాడు. తాము న్నామంటూ రైతును నమ్మించారు. పక్కనే ఓ కాలనీలో మంచి అమ్మాయి ఉంది.. రూ.వేయి ఖర్చు పెడితే విందు, పొందు అన్నీ దొరు కుతాయని ఆశ పెట్టారు. దీంతో వారి వెంట వెళ్లేందుకు బుడ్డారెడ్డి సిద్ధమయ్యారు. ఆటోలో బయలుదేరి కొండామర్రిపల్లె పంచా యతీ దేవతా నగర్ వద్దకు వెళ్లాక అందరూ కిందకు దిగారు. బాడుగ తీసుకుని ఆటో డ్రైవర్ వెళ్లిపోగానే.. బుడ్డారెడ్డిని సమీపంలోని ఓ గుడి వద్దకు తీసుకెళ్లారు. మూకుమ్మడిగా దాడి చేసి, అతని జేబులో ఉన్న రూ.70వేలు తీసుకుని పరారయ్యారు. దీంతో బుడ్డారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కాణిపాకంలో కలెక్టర్ కుమారుడికి అక్షరాభ్యాసం



విక్రమాదిత్య చేత అక్షరాలు దిద్దిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

ఐరాల(కాణిపాకం): కలెక్టర్ ప్రద్యుమ్న కుమారుడు విక్రమాదిత్యకు కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.కలెక్టర్ దంపతులు స్వామిని దర్శించుకున్నాక మూషిక మండపంలో విక్రమాదిత్యకు వేదపండితులు శాస్త్రోక్తంగా అక్షరాభ్యాసాన్ని చేయించారు.ఆదిదేవుడి చెంత తమ కుమారుడికి అక్షరాలు దిద్దించడం ఆనందంగా ఉందని కలెక్టర్ చెప్పారు.

తిరుమలలో మద్రాస్ హైకోర్టు సీజే



న్యాయమూర్తికి స్వాగతం పలుకుతున్న అధికారులు

తిరుమల: శ్రీవారి దర్శనార్థం మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఇందిరా బెనర్జీ శనివారం తిరుమలకు వచ్చారు. రాత్రి 7.30 గంటలకు పద్మావతి అతిథి గృహానికి చేరుకున్న న్యాయమూర్తికి టీటీడీ రిసెప్షన్ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఓఎస్డీ లక్ష్మీనారాయణ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి బస ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం ఆమె శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటారు.

మరో 10 మంది న్యాయమూర్తులు: తెలుగు ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాథన్, జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి, జస్టిస్ రాకేష్ కుమార్, సిమ్లా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ శర్మ, మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలోక్ వేర్మ, కోల్‌కాతా, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిస్వంత్, జస్టిస్ సౌమన్‌సెన్, జమ్ము కశ్మీర్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధాకర్, తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుబ్బయ్య, జస్టిస్ పుష్ప సత్యనారాయణ కూడా ఆదివారం ఉదయం వివిధ సేవల్లో స్వామిని దర్శించుకోనున్నట్టు జిల్లా ప్రొటోకాల్ అధికారులు తెలిపారు.

ఆకట్టుకున్న 'సంప్రదాయ' హొయలు





పోటీలకు సిద్ధమైన అమ్మాయిలు - సంప్రదాయ వేషధారణలో యువకులు

కుప్పం: పట్టణంలోని ఐఆర్ఎం డిగ్రీ కళాశాలలో శనివారం సం ప్రదాయ దినోత్సవాన్ని నిర్వహించారు. తెలుగింటి కట్టుబొట్టుతో అమ్మా యిలు.. పంచె, కుర్తాలతో అబ్బాయిలు హొయలు పోయారు.సంప్రదాయ వస్త్రధారణలో అమ్మాయిల్లో ముస్కాన్ తాజ్, అబ్బాయిల్లో మురళి ప్రథమ స్థానం అలంకరించారు. ఐఆర్ఎం డిగ్రీ కళాశాల చైర్మన్ దయానిధి, ప్రిన్సిపాల్ చిట్టెమ్మ వారికి బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో ఘనమైన వన్నారు. ఆ వారసత్వాన్ని నిలుపుకోవడానికే ఏటా తమ కళాశాలలో యువతీ యువకులకు సంప్రదాయ వేషధారణలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.



విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న దయానిధి, చిట్టెమ్మ

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.09 కోట్లు

తిరుమల : తిరుమలేశుడికి హుండీ ద్వారా రూ.3.09 కోట్ల ఆదాయం లభించింది. శుక్రవారం వచ్చిన కానుకలను శనివారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరిందని టీటీడీ అధికారులు ప్రకటించారు. కాగా, టీటీడీ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ పథకాలకు శనివారం పలువురు దాతలు రూ.14.68 లక్షలు వితరణ చేశారు. నిత్యాన్న ప్రసాదానికి రూ. 13.68 లక్షలు, విద్యాదానానికి రూ.లక్ష చొప్పున అందజేశారు.

15న స్విమ్స్ ఓపీ, ఓటీలకు సెలవు

తిరుపతి (వైద్యం): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం స్విమ్స్ ఓపీ, ఓటీ విభాగాలకు సెలవు ప్రకటించినట్టు డైరెక్టర్ రవికుమార్ పేర్కొన్నారు. అత్యవసర సేవలు మాత్రం కొనసాగుతాయన్నారు.

CLASSIFIEDS

PLOT FOR SALE
తిరుపతి, కొర్లగుంట (మారుతి నగర్) నందు తిరుమల బైపాస్ దగ్గరగా 68x20 సైజు గల (38 అంకణముల) ఉత్తర ముఖం D.No. 20-1-240 గల ప్లాటు అమ్మబడును. సంప్ర. : 90300 62289, 77022 75073

AJT - 393401

PLOT FOR SALE
నెలకు 5000/- EMI 40 నెలలు IIT, IIIT, BHELకు చేరువలో DTCP అప్రూవల్‌తో. స్పెషల్ Instalment కలవు. సంప్ర. : 9848043689

AJT - 367392

PLOT FOR SALE
తిరుపతి IIT, IISER హైవేకు ఆనుకొని పూర్తిగా అభివృద్ధిపరిచిన, తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు అనువైన అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకే. సెల్ : 98480 24768

AJT - 2634

PLOT FOR SALE
తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సమీపాన పాపానాయుడుపేట దగ్గర, హోటల్ మేనేజ్‌మెంట్ యూనివర్శిటీకి దగ్గరలో అప్రూవ్డ్‌ఫ్లాట్స్ 4,33,000/- మాత్రమే. సంప్ర : 94943 92069.

AJT - 389900

PLOT FOR SALE
చంద్రగిరి కోటకు ఎదురుగా ఐతేపల్లిలో ఇంటికి నివాసయోగ్యమైన శ్రీ రాం సిటీ వెంచర్‌లో తుడా అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకే స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్ర :77022 89800, 95050 21342

AJT - 5150

PLOT FOR SALE
అంతర్జాతీయ విమానాశ్రయం ఎదురుగా మరియు IIT ఎదురుగా నేషనల్ హైవేకి ఆనుకొని అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకే డైరక్ట్ ఓనర్ సంప్ర : 99662 62221

AJT - 5151

PLOT FOR SALE
తిరుచానూరు రోడ్డు పద్మావతి కళ్యాణ మండపం వెనుక నారాయణపురం నందు 30 అం॥ల రోడ్డుకు పడమర ముఖము కలిగిన 33 X 56 అ॥ల గల 51 అంకణముల ప్లాటు అమ్మకమునకు కలదు. సెల్ : 99490 93939.

AJT - CL-117

PLOT FOR SALE
ఎం.ఎన్.ఆర్ వారి తుడా అప్రూవల్ వెంచర్లు ఏర్పేడు IIT ఎదురుగా 25,000, చంద్రగిరి టౌన్ 45,000లో ప్లాట్లు ఆంధ్ర రాజధాని గుంటూరులో Sqr.yard 12,500/-. సంప్ర : MNR Housing, Tpt. Cell : 93464 20999.

AJT - 393206

రియల్ ఎస్టేట్
➾ **CRDA పరిధిలో** గుంటూరు జిల్లాలో సీడ్ క్యాపిటల్‌కు అతి చేరువలో L.P.No తో మీ పెట్టుబడి త్వరగా రెట్టింపు అయ్యే ఇళ్ళ స్థలాలు కొరకు సంప్ర॥ 9848110359, 9160604648

AJG-400460

PLOT FOR SALE
తిరుపతి శ్రీనివాసమంగాపురం గుడికి ఈశాన్యం సమీపంలో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు 60 అంకణముల ప్లాటు అమ్మబడును. సెల్ : 98854 63604.

AJT - 3155

PLOT FOR SALE
శ్రీనివాసమంగాపురం నందు తుడా అప్రూవల్ ప్లాటు 50 అం॥ అమ్మకమునకు కలదు. సంప్ర : 99595 04996.

AJT - 393219

PLOT FOR SALE
తిరుపతి, రిలయన్స్ మార్ట్ వెనుక వైపు, సునీల్‌క్రిష్ణ డీలక్స్ ప్రక్కన ఇంద్రలోక్ అపార్ట్‌మెంట్‌లో 3 BHK, 1364 Sqft, fully furniture, solar water heater available & 24 hours water facility, TPT. Cell : 81797 23362.

AJT - 393404

PLOT FOR SALE
తిరుపతి మహిళా యూనివర్శిటి దగ్గర ఎం.జి.బి. సుదర్శన్ నగర్, సాయిగణేష్, VMN Gardens లో తుడా అప్రూవ్డ్ ఫ్లాట్స్ Investment మరియు ఇల్లు కట్టుకొనుటకు అనుకూలమైన ఫ్లాట్లు. Direct Owner's, Cell : 90002 02649.

AJT - 393405

PLOT FOR SALE
తిరుపతి చంద్రగిరి రోడ్డులో, చంద్రగిరి టౌన్‌లో విజయ్‌నగర్ కాలనీలో ఇల్లు కట్టుకొనుటకు రోడ్డుకు దగ్గర గల వరుసగా రెండు ఫ్లాట్లు కలవు. Direct Owner, Cell : 90002 02649.

AJT - 393406

ఫ్లాట్లు అమ్మబడును
అం.. 30,000/-లకే నెల్లూరు, కాకుటూరు, Eicher షోరూమ్ దగ్గర, విక్రమ సింహపురి యూనివర్సిటి ఆనుకొని వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అనువైన ప్లాట్లు అమ్మబడును. **సం.ప్ర. సెల్ : 9014684958.**


AJR-386434

PLOT FOR SALE
తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు గ్రామ పంచాయితి 9వ వార్డు రెసిడెన్షియల్ ఏరియాలో 50 అంకణములు తూర్పు ముఖము గల తుడా అప్రూవల్ ఫ్లాట్ అమ్మబడును. సెల్ : 90521 03135

AJT - X

సర్వీసెస్
పశువుల దానా
➾ **అత్యధిక పాల దిగుబడి** కోసం, చేపలు త్వరగా పెరుగుదల కోసం, హై ప్రోటీన్, హై ఫ్యాట్ కలిగిన రాఘవేంద్ర ఆయిల్ & ఆగ్రో ప్రొడక్ట్స్, చేబ్రోలు, గుంటూరు జిల్లా వారి ప్రత్తిగింజల చెక్కనే వాడండి. ఫోన్ : 9246524659

AJG-387981



MM HOMES & DEVELOPERS
MM Homes & Developers వారి తిరుపతి ఆర్.సి.రోడ్డు, రామాపురం నందు తుడా అప్రూవల్ కల్గిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో ఫ్లాట్స్ సేల్స్‌కు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోను కలదు. 98851 88510, 90328 75777.

AJT - 5147

వధువు కావలెను
తిరుపతిలో ఉన్న రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగికి 62 సం॥లు వివాహము చేసుకొనుటకు 45 సం॥ పైబడిన పిల్లల బాధ్యతలేని వధువు కావలెను. సెల్ : 97035 52519.

AJT - 5149

WANTED
అతి తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించే క్రమంలో జీవిత భీమా ఏజెన్సీ కొరకై Salary+Commission. సంప్రదించండి A.K.C.S Reddy, LIC of India, Cell : 98490 91300.

AJT - 389882

WANTED
Wanted Delilvery Boys for Cordial Couriers, Salary 12,000/- to 18,000/-. Need Bike, Delivery Licence & Smart Phone. Contact : 80969 77706.

AJT - 945

వెంటనే కావలయును
రేణిగుంట ఆర్.టి.ఓ. చెక్‌పోస్టు సర్కిల్ హోటల్ శ్రీ వేంటేశ్వర నందు పనిచేయుటకు పరోట, కటింగ్, చైనీస్, కిచెన్, వంట మాస్టర్స్, సప్లయర్స్, క్లీనర్స్ అర్జంటుగా కావలెను. ఉచిత భోజన, రూం ఫ్రీ సౌకర్యం కలదు. అనుభవం గల వారికి ఆకర్షణీయమైన జీతం. ఆధార్ కార్డ్, ఫోటోతో సంప్ర: **98668 08441, 94407 37512**

AJT - 5144

కావలెను
తిరుపతిలో లారీ నడుపుటకు హెవీ లైసెన్స్ కలిగిన డ్రైవర్ - 20,000/-, క్లీనరు - 6,000/-, సూపర్‌వైజర్ - 6,000/-. సంప్ర : 94917 77169.

AJT - 393403

పనిమనిషి కావలెను
10వ తరగతి వరకు చదివిన మహిళ పనిమనుషులు బట్టలషాపులో పనిచేయుటకు కావలెను. ఆధార్ కార్డుతో రావలెను. సంప్ర : 99890 44786.

AJT - 389764

ఉద్యోగ అవకాశాలు
కాకర్ల సోలార్ (ప్రై. లి.) నందు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ 18 నుంచి 30 సం॥ లోపు (పు), డిగ్రీ కలిగిన వారు కావలెను. సంప్ర : 80999 32555, 99486 03555.

AJT - 378550

WORK FOR HOME
Online Computer Jobs Just Typing Words Earn: 6000 to 15000/- P.M. Daily Payments.
Ph: 91003 58988 (TPT)

AJR-386037

WANTED
తిరుపతిలో ప్రముఖ ఫాస్ట్‌ఫుడ్ నందు పనిచేయుటకు క్యాషియర్‌లు కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్ : 80747 50709, 99892 08484.

AJT - 393273

WANTED
మెడికల్ షాపు నందు పనిచేయుటకు డి-ఫార్మశి లేదా డిగ్రీ చదివిన అమ్మాయిలు కావలెను. జీతం 5000 - 7,500/-. అనుభవం షిఫ్ట్‌ను బట్టి 8.00 A.M to 8.00 P.M, 9.00 A.M. to 6.30 P.M. Cell : 93938 88999.

AJT - 5152

HOSPITAL సిబ్బంది కావలెను
తిరుపతిలో త్వరలో నూతన భవనంలోకి మారుతున్న Lotus Hospital నందు పనిచేయుటకు అనుభవం గల ANM, GNM, B.Sc Nursing, OT Sisters, రిసెప్షనిస్ట్ (Female Only) ఆయాలు, వార్డు బాయ్స్ కావలెను. Lotus Hospital వరదరాజ నగర్, తిరుపతి. సంప్ర. : 0877 - 2252962, 95734 22456

AJT - 5139

WANTED
తిరుపతిలో స్వచ్ఛంద సంస్థలో పనిచేయుటకు ఫీల్డ్ వర్కర్స్, ఆఫీస్ సిబ్బంది వెంటనే కావలెను. విద్యార్హత 10th - Degree. Salary 5000 - 6000/-. వివరాలకు సంప్ర : 96038 49859.

AJT - 5155

WANTED
చక్కగా మాట్లాడకల్గిన కంప్యూటర్ పరిజ్ఞానము, డిగ్రీ చదివిన ఉద్యోగి కావలెను. ఆసక్తి గల వారు ఆదివారం 10 A.M. to 1 P.M. వివరాలకు సంప్ర : VTS Consultancy, Jaya Nagar, Tirupati. Cell : 98496 10099.

AJT - 5160

వంట మనిషి కావలెను
తిరుపతి నందు ఇంటిలో వంట పనిచేయుటకు 35 సం॥ల వయసు గల ఏ బాదరబంధీ లేని యువతి కావలెను. భోజనం + వసతి కలదు. జీతం 5000/- వివరాలకు సంప్ర : 96038 49859.

AJT - 5153

వరుడు కావలెను
రెడ్డి, వయస్సు 32 యువతికి తగిన వరుడు కావలెను. విద్యార్హతలో పట్టింపు లేదు. ఇల్లరికం అల్లుడు కావలెను శ్రీకాళహస్తి. వివరాలకు 80197 89827.

AJT - 5154

TO-LET
1600 Sft. for Offices / Godown at D.No. 1-57, Near Communist Office, Bairagipatteda, Park Main Road, Jayanagar, Tirupati. Contact Cell : 93464 34562, 98664 47834.

AJT - 5083

ఉద్యోగావకాశాలు
➾ **Good chance** for unemployees & Retd. Employees for unlimited earning with salary, commission + gifts. Contact : 9848110359, 9160604648

AJG-400461

HOUSE FOR RENT
గ్రౌండ్ ఫ్లోర్, డబుల్ బెడ్ రూం, డో.నెం. 2-19-1, ఎం.ఆర్.పల్లి, తిరుపతి. వివరాలకు సంప్ర : 98856 12660.

AJT - 5162

LEASE/RENT/FOR SALE
తిరుపతి Airport కు అతిసమీపములో 8000 చ॥అ॥గల భూమిలో 2500 చ॥అ॥ కమర్షియల్ 3 అంతస్థుల భవనము Hotels కు, Mini Function Hall కు any commercial purpose కు ఉపయోగం. లీజు/రెంట్/అమ్మకమునకు కలదు. సెల్ : 99855 53017, 73823 02013.

AJT- 5109

బాడుగకు
తిరుపతి వైకుంఠపురం ఆర్చి నుండి మహిళా యూనివర్శిటి దారిలో మెయిన్ రోడ్డు ప్రక్కన 5 అంతస్థుల (15,500 చ॥అ॥) గల అపార్టుమెంట్ కాలేజీలకు బాడుగకు ఇవ్వబడును. సంప్ర : 98496 46396.

AJT - 2636

TO - LET
తిరుపతి ఎం.ఆర్.పల్లి, వైకుంఠపురం ఆర్చి ప్రక్కన 2 BHK with Furniture & without Furniture తో I&IInd floor (No lift) నందు బాడుగకు కలదు. 24 నీటి సౌకర్యం. సెల్ : 95733 34662, 81062 51041.

AJT - 389897

FOR SALE / RENT
Tirupati K.T. Road, Swarna Residency, 6th floor, Flat No. 60/A (2600 sft), 60/B (2400 sft), North facing , fully furnished for Sale/Rent, 24 H'rs Water. Cont : 99513 33889.

AJT - 5145

COMPUTER EDUCATION
ఉచిత మరియు రెగ్యులర్ కంప్యూటర్ శిక్షణ Govt. Regd. Free. కోర్సులు DCA, PGDCA, (Lab fee only), రెగ్యులర్ కోర్సులు : DTP, Tally, స్పోకన్ ఇంగ్లీషు, టైలరింగ్. Cont : SSCT, 663 భవానీ నగర్, తిరుపతి, సెల్ : 94407 06077.

AJT - 5082

SPOT ADMISSIONS
University Campus regular courses. B.Tech (Mining & Cement Technology), D-Pharmacy, LLB, Bed, Med, Bped, Mped, M.A. Edu., M.Phil, Phd, Agricultural in Diploma, BSC, MSC. Contact Maruthi Academy, Cell : TPT- 90320 30146/147, NLR- 90320 30145/147.

AJT - 393259

సుధాకర్ న్యూరో
డా॥ సుధాకర్‌రావు M.D (Gold Medalist) D.M (Neurology) అన్నిరకముల మెదడు, వెన్ను, పుంస, నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరోక్యూర్ రెడ్డి & రెడ్డి, తిరుపతి. సంప్ర: 0877-2250600, 92467 70603

AJT - 393261

BUSINESS OFFER
● మీ ఇంట్లోనే ఉంటూ నెలకు రూ. 1000/- నుండి 1500/- ఎల్.ఈ.డి, పేపర్ ప్లేట్స్, క్యాండిల్, సాక్స్ మిషన్స్ మొ॥వివరాల కొరకు మీ పేరు అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్‌ప్రైజెస్ ఫోన్: 8510998157/315 AJH-11695

పాఠకులకు సూచన :
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

-మేనేజర్

TO - LET
రేణిగుంట RTO Checkpost Circle, B.S. Complex నందు మంచి రన్నింగ్ కండీషన్, మంచి వ్యాపార కూడలిలో నీటి సౌకర్యంతో 4 అంగడి రూములు బాడుగకు ఇవ్వబడును మరియు షాపు బిల్డింగ్ బాడుగకు కలదు. సెల్ : 97045 82084, 86865 66566.

AJT - 5158

HOME LOANS
LIC HFL లో ఇల్లు కట్టుకొనుటకు, కొనుటకు రిపేర్లకు ప్లాన్ అప్రూల్ కలిగి 15 వేలకు పైగా జీతము గల ఉద్యోగులకు లోన్స్ మరియు LIC పాలసీలకై సంప్ర : 94411 34525, 94939 51459.

AJT - 5114

బంగారు కొనబడును
బ్యాంకు, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును మరియు విడిపించి ఇతర సంస్థలో కుదువ పెట్టబడును. గ్రా॥ ధర రూ. 2,900/- (క్యారెట్లను బట్టి 53). సంప్ర. 95059 06444.

AJT - 393205

బంగారు కొనబడును
బ్యాంకు, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రా॥ ధర రూ. 2,900/- వివరాలకు సంప్రదించండి : 97003 12403.

AJT - 5107

శ్రీవారి క్యాండిల్స్
శ్రీవారి క్యాండిల్స్ మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 1000/- దాకా సంపాదించుకోవచ్చు. అచ్చు, మైనము మేమే ఇచ్చెదము. క్యాండిల్స్ మేమే కొంటాము. శిక్షణ 100/- రూ. సంప్ర : 83743 75503, 97005 78299, తిరుపతి.

AJT - 5119

MURALI CARS
I 20-2013, I-20-11, Swift 13,11 10.9 Dizair -10, Vista-12, 11,10, EEco -12, 11, Alto -08, Boloro-12, Indigo Cs-09,08, Maruthi 800, 08,05 Models contact: 0877-2239079, 98492 44563.

AJT - 5120

మ్యారేజ్ బ్యూరో
అన్ని కులముల వారికి వివాహ సంబంధములు కుదర్చబడును. ఫోటో, బయోడేటాలతో సంప్రదించండి. వెంకటేశ్వర మ్యారేజస్, భవానీనగర్, తిరుపతి. సెల్ : 99594 45978, 0877-6454666.

AJT - 389879

CHANGE OF NAME
I ARAGONDA MURALI (Old Name), R/o G.T. Kandriga village, Vedurukuppam Mandal, Chittoor Dist., A.P. Have changed my name as ARAGONDA MURALI MOHAN REDDY (New Name), S/o A. Anki Reddy.


గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు చెబుతున్న లేదా చేసు కుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు.

మనకాలం వీరుడు

తానేదార్ చిన రాజన్న

ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి, చిత్తూరు



పలమనేరు బస్టాండులో దిగి ఉత్తరంగా గంగమ్మ గుడి వీధి, తహసిల్దారు వీధుల మీదుగా అరకిలోమీటరు దూరంలో అయ్యాకణ్ణు వీధి వస్తుంది. ఆ వీధిలో బొరుగులబట్టీ క్రాస్ దగ్గర నిలుచుంటే ఉత్తరాన ఇరుకైన సందులో మూడంతస్తుల భవనం కనిపిస్తుంది. మొదటి అంతస్తులోని చిన్న ఇంటిలో తెల్లటి బట్టల్లో ఒక పెద్దాయన నిండు నవ్వుతో పలకరిస్తారు. ఆయన వయసు 98 ఏళ్లు. పేరు తానేదార్ చిన రాజన్న. టీసీ రాజన్‌గా అందరూ పిలుచుకునే ఆయన, చిత్తూరు జిల్లాలో సాగిన భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో చివరి సంతకం. ఒకప్పుడు పలమనేరుకు ఎమ్మెల్యే. జిల్లాలో స్వతంత్ర పార్టీకి ముఖ్యనేత. లాఠీలు, జైళ్లు, కొరడాలను ధిక్కరించిన యోధుడు. సమర యోధుల పెన్షన్ కోసం ఢిల్లీ చుట్టూ తిరిగి వేసారిపోయిన భారతీయుడు. విలువలే ఊపిరిగా అద్దె గదిలో ఆఖరి రోజులు గడుపుతున్న మనకాలం వీరుడు. దేశం 71వ స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ.. ఆ మహనీయుడికి చేతులెత్తి నమస్కరించుకుందాం.

టీసీ రాజన్ మొబైల్ నెంబరు: 8019304775

నాలుగు సార్లు తంతులు తెగ్గొట్టినాం!

ఇబ్బుడంటే యాడజూసినా గవర్నమెంటు ఆస్తులే. అబ్బుడట్ల కాదు. మదనపల్లిలో సబ్ కలెక్టర్ బంగ్లా, తహసిల్దారు ఆఫీసు, కోర్టు... ఇవే గవర్నమెంటు ఆస్తులు. వాటికి పోలీసోళ్ళు కాపలా వుంటారు. మాకు సులువుగా దొరికేది ఊరి బైట టెలిఫోన్ స్తంభాలు, తంతులే(తీగలు). అందుకని వాటిమింద గుష్టి పెట్టినాం. మదనపల్లి నుంచీ వాయిల్పాడు పొయ్యేటబ్బుడు మధ్యలో శానిటోరియం వస్తుంది. ఆడ టెలిఫోన్ స్తంభాలను మూడుసార్లు కూలదోసి తంతులు తెగ్గొట్టినాం. ఎవురు చేసింటారనేది పోలీసోళ్ళకు తెలీలా. కానీ నాలుగోసారి మాత్రం దొరికిపోయినాం. దాంతో మామింద కేసులు పెట్టినారు. మేమంతా మూన్నెళ్ళు అండర్‌గ్రౌండులో వుంటిమి. పలమనేరులో వుంటే ఆటికి కూడా పోలీసోళ్ళొస్తారని, పాకాలలో వుంటిమి.

ఫార్మాలిటీస్ అంటే లంచమని తెలీదు

గవర్నమెంటు రికార్డుల్లో ఫ్రీడమ్ ఫైటర్‌గా నా పేరుంది. కానీ పెన్షన్ మాత్రం రాదు. మొదట్లో నాకు పెన్షన్ మింద పెద్ద ఇంట్రెస్టు లేదు. అవసరం లేదనుకుని గమ్మునుండిపోయినా. కానీ దాన్ని డబ్బుగా చూడొద్దు.... ఫ్రీడమ్ ఫైటర్ పెన్షన్ తీసుకుంటే గౌరవం కదా అని కొందురు చెప్తే నిజమేననిపించి అప్లై చేసినా. రెండేండ్లు చూసినా పెన్షన్ రాలా. ఢిల్లీకి పోతే పనవుతుందని కొందురు సలహా ఇస్తే ఒగ ఎంపీని వెంటపెట్టుకొని పోయినా. హోమ్ మినిస్ట్రీ ఆఫీసులో ప్రిన్సిపల్ సెక్రటరీ ఏమో బాగనే గౌరవమిచ్చి మాట్లాడినాడు. ఆయనకంటే కింద ఆఫీసరు దగ్గరకు పోయి మాట్లాడండి అని పంపించినాడు. పాపం ఎంపీ నా వెనకంటీనే వచ్చినాడు. అయితే ఆ ఆఫీసరు మీరెందుకు వెయిట్ చేసేది, వెళ్ళండి... ఈయన పని మేము చూస్తామని చెప్పి ఎంపీని పంపించేసె. మళ్ళ నిదానంగా.... ఫార్మాలిటీస్ వుంటాయి, అవి చేసేస్తే మీకు పెన్షన్ వచ్చేస్తుంది అని చెప్పె. నాకు ఫార్మాలిటీస్ అంటే లంచమని తెలీదు. ఏవన్నా డాక్యుమెంట్లు కావల్లేమో అనుకుని ఫార్మాలిటీస్ ఏమిటని అడిగినా. దానికాయన పన్నెండు నెలల పెన్షన్ అమౌంటును లంచం కింద అడ్వాన్సుగా ఇస్తే పనవుతుందని చెప్పె. అంచమిచ్చేదానికి ఇష్టం లేక గమ్మున వెనిక్కి వచ్చేస్తి. మళ్ళా చానా ఏండ్లకు అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా వుంటే ఢిల్లీకి పోయి ఆయన్ను కలిసి పెన్షన్ ఇప్పించండని అడిగితి. నాకు పెన్షన్ మంజూరు చేయాలని రాష్ట్రపతేమో ఆర్డర్ ఇచ్చినాడు. కానీ పెన్షన్ మాత్రం శాంక్షన్ కాలా. రెండేండ్ల తర్వాత మళ్ళా మూడోసారి ఢిల్లీకి పొయినా. ఈసారి సెక్షన్‌లో మీ ఫైలే లేదు సార్, కనపడ్డం లేదు అనే సమాధానం వచ్చింది. దాంతో పెన్షన్ మింద ఆశే వదులుకునేసినా.

అద్దె గదిలో..

1967 అసెంబ్లీ ఎన్నికల్లో చినరాజన్న పలమనేరు నుంచీ స్వతంత్ర పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. ఎమ్మెల్యేలకు ప్రభుత్వం పెన్షన్ బిల్లును ప్రవేశపెట్టగా చినరాజన్న మాత్రమే గట్టిగా వ్యతిరేకించారు. అంతేకాదు తర్వాత ఇరవై ఏళ్ళ పాటు పెన్షన్ కూడా తీసుకోలేదు. భూములున్నా 11 మంది తోబుట్టువులు వాటా తీసుకోగా కొద్దిపాటి భూమే ఆయనకు మిగిలింది. రాజకీయాల్లో అది కూడా పోగొట్టుకున్నారు. సొంతానికి గూడు కూడా లేదు. దీంతో చివరి రోజుల్లో జీవితం సాగించడానికి తప్పనిసరై పెన్షన్ తీసుకుంటున్నారు. పలమనేరులో రెండు గదులతో కూడిన చిన్నపాటి అద్దె ఇంటిలో అత్యంత నిరాడంబరంగా జీవనం గడుపుతున్నారు.

ఎన్.జి.రంగా బాటలో..

బీటీ కాలేజీలో బిఏ తొలి ఏడాదితోనే చదువుకు స్వస్తి చెప్పిన చినరాజన్న స్వతంత్రోద్యంలో పాల్గొనేందుకు చిత్తూరు చేరుకున్నారు. అక్కడ పొలకల నరసింహారెడ్డి, రాజగోపాలనాయుడు తదితరులతో కలసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అపుడే రైతు ఉద్యమ నేత ఎన్.జి. రంగాతో సాన్నిహిత్యం ఏర్పడింది. ఆ ప్రభావంతో చిత్తూరులో రైతాంగ విద్యాలయం పెట్టి దాని తరపున గ్రామాల్లో రైతు చైతన్య కార్యక్రమాలు నడిపారు. స్వతంత్రమొచ్చాక రంగా సొంత జిల్లాలో ఎంపీగా ఓడిపోతే 1962లో చిత్తూరు నుంచీ పోటీ చేయించి ఆయన గెలుపుకు గట్టి కృషి చేశారు. రంగా గెలుపుతో సంబరపడిపోయిన రాజాజీ ప్రత్యేకంగా చినరాజన్నను మద్రాసుకు పిలిపించి మరీ అభినందించారు.

> **కొత్త ప్రిన్సిపాల్‌కు చిన్న కారున్నింది. దాన్ని ఇంటి ముందర పార్కు చేసుంటే ఓ రోజు అర్ధరాత్రి మేమంతా పోయి తోసుకుంటా తోసుకుంటా కాలేజీ దగ్గిరుండే బాయిలోకి తోసేసినాం.**

హైస్కూలు అందుబాటులో లేక ఐదేండ్లు గొడ్లు మేపా!

మా సొంతూరు సోమల దగ్గర ఆవులపల్లి. చుట్టూరా అడివే. మాకు బూములూ బుర్రా చానానే వుండేవి. మా నాయిన పేరు అన్నయ్య గౌడ్. పెద్ద రైతని అందురూ బాగా గౌరవమిచ్చేవాళ్ళు. మా నాయిన ఆవులపల్లి అడివికి కాపలా కాసేవాడు. అందుకే తానేదార్ అనే పేరుబడి అదే ఇంటిపేరైంది. అమ్మ పేరు సంపంగి. మేము అన్నదమ్ములు అక్కచెల్లెళ్ళు అంతా కలిపి పన్నెండు మందిమి. నేను ఎనిమిదో వాన్ని. చిన్నబ్బుడే మా కుటుంబం పలమనేరుకొచ్చి స్థిరపడింది. పలమనేరులోనే ఐదో తరగతి వరకూ చదివినా. హైస్కూల్లో చేరల్లంటే అప్పట్లో దగ్గిరగా ఎక్కడా లేవు. హైస్కూలుకు పోవల్లంటే మదనపల్లే. బొగ్గు బస్సులుండేవి. అవెక్కి మదనపల్లికి పోవల్లంటే ఒగ రోజంతా పట్టేది. అందుకని ఐదో తరగతితోనే చదువు మానేస్తి. అందుకని ఇంట్లోవాళ్ళు గొడ్లకాడకేసిరి. అట్ల ఐదేండ్లు గొడ్లు మేపినా.

బీటీ కాలేజీలో చేరినాకనే సొతంత్రమనే మాట విన్నా!

దూరాబారమని మా నాయిన నన్ను సదివిచ్చలేదు గానీ ఆయనకు లోపలేమో పన్నెండు మంది పిల్లల్లో ఒగరినన్నా బాగా సదివిచ్చల్లనే కోరికుండేది. అబ్బుట్లో బాండ్లు రాయను, జాబులు రాయను వస్తే చాలు, అంత వరకన్నా బిడ్డల్ను సదివిచ్చల్లని పెద్దోళ్ళు అనేవాళ్ళు. మా నాయన కోర్టు కేసులకని మదనపల్లికి నెలనెలా పొయ్యేవాడు. కోర్టుకెదురుగానే బీటీ కాలేజీ వుండేది. ఆడ సదూకునే పిల్లోళ్ళను జూసినప్పుడల్లా నా బిడ్డల్లో ఒగరినన్నా సదివిచ్చల్లని అనిపిచ్చేదంట. ఇంటికాడ ఐదేండ్లు గొడ్లు మేపిన నేను అట్ల మా నాయిన పట్టుదలతోనే మదనపల్లి హైస్కూలులో ఆరో తరగతిలో చేరినా. తొలిసారి తెల్లదొరల్ను చూసింది ఆడనే. మదనపల్లిలో బిసెంటు పెట్టిన స్కూలని దానికి బలే పేరు. బళ్ళారి, అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల నుంచీ గూడా పిల్లోళ్ళు సదువుకునేదానికి వస్తావుండ్రి. ఆడ్నే నేను తొలిసారి సొతంత్రమనే మాట వినింది. ఎస్సెసెల్సీ అయిపోయి ఎఫ్ఏలో చేరినాక రాటకొండ నరసింహారెడ్డి (మాజీ ఎంపీ), పద్మనాభరెడ్డి (కమ్యూనిస్టు నేత), దొడ్డా సీతారామయ్య (మదనపల్లె మాజీ ఎమ్మెల్యే), పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి (వాయల్పాడు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి), కోట్ల విజయభాస్కరరెడ్డి (మాజీ ముఖ్యమంత్రి) లాంటోళ్ళు పరిచయమైనారు. వాళ్ళలో కొందురు క్లాసుమేట్లు, ఇంకొందురు సీనియర్లు. అంతా కలిసి సొతంత్రం గురించి మాట్లాడుకునేది. అట్ల 1938 నుంచీ కార్యక్రమాలు మొదులుపెట్టినాం. అబ్బుట్లో మదనపల్లి అప్పారావు గార్డెన్‌లో రాజకీయ పాఠశాల నడస్తావున్నింది. దానికి రోజూ సాయంత్రం పొయ్యేది. మొదట్లో ఆడ పెద్దోళ్ళు చెప్పే పనులన్నీ చేస్తావుంటిమి. మీటింగుల కాడ లైట్లు పట్టేది, కుర్చీలేసేది ఇట్లా సాయపడతా వుంటిమి.

ప్రిన్సిపాల్ కారు బాయిలో తేసేసినాం!

బీటీ కాలేజీ ప్రిన్సిపాల్ త్రిలోకేకర్ అనే ఆయనుండె. ఆయనంటే పిల్లోళ్ళకు బలే అభిమానమూ, గౌరవమూ. సొతంత్ర పోరాటానికి ఆయన బాగ సపోర్టు చేస్తావుండె. మేము చేసే ప్రోగ్రాములన్నీ బ్రిటిష్ గవర్నమెంటుకు వ్యతిరేకం కాబట్టి మమ్మల్ని బెదిరిచ్చేదానికి పోలీసోళ్ళు కాలేజీ లోపలికి వస్తే ప్రిన్సిపాల్ వాళ్ళను రానిచ్చేది లేదు. పోలీసోళ్ళు ఆయనమింద గవర్నమెంటుకు రిపోర్టు చేసినారు. దాంతో త్రిలోకేకర్‌ను ప్రిన్సిపాల్ పోస్టు నుంచీ తేసేయకపోతే కాలేజికి గ్రాంట్లు నిలిపేస్తామని గవర్నమెంటు వార్నింగిచ్చింది. అందుకని ట్రస్టుకు ఇష్టం లేకపోయినా ఆయన్ను బెంగుళూరుకు పంపించి ఆ ప్లేసులో భగత్ రామ్‌కుమార్‌ను ప్రిన్సిపాల్‌గా పెట్టింది. కొత్త ప్రిన్సిపాల్ గూడా మంచోడే. కానీ త్రిలోకేకర్‌ను తీసేసి ఆయన బదులుగా ఈయన్ను పెట్టినారే అని మాకందరికీ ఆయనమీద బలే కోపంగా వుండేది. కొత్త ప్రిన్సిపాల్‌కు చిన్న కారున్నింది. దాన్ని ఇంటి ముందర పార్కు చేసుంటే ఓ రోజు అర్ధరాత్రి మేమంతా పోయి తోసుకుంటా తోసుకుంటా కాలేజీ దగ్గిరుండే బాయిలోకి తోసేసినాం. మరుసటి నాడు పోలీసులొచ్చి టైరు గుర్తులు పట్టుకోని బాయికాడికి పోయి దాన్ని ఎలదీసినారు.

ర్యాలీ చేసిందానికి అడివిలో వొదిలిపెట్టినారు!

సొతంత్ర పోరాటంలో జిల్లాకంతా కలిపి మదనపల్లే ముందుండేది. ఎబ్బుడూ ఏదో ఒగ కార్యక్రమం జరగతానే వుండేది. దానికి సపోర్టుగా మేం స్టూడెంట్లంతా రెగ్యులర్‌గా ర్యాలీలు చేస్తావుంటిమి. పోలీసోళ్ళు ఎన్నిసార్లు బెదిరిచ్చినా పట్టిచ్చుకునేదే లేదు. ఒగరోజు మేము టౌన్లో సొతంత్రం కావల్లని అరస్తా ర్యాలీ చేస్తిమి. దానికి పోలీసోళ్లొచ్చి నాతో పాటు చానామందిని స్టేషన్‌కు పట్టకపోయిరి.సదువుకునే పిల్లోళ్ళు కదా అని మామింద కేసులు పెట్టలా.అట్లని వదిలీపెట్లా. పనిష్మెంటుగా రాత్రి పూట మమ్మల్ని బస్సెక్కిచ్చి బెంగుళూరు రోడ్డులో తీసకపోయి రాయల్పాడు అడివిలో వదిలిపెట్టేసి వొచ్చినారు. ఆ రాత్రి పూటనే మేము 12మైళ్ళు నడిసి మదనపల్లికి తిరిగొచ్చినాము.

తావొదిలితే గాంధీని చూడలేమని.......

1946లో గాంధీ మద్రాసు వొస్తావుండాడని తెలిసి అందరం పొయినాం. మద్రాసులో తేనాంపేట గ్రౌండంటే చానా పెద్దది. గాంధీని చూసేదానికి దూరాబారాలు లెక్కచేయకుండా చానామంది వచ్చినారు. ఇసకేస్తే రాలనంత జనం. గ్రౌండంతా నిండిపోయింది. చానామంది ఒగరోజు ముందుగానే పోయి కుచ్చునేసినారు. ఒంటికి, దొడ్డికి వొచ్చినా గూడా ఎవురూ దూరంగా పొయ్యేది లేదు. కుచ్చున్న తావు వదిల్తే మళ్ళా దొరకదు. గాంధీని చూడలేము. అందుకని గ్రౌండులోనే కుచ్చున్న చోటనే మట్టిలో గుంత తీసి ఒంటికి, దొడ్డికి కుచ్చునేది. మళ్ళా గుంతను మట్టితో కప్పేసి దానిపైనే కుచ్చోని గాంధీ కోసం పడిగాపులు కాసేది. జనానికి గాంధీ అంటే అంత గౌరవం, అభిమానం వుండేది. అట్ల ఒగరోజంతా పడిగాపులు కాస్తే సాయంత్రం మీటింగుకొచ్చిన గాంధీ పదే పది నిమిషాలు మాట్లాడేసి పాయె. దూరం నుంచీ గాంధీని సరిగా చూడలేకపోతిమే అని అసంతృప్తితోనే తిరిగొస్తిమి.

కట్టలు తెగిన ఆవేశం

కాశిపెంట్ల



8 మంది సమరవీరులు పుట్టిన గడ్డ

చంద్రగిరి: చిత్తూరు జిల్లా స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఒక కీలక ఘట్టానికి సాక్షి చంద్రగిరి మండలం కాశిపెంట్ల గ్రామం. గాంధీజీ అరెస్టుతో ప్రజల్లో ఉద్రేకం కట్టలు తెంచుకున్నది. శాంతి, సహనం, అహింస అనే మాటలని ప్రజలు గాలికి వదిలేసిన దశ అది. కాశిపెంట్లలోని ఒక స్నేహ బృందం ఉద్యమ ఆవేశంతో రగిలిపోయింది.ఈ బృందంలో దొండపాటి ఎల్లప్ప నాయుడు, నవులూరి గురవయ్య నాయుడు, కొమ్మినేని ధర్మయ్య నాయుడు, దొండపాటి ముత్యాలు నాయుడు, ఓలేటి చెంచయ్య నాయుడు, దొండపాటి చెంగయ్య నాయుడు, పాతపాటి గంగి నాయుడు, ఓలేటి పెద్ద చెంగయ్య నాయుడు ఉండేవారు.వీరికి లీడర్ ఎల్లప్పనాయుడు.వీరంతా కలిసి కాశిపెంట్ల దగ్గర రైలు పట్టాలు పీకేశారు. ప్రయాణికులతో వచ్చిన రైలు ప్రమాదం నుంచి తప్పించుకున్నా, తర్వాత వచ్చిన గూడ్స్ రైలు పడిపోయింది. బ్రిటీషు ప్రభుత్వం తీవ్ర నేరంగా దీనిని పరిగణించింది.ఈ సంఘటనకు బాధ్యులుగా కాశిపెంట్ల గ్రామానికి చెందిన 8 మందిని అరెస్ట్ చేశారు. సంవత్సరం పాటు జైల్లో పెట్టారు. స్వాతంత్ర్యానంతరం వీరందరినీ సమరయోధులుగా గుర్తించి గౌరవించారు. వీరి కుటుంబాలు ఇప్పటికీ ఆ జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఉంటాయి.



మా తాతగారి స్ఫూర్తితోనే....

దొండపాటి ఎల్లప్పనాయుడు మా తాత. నా చిన్నతనంలో ఆయన స్వాతంత్ర్య పోరాట అనుభవాలను నాకు చెప్పేవాడు. ఆ ఘట్టాలను కథలు కథలుగా వివరించేవాడు. జైలు జీవితం గురించి చెప్పేవాడు. ఆయన ప్రజాస్వామికవాది. మా కులాంతర వివాహాన్ని సమర్థించి ఆయనే జరిపించాడు. తాత స్ఫూర్తితోనే నేను సమైకాంధ్ర ఉద్యమంలో పాల్గొన్నా. **-డాక్టర్ సుధారాణి, టీడీపీ వైద్యవిభాగం జిల్లా అధ్యక్షురాలు.**



నాపెళ్ళికి ముందు జరిగింది

మాది ఐరాల మండలం పుల్లయ్యగారిపల్లె. మా ఆయన ఓలేటి చెంచయ్యని పోలీసులు పట్టుకోని పొయ్యి సంవత్సరం జైల్లో పెట్టారంటా. అప్పటికి మా పెళ్లి కాలేదు. ఆ తర్వాత మా ఆయనకి రాగి పతకం ఇచ్చారు. ఇప్పటికీ పింఛను వస్తా ఉంది.

-ఓలేటి చెల్లెమ్మ, కాశిపెంట్ల



బుడబుక్కల మోసం

రైలు పట్టాలు పీకేసిన వాళ్లను పట్టుకోవడానికి పోలీసులు బుడబుక్కలోళ్ళ వేషంలో ఊళ్ళోకి వచ్చారు. ఢమరుకం వాయించుకుంటూ వీధుల్లో తిరుగుతూ రైలు పట్టాలు పీకేసిన వీరులు పక్కూరివాళ్ళంటూ కీర్తిస్తూ తిరిగారు. వీళ్ళు కూడా ఉద్యమకారులే అనుకున్న మా ఊరి వాళ్లు రోషంతో, 'రైలు పట్టాలు పీకేసింది మా ఊరోళ్లే' అని చెప్పేశారు. దీంతో ఎనిమిది మందిని పట్టేసుకున్నారు.

- కనుమూరి నరసింహులు నాయుడు, కాశిపెంట్ల గ్రామం

● ఆగ్రహంతో భగ్గుమన్న చిత్తూరు జిల్లా

● వందలాది మందికి కొరడా దెబ్బలు, జైలు శిక్షలు

క్విట్ ఇండియా



ఆంధ్రజ్యోతి

8 ఆగస్టు 1942న బొంబాయిలో కాంగ్రెస్ సమావేశం జరిగింది. మౌలానా అబుల్ కలామ్ అజాద్ అధ్యక్షత వహించారు. 'తెల్లపాలకులారా మా దేశాన్ని వదిలిపొండి' అంటూ సమావేశంలో తీర్మానం చేశారు. క్విట్ ఇండియా అనే మాట ఒక యుద్ధ నినాదంగా మారింది. ఉద్యమ సారథ్య బాధ్యతను కాంగ్రెస్ గాంధీకి అప్పగించింది. అహింస, సత్యాగ్రహం ఆయుధాలుగా ఉద్యమం మొదలైంది. గాంధీని ఆగస్టు 9న అరెస్టు చేశారు. దీంతో దేశమంతా రగిలిపోయింది. అదే రోజున చిత్తూరులో భారీ సభ జరిగింది. ఆ మరుసటి రోజున అనంత శయనం అయ్యంగార్‌ని చిత్తూరులో అరెస్టు చేశారు. జిల్లా అంతా నిరసన జ్వాలలు ఆకాశాన్ని తాకాయి. మదనపల్లె బీటీ కాలేజీ విద్యార్థులు ఉప్పెనలా మారారు. తిరుపతిలో విద్యార్థులు బడులు బహిష్కరించారు. గోవిందరాజు స్వామి కోనేటి కట్టమీద భారీ సభ జరిగింది. లాఠీలు, అరెసుల్టు, జైళ్ళతో జనంలో ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. జిల్లాలో పలుచోట్ల ఉద్యమం హింసారూపం తీసుకుంది. పనపాకం, శ్రీకాళహస్తిల్లో రైలు పట్టాలు తొలగించి రైళ్ళు పడగొట్టారు. అనేక చోట్ల టెలిగ్రాఫ్ తీగలు తెంచేశారు. చిత్తూరు జిల్లా ప్రజల్లో మరింతగా స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన ఉద్యమం ఇది. జిల్లాకు చెందిన వందలాదిమంది రైతులు, వ్యాపారులు, న్యాయవాదులు జైళ్ళపాలయ్యారు. కొరడా దెబ్బను కాచుకున్నారు.

క్విట్ ఇండియా ఉద్యమంలో జైళ్లపాలైన జిల్లావాసులు

- **చంగలి రామప్ప:** రైతు కుటుంబానికి చెందిన ఇతనిది పుంగనూరులోని ముత్తుకూరు.క్విట్ ఇండియాలో పాల్గొని మూడు నెలలు అల్లీపురం జైలులో శిక్ష అనుభవించారు.
- **చిత్తూరు దాస్:** చిత్తూరు హాలిచీమలపల్లె నివాసి. కొంతకాలం ఉపాధ్యాయుడిగా పనిచేశారు.జైలు శిక్ష అనుభవించారు.
- **పిళ్లా చెంగయ్య:** క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో పనపాకం వద్ద రైలును పడగొట్టినందుకు ఏడాది జైలు శిక్ష అనుభవించారు.
- **రెడ్డివారి చెన్నారెడ్డి:** పుంగనూరు చెర్ల నివాసి. అల్లీపురం జైలులో ఏడాది శిక్ష అనుభవించారు.
- **సి. గోపాలకృష్ణమూర్తి రెడ్డి:** చిత్తూరు కట్టమంచి నివాసి. ఇంజనీర్. మద్రాసు, వేలూరు జైళ్లలో శిక్ష అనుభవించారు.
- **టి. గోపాలకృష్ణమూర్తి:** వ్యాపార కుటుంబం. మదనపల్లె నివాసి.
- **రాపూరు గోవిందస్వామి నాయుడు:** పుత్తూరు తాలూకా పరమేశ్వరమంగళం నివాసి. వేలూరు జైలులో శిక్ష అనుభవించారు.
- **గురవయ్య:** పనపాకం వద్ద రైలు పట్టాలు తొలగించి ఏడాది జైలు శిక్ష అనుభవించారు.
- **జి. కన్నప్ప శెట్టి:** నగరి నివాసి అయిన ఇతను ఆరు కొరడా దెబ్బల శిక్ష అనుభవించారు.
- **కందస్వామి శెట్టి:** తిరుపతి నివాసి. ఏడాది జైలు శిక్ష అనుభవించారు.
- **ఎస్.ఎం. కందస్వామి రెడ్డి:** తిరుపతి నివాసి. తిరుపతి జైలులో 18 నెలలు శిక్ష అనుభవించారు.
- **పి.ఎ.జయరాములు నాయుడు:** నగరి నివాసి. డాక్టర్. మూడు నెలలు జైలు శిక్ష, 12 కొరడా దెబ్బలు తిన్నారు.
- **జాన్‌విన్సెంట్ నెల్సన్:** చంద్రగిరి నివాసి. కొంత కాలం నిర్బంధంలో ఉన్నారు.
- **కృష్ణమ నాయుడు:** శ్రీకాళహస్తి నివాసి. శ్రీకాళహస్తి సమీపంలో పట్టాలు తొలగించి గూడ్స్ రైలును పడగొట్టినందుకు 18 నెలల శిక్ష అనుభవించారు.
- **బాణాల కృష్ణమూర్తి రావు:** పలమనేరు నివాసి. జిల్లా బోర్డు ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. రెండు విడతలుగా 9 నెలల జైలు శిక్ష అనుభవించారు.
- **పి. కృష్ణమూర్తి రెడ్డి:** ఐరాల మండలం పొలకల నివాసి. మద్రాసు విశ్వవిద్యాలయంలో లా చదువుతున్నపుడు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని మూడు నెలలు శిక్ష అనుభవించారు.
- **వి.కృష్ణమూర్తిరావు:** పలమనేరు నివాసి. టెలిగ్రాఫ్ తీగలను కత్తిరించినందుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉపన్యాసం చేసినందుకు ఆరు నెలల జైలు శిక్ష, ఆరు కొరడా దెబ్బలు అనుభవించారు.
- **కృష్ణారెడ్డి:** పుంగనూరు తాలూకా మెట్టపల్లి రైతు. అల్లీపురంలో జైలుశిక్ష అనుభవించారు.
- **మెల్‌చూరు కృష్ణయ్య:** శ్రీకాళహస్తికి చెందిన చేనేత కుటుంబం.రెండుసంవత్సరాలు అల్లీపురంజైలులో గడిపారు.
- **కె.ఆర్.కుమారస్వామిశెట్టి:** నగరికి చెందిన రైతు. జైలు శిక్ష, రూ.50 జరిమానా చెల్లించారు.
- **కె.పి.కుప్పుస్వామి మొదలియార్:** నగరి నివాసి . ఏడు రోజులు జైలుశిక్ష, 12 కొరడా దెబ్బలు తిన్నారు.
- **సి.కుప్పుస్వామి నాయుడు:** పలమనేరులో వ్యాపార కుటుంబం.టెలిగ్రాఫ్ తీగలను కత్తిరించినందుకు ఆరు నెలల జైలుశిక్ష, 5 కొరడా దెబ్బలు తిన్నారు.
- **సుందర లక్ష్మీనారాయణశెట్టి:** తిరుపతి నివాసి. ఏడాది జైలు శిక్ష అనుభవించారు.
- **కందేరి మునస్వామి నాయుడు:** పుత్తూరు తాలూకా వేపగుంట నివాసి. ఏడాదిన్నర జైలుశిక్ష, 12 కొరడా దెబ్బలు అనుభవించారు.

ఇంకా.... పునుగోటి నరసింహులునాయుడు (శ్రీకాళహస్తి), డి.రాధాకృష్ణనాయుడు (పలమనేరు), తంబళ్లపల్లి నల్లపరెడ్డి రఘునాథరెడ్డి (తంబళ్లపల్లె), డి.రామచంద్రారెడ్డి (దామలచెరువు), గొర్రెపాటి రామచంద్ర నాయుడు (చంద్రగిరి తాలూకా వెంకటరామాపురం), టి.రామచంద్రరావు (మదనపల్లె), రామయ్య (పలమనేరు మన్నార్ నారాయణపల్లె), రత్నంచెట్టి (పుంగనూరు తాలూకా రాయలపేట), వి.శంకరయ్య (తిరుపతి), సంతానందస్వామి (ఎర్రేపల్లె), డి.శ్రీనివాస అయ్యంగార్ (చిత్తూరు), ఎల్.సౌందరరాజ అయ్యంగార్ (లక్ష్మీపురం), మాడభూషి శ్రీనివాసాచార్యులు (తిరుపతి), కె.శ్రీనివాసులుచెట్టి (కుప్పం), పి.సుబ్రహ్మణ్యాచారి (టి.సదుం), మార్కొండ సుబ్రహ్మణ్యం (శ్రీకాళహస్తి), పి.సుబ్రహ్మణ్యం (చిత్తూరు), మాదిరాజు సుబ్రహ్మణ్యరాజు (కార్వేటినగరం), ఎ.పి.వజ్రవేలు చెట్టి (కుప్పం), ఆర్.వెంకట్రామానాయుడు (పలమనేరు), ఎన్.వెంకట్రామానాయుడు (పాకాల), ఉప్పలకుట్టి వెంకటేశం (శ్రీకాళహస్తి), ఎం.విశ్వనాథన్ (బండేపల్లె), పి.తిమ్మారెడ్డి (వాయల్పాడు తాలూకా చీనేపల్లె), ఓలేటి కృష్ణయ్య (మదనపల్లె), సి.కె.నారాయణరెడ్డి (మదనపల్లె), వి.నరసింహారెడ్డి (వలసలపల్లె), నంజేగౌడ్ (పుంగనూరు), ఎం.ఎం.రత్నం(పలమనేరు), ఆర్.సోమనాథరెడ్డి (కుప్పం), టి.పట్టాభిరామిరెడ్డి (తంఢ్ల), ఎ.కృష్ణారెడ్డి (బ్రాహ్మణపల్లె), ఎ.హనుమంతరావు (తిరుచానూరు), ఎం.త్యాగరాజన్ (పలమనేరు), టి.జి.మునిరెడ్డి (శ్రీకాళహస్తి), ఎం.వెంకటమునిరెడ్డి (సంతపేట, చిత్తూరు), పి.వేణుగోపాల్(తిరుపతి), ఆర్.ఎం.రత్నం (తిరుపతి), ఎస్.మునిరత్నం నాయుడు (తిరుపతి), ఎం.మునిరత్నం నాయుడు (పలమనేరు), పి.నరసింహారెడి, కె.నరసింహారెడి, , నటరాజశెట్టి(పుత్తూరు),టి.ఎన్.రామకృష్ణారెడ్డి(తంబళ్లపల్లె), టి.ఎస్.రంగన్(బంగారుపాళ్యం),పసుపులేని సుబ్బరామదాస్(శ్రీకాళహస్తి), బి.వి.సుబ్బయ్య నాయుడు, రెడ్డివారి వెంకటరెడ్డి, ఆర్.బి.రామకృష్ణరాజు, డి.రామబ్రహ్మం(కుప్పం), ఇంకా కుప్పం ప్రాంతం నుంచి వజ్రవేలుశెట్టి, ఆర్.వి.మునెప్ప, ఆర్.నటేష్, జి.మునస్వామిశెట్టి, జి.రామప్ప, సుందరరామ్ అయ్యం గారు, సుబ్బ రాయ గౌడు, వెంక ట్రా వు గౌడు, మణీంద్రం, ఎ.సి.సోమశేఖరరెడ్డి, వెంకటేష్‌గౌడ్, ఎం.పాపేగౌడు, దొడ్డే గౌడు, కె.పాపేగౌడు, రామస్వామినాయుడు, బంగారుస్వామి నాయుడు, సి.వి.రాజారెడ్డి ఉద్యమంలో శిక్షలు అనుభవించారు.

- తిరుపతి అర్బన్

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

సూక్తి

శత్రువులు ద్రోహం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం

పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.





ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా' అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

రంగులు వేయండి



జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............
2. ఆయలం ▸..............
3. కరంర్బా ▸..............

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸..............
2. YRAE ▸..............
3. TECU ▸..............

పదాలు కనుక్కోండి


APRIL WORD SEARCH

a	d	x	a	l	i	p	c	w	a	i
y	i	g	b	e	e	d	u	j	n	s
k	a	a	i	o	l	a	v	t	h	s
u	m	e	o	h	o	f	d	u	o	e
f	b	z	i	i	u	f	h	l	i	m
a	n	c	k	j	a	o	i	i	i	y
h	d	b	n	g	r	d	o	p	u	i
a	e	e	e	l	b	i	i	o	j	v
m	a	g	f	o	o	l	u	d	p	a
e	a	s	t	e	r	v	i	k	e	x
p	s	a	l	m	e	o	i	o	u	a
b	v	t	o	u	u	n	c	t	o	t
c	u	n	d	e	r	g	r	a	d	s
p	a	s	s	o	v	e	r	u	u	e
e	s	h	o	w	e	r	s	r	y	i
d	a	t	a	b	f	e	d	u	r	n
v	b	l	o	o	m	q	f	s	a	i
e	s	h	p	f	g	z	v	w	x	a

WORDS

showers
underground
daffodil
tulip
bloom
taurus
diamond
earth
easter
passover
fool

బొమ్మ గీయండి



చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?

బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.

టీచర్ : !!!!!!!!



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. WOOL 2. YAER 3. CUTE


నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ గా రాజీవ్ కుమార్

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన అపర్ణ మూడేళ్లు ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్ గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.


45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహార్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్ లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్ కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్ వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయు ధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు


గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'


జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్ కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నుర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు



పరుగుకు బోల్ట్ వీడ్కోలు

దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్ లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్ షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్ షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్ కు చెందిన షకీబుల్ హసన్ ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పొడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:

● స్టెయిన్ లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్ ● వాటర్ ఫెజ్ ● లిక్విడ్ పంప్ ● వాటర్ చిల్లర్ ● ఎయిర్ కంప్రెషర్ ● వాటర్ హీటింగ్ సిస్టం ● సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం ● షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం ● ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పాలిమర్ ● ఎఒఎస్ ● యాసిడ్ స్లరి ● ఎస్ఎల్ఎస్ ● ఎస్ఎల్ఇఎస్ ● యూరియా ● ఫైన్ సాల్ట్ ● కాస్టిక్ సోడా ● పర్ఫ్యూమ్స్ ● కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)

పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

బైపాస్ సర్వే పనులు ప్రారంభం

గంగవరం : మండల పరిధిలో వెళ్లే బైపాస్ రోడ్డుకు సంబంధించి సర్వే పనులను శనివారం ప్రారంభించారు. మూడు బృందాలుగా ఏర్పడి సర్వేలో ఏపీ రైతుల భూములు ఉన్నాయి. ఎంత విస్తీర్ణంలో భూములు కోల్పోతున్నారు. భూముల్లో ఉన్న భవనాలు, చెట్లు తదితర అంశాలపై సర్వే చేస్తున్నారు. భూములు కోల్పోతున్న రైతులు తమ రికార్డులను సర్వే అధికారులకు అందజేయాలని తహసీల్దార్ నాగయ్య కోరారు. సర్వే పనులు పూర్తి చేసి నివేదికలను జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి



పలమనేరు : కేంద్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని స్కూల్ టీచర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీఎఫ్ఐ) పలమనేరు డివిజన్ శాఖ డిమాండ్ చేసింది. శనివారం ఎస్‌టీఎఫ్ఐ 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని డివిజన్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎస్‌టీఎఫ్ఐ పతాకాన్ని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమచంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా తయారైందన్నారు. దేశ వ్యాప్తంగా కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని, మత పరమైన విద్వేషాన్ని రగిల్చే అంశాలను పాఠ్య పుస్తకాల్లో చేర్చరాదన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు సుధాకర్ రెడ్డి, సీపీ ప్రకాష్, జీవీ రమణ, గురుమూర్తి శెట్టి, పాపయ్య, కృష్ణమూర్తి, విజయ్‌కుమార్, వేమచంద్రారెడ్డి, పురుషోత్తం, మురళీకృష్ణ, ఆనంద్, యుగంధర్, బషీర్, రామ్మోహన్, గౌస్‌బాషా, రమేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద స్థలాల్లో డిజిటల్ బోర్డుల ఏర్పాటు

పలమనేరు : పట్టణ సమీపంలో ప్రమాదాల నివారణకు డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ శంకర్ తెలిపారు. జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను ఎంపిక చేయడంతో పాటు ఆయా స్థలాల్లో గతంలో జరిగిన ప్రమాదాలను తెలియజేసే డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డిజిటల్ బోర్డుల ఏర్పాటు వల్ల వాహన డ్రైవర్లు అప్రమత్తంగా వాహనాలు నడిపే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఒకట్రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేయదలచిన డిజిటల్ బోర్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ సురేంద్రరెడ్డి, ఎస్ఐ రాంబాబుపాల్, స్థానిక వాహన తనిఖీ అధికారి, మున్సిపల్ ఆర్వో, పోలీసులు పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

పెద్దపంజాణి : రాయితీతో అందిస్తున్న కందులు, జొన్నలు, అలసందులు, అనుములు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో పరమేశ్వరి తెలిపారు. వేరుశనగ వేయని రైతులు కందులు వేసు కోవచ్చన్నారు. ఉలవలు ఈ నెల 15 నుంచి సెప్టెంబర్ మాసం వరకు విత్తుకోవచ్చన్నారు. ఉలవ విత్తనాలు త్వరలో మండలానికి వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవో అనిల్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



గంగవరం : మండలంలోని కీలపట్ల దళితవాడ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. అంగన్‌వాడీ పిల్లలకు కృష్ణుని వేష ధారణలు వేసి ఆటలాడించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారిణి రాజేశ్వరి, సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

లైబ్రరీకి మహాభారత గ్రంథాల వితరణ



పలమనేరు : పట్టణ రసజ్ఞుల సమాఖ్య వ్యవస్థాపకుడు శ్రీపురం సీతారామయ్య శనివారం శాఖా గ్రంథాలయానికి మహాభారత గ్రంథాలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు తులసీనాథంనాయుడు మాట్లాడుతూ మహాభారతం విజ్ఞాన సర్వస్వమని, ఇటువంటి మహా గ్రంథాలను గ్రంథాలయానికి వితరణగా అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోట్ల విలువైన తక్కనకుంట భూమి ఆక్రమణ

చూసీచూడనట్లు రెవెన్యూ సిబ్బంది..!



అరగొండ రోడ్డులో రియల్టర్ల కబ్జాకు గురైన తక్కనకుంట

బంగారుపాళ్యం : మండల కేంద్రం నడిబొడ్డున తగ్గువారిపల్లె పంచాయతీలో జాతీయ రహదారికి కేవలం వంద మీటర్ల దూరం అరగొండ రోడ్డుకు ఆనుకొని సర్వే నెంబర్ 206/6లో 3.2 ఎకరాలు ఉన్న కోట్ల విలువైన తక్కనకుంట భూములను రియల్టర్లు కబ్జా చేసి దందాలు చేస్తున్నారు. తక్కన కుంట సమీపంలో కొందరు రియల్టర్లు భూములు కొని ప్లాట్లు వేసి అమ్మారు. దీంతో ఇళ్ల కూడా నిర్మించుకోవడంతో ఇక్కడ పద్మావతి నగర్ ఏర్పడింది. నిబంధనల మేరకు కాలనీలో వీధులు ఏర్పాటు చేసి ప్రజా ప్రయోజనాలకు కొంత భూమిని కేటాయించాల్సి ఉంది. కానీ రియల్టర్లు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం ప్లాట్లు వేసి అమ్మి సొమ్ము చేసుకున్నారు. పద్మావతి నగర్‌కు తక్కనకుంట భూమి నుంచే వీధులు ఏర్పాటు చేసి ఉన్నారు. ఇక్కడ ఒక చదరపు అడుగు ధర రూ.1000 పైమాటే. అంతేకాక ఇక్కడ ప్లాట్లకు డిమాండ్ చాలా ఉంది. దీంతో కొందరు రియల్టర్లు తక్కనకుంట భూమిని కబ్జా చేసి కొందరి దగ్గర అడ్వాన్సులు తీసుకొని అమ్మకాలు కూడా చేసినట్లు తెలుస్తోంది. పద్మావతి నగర్ పక్కనున్న తక్కన కుంట ప్రభుత్వ భూమి అనే విషయం తెలియని పలువురు ప్లాట్లు కొనుగోలు చేసి మోస పోతున్నారు. రెవెన్యూ సిబ్బంది చూసీచూడనట్లు వెళ్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటాం



తక్కన కుంట భూములు అన్యాక్రాంతంపై తహసీల్దార్ మురళీని వివరణ కోరగా తాను ఇదివరకే సర్వే చేసి మార్కింగ్ చేసి ఉంచామని, ఆక్రమణ దారులపై చర్యలు తీసుకుంటామన్నారు. నివేదికలను ఉన్నత అధికారులకు పంపి వారి ఆదేశాల ప్రకారం కట్టడాలను తొలగిస్తామని తెలిపారు.

అంగన్ వాడీలను సక్రమంగా నిర్వహించాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుచిత్ర

బంగారుపాళ్యం : అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని ఎంపీపీ సుచిత్ర సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండలంలోని అంగన్‌వాడీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను పలుమార్లు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసినప్పుడు ఎన్నో లోపాలను గుర్తించానన్నారు. ముఖ్యంగా కేంద్రాల్లో సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని, పిల్లల నమోదులో అవకతవకలు, పరిసరాలు అపరిశుభ్రంగా ఉంచడం, పిల్లలకు ఆట వస్తువులను అందించక పోవడం గుర్తించానన్నారు గర్భవతులు, బాలింతలకు అన్న అమృత హస్తం ద్వారా పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించక పోవడం గుర్తించామన్నారు. క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలను సూపర్‌వైజర్లు, సీడీపీవో నిర్మల తనిఖీ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో నిర్మల, సూపర్ వైజర్లు గీత, నాగరత్న, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్ర గాయాలు





రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సుబ్బారెడ్డి, కొండయ్య, బాలకృష్ణ

పలమనేరు : పట్టణ సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నందున తిరుపతి, చిత్తూరు ఆస్పత్రులకు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి... పలమనేరు- అనంతపురం రహదారిపై గంగవరం మండలం మదర్‌థెరిసా కళాశాల సమీపంలో కల్లుపల్లెకు చెందిన సుబ్బారెడ్డి (55) మోటర్ సైకిల్‌పై వెళ్తూ ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో సుబ్బారెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. అదే విధంగా పలమనేరు-చిత్తూరు రహదారిలో బంగారుపాళ్యం మండలం కీరమంద గ్రామానికి చెందిన కొండయ్య (60), అతని కుమారుడు బాలకృష్ణ (26) మోటర్ సైకిల్‌పై రామసముద్రం వెళ్లి తిరిగి గ్రామానికి వెళ్తుండగా మొగిలి ఘాట్ రోడ్డులో వెనుకవైపు నుంచి కంటైనర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో తండ్రీకొడుకు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం బాలకృష్ణను తిరుపతికి, మిగిలిన ఇద్దరిని చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఆగిన బాలిక వివాహం

పలమనేరు : పలమనేరు మండలానికి చెందినఓ మైనర్ బాలిక వివాహాన్ని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఈశ్వరి, జనవికాస్ సంస్థ నిర్వాహకురాలు ప్రమీల, ఉమెన్స్ జువైనల్ సెల్ సిబ్బంది నిలిపి వేశారు. ఈ నెల 16వ తేదిన వివాహం జరిపించేందుకు పెద్దలు నిర్ణయించారు. విషయం తెలుసు కున్న ఈశ్వరి, ప్రమీల, జువైనల్ సిబ్బంది ఆ గ్రామానికి వెళ్లి బాలిక తల్లిదండ్రులతో చర్చించారు. బాల్య వివాహం నేరమని, బాల్య వివాహాలు జరిపిస్తే కేసు నమోదు చేసి జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను తల్లిదండ్రులకు వివరించారు. దీంతో వారు వివాహాన్ని నిలిపివేస్తామని లిఖితపూర్వకంగా రాసిచ్చారు.

ట్రాఫిక్ నిబంధనలు
అతిక్రమిస్తే చర్యలు

పెద్దపంజాణి : నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ రాజశేఖర్ హెచ్చరించారు. శనివారం తన సిబ్బందితో మండలంలోని ఆటోలపై దాడులు నిర్వహించారు. మూడు చక్రాల వాహన దారులు నిబంధనలకు అనుకూలంగా వాహనాలు నడపాలన్నారు. ఆటోకు వెనుక వైపు డోర్ తప్పనిసరిగా మూసి వేయాలన్నారు. శంకర్రాయలపేట, రాయలపేట, పెద్దపంజాణి, బట్టందొడ్డి ఆటో రిక్షాలపై దాడులు నిర్వహించి వెనుక వైపు డోర్లు లేని వాహనాలకు అప్పటికప్పుడు డోర్లు ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో పోలీసులు చంద్రరాజు, ఉమాశంకర్, గంగిరెడ్డి, కార్తీక్, పార్థసారథి, హరినాయక్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

పద్మశ్రీ : ఫిదా
మంజునాథ : జయ జానకి నాయక
రంగమహల్ : నక్షత్రం

రేపటి నుంచి ముత్తుమారెమ్మ జాతర

కుప్పం : కుప్పంలో వెలసిన ప్రసన్న ముత్తుమారెమ్మ జాతర ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రాధాకుమార్, రాజకుమార్ తెలిపారు. 14న గణపతి హోమం, దేవి హోమంతో ఉత్సవాలు ప్రారంభమౌతాయన్నారు. 15న తిమ్మ వాహనసేవ, 16న శేషవాహనం, 17న హంస వాహనం, 18న పుష్ప పల్లకీ, గరిగె, నయాండీ, పలక డ్యాన్స్ జరుగుతాయన్నారు. 19న వసంతోత్సవం, ఉయ్యాల సేవ నిర్వహిస్తామన్నారు. 20న అమ్మవారి జల ప్రవేశంతో ఉత్సవాలు ముగుస్తాయని వారు పేర్కొన్నారు.

పుస్తక పఠనంతో విశ్లేషణాత్మక జ్ఞానం

కుప్పం : పుస్తక పఠనం ద్వారా విశ్లేషణాత్మక జ్ఞానం అలవడుతుందని పీఈఎస్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్ ఆర్ కృష్ణారావు అన్నారు. పీఈఎస్ వైద్య కళాశాలలో శనివారం జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణారావు మాట్లాడుతూ గ్రంథాలయ పితగా పేరుగాంచిన డాక్టర్ ఎస్ఆర్ రంగనాథం జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా ఆగస్టు 12న గ్రంథాలయ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు.

ఇంటర్నెట్, సోషియల్ మీడియా ప్రాధాన్యత సంతరించుకున్న నేటి రోజుల్లో రోజురోజుకు పుస్తక పఠనం చేసేవారి సంఖ్య తగ్గిపోతోందన్నదన్నారు. ఒక పుస్తకాన్ని నేరుగా చదవడం వల్ల ఆయా అంశాలపై పెంచుకునే అవగాహన వేరుగా ఉంటుందన్నారు. అందువల్ల ప్రతి విద్యార్థి ఎంతో కొంత సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఈఎస్ గ్రంథాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ వస్సద్, చీఫ్ లైబ్రేరియన్ సురేష్‌బాబు, డా ఎల్.కృష్ణ, డాక్టర్ దినకరన్, గ్రంథాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారావు

ఐక్య పోరాటంతో విద్యారంగ పరిరక్షణ



కుప్పం : విద్యారంగ పరిరక్షణకు ఐక్య పోరాటాలతో ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక పాలిటెక్నిక్‌లో శనివారం ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ఆత్మబలిదానం చేసిన భగత్ సింగ్, రాజ్‌గురులను ఆదర్శంగా తీసుకుని 1936వ సంవత్సరం ఆగస్టు 12న ఏఐఎస్ఎఫ్ స్థాపితమైందన్నారు. అప్పటి నుండి దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు ఒక ఉద్యోగం కూడా భర్తీ చేయకపోవడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలు హరి, హేమంత్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

కుప్పం రూరల్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని చెక్కునత్తం వన సంరక్షణ సమితి చైర్మన్ కనకరాజు అన్నారు. శనివారం కుప్పం మండలం నడిమూరు బీట్‌లోని కూసూరు, మోట్లచేను అటవీ ప్రాంతంలో ఎర్రచందనం, కానుగ మొక్కలను నాటారు. అటవీశాఖ క్షేత్రాధికారి కాలప్పనాయుడు సూచన మేరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. యువరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా సంకటహర చతుర్థి



రామకుప్పం : రామకుప్పంలోని వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి సంకటహర చతుర్థి వ్రతం ఘనంగా జరిగింది. సాయంత్రం నిర్వాహకులు స్వామివారికి అభిషేక పూజలు చేసి, పుష్పాలంకరణ చేశారు. మిఠాయి నాగరాజు దంపతులచే అర్చకులు నాగరాజు శర్మ సంకటహర చతుర్థి వ్రతాన్ని నిర్వహింపజేశారు.

డీకేటీ భూముల్లో లేఅవుట్లు వేస్తే చర్యలు

మదనపల్లె సబ్ కలెక్టర్ వెట్రిశెల్వి

కుప్పం రూరల్ : ఎక్కడైనా డీకేటీ భూముల్లో లేఅవుట్లు ఉంటే చర్యలు తప్పవని మదనపల్లె సబ్ కలెక్టర్ వెట్రిశెల్వి అన్నారు. శనివారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. కుప్పం ప్రాంతంలో కొందరు డీకేటీ భూముల్లో లేఅవుట్లు వేసి విక్రయిస్తున్నట్లు తనకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఎక్కడైనా డీకేటీ భూముల్లో భూలేఅవుట్లు వేసినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. మల్లానూరు, అడవిబూదుగూరు, వడ్డపల్లె, అనిమిగానిపల్లె, తంబిగానిపల్లె పంచాయతీలలో కొంతమంది దళారులు డీకేటీ స్థలాలను అమ్ముకున్నట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. రెవెన్యూ యంత్రాంగం ఇటువంటి లేఅవుట్లను ఎందుకు అడ్డుకోలేదని తహసీల్దార్లను ఆమె నిలదీశారు. వీటిపై పూర్తి నివేదిక సిద్ధం చేసి పంపించాలని ఆమె చెప్పారు.

సంఘ మిత్రపై ఆరోపణలు అవాస్తవం

బంగారుపాళ్యం : ముంగరమడుగు డ్వాక్రా సంఘాల సంఘ మిత్ర రాజేశ్వరిపై ఒక గ్రూపు సభ్యురాలు చేసిన ఆరోపణలు అవాస్తవమని వెలుగు ఏపీఎం విజయ్ భాస్కర్ తెలిపారు. గ్రామంలో 19 డ్వాక్రా గ్రూపులుండగా ఒక గ్రూపునకు చెందిన సభ్యురాలు సంఘమిత్ర అవకతవకలకు పాల్పడినట్లు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. గ్రామంలో విచారణ చేపట్టగా ఎలాంటి అవకతవకలు జరగలేదని నిర్ధారించామని ఏపీఎం తెలిపారు.

వెంకన్న ఆలయంలో పూజలు



బైరెడ్డిపల్లె : పట్నపల్లె కల్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో శ్రావణ శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకన్న మూలవిరాట్‌కు అభిషేకం చేసి విశేషాలంకరణతో పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

ఆటో డ్రైవర్ల సామూహిక ప్రమాణం


ఆటో డ్రైవర్లతో ప్రమాణం చేయిస్తున్న సీఐ రాజశేఖర్

కుప్పం: కుప్పం సీఐ రాజశేఖర్ వినూత్న కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఆటో డ్రైవర్లందరినీ శనివారం ఉదయం సర్కిల్ కార్యాలయానికి పిలిపించారు. వారందరినీ పట్టణంలోని ప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయం వద్దకు నడిపించారు. అక్కడ ఆటో డ్రైవర్లందరిచేతా ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించబోమంటూ వారు నమ్మిన గంగమ్మ సాక్షిగా ప్రమాణం చేయించారు. ".. అనే పేరుగల ఆటో డ్రైవర్‌నైన నేను పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోనని, మద్యం తాగి ఆటో నడపనని, ఎక్కడంటే అక్కడ వాహనాన్ని పార్క్ చేయనని, అతి వేగంతో డ్రైవ్ చేయనని, నిర్ణీత ఛార్జీలే వసూలు చేస్తానని.. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తానని నేను నమ్మిన ప్రసన్న తిరుపతి గంగమాంబ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను." -కుప్పంలోని ఆటో డ్రైవర్లందరూ సామూహికంగా గంగమ్మ దేవాలయం వద్ద చేసిన ప్రమాణమిది. ఎస్ఐ లోకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

బంగారుపాళ్యం : పట్టణంలో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వంకరవారిపల్లెకు చెందిన రాఘవయ్య (75) రోడ్డు పక్కన వెళ్తుండగా ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. నలగాంపల్లెకు చెందిన నవీన్ వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ వారికి బంగారుపాళ్యం ప్రభుత్వాస్పత్రిలో ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన చికిత్సల కోసం చిత్తూరుకు తరలించారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

వి.కోట : వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని రెస్కో ఎండీ షణ్ముగం అన్నారు. వి.కోటలో నిర్వహించిన విద్యుత్ అదాలత్‌లో 32 సర్వీస్సులు రద్దు చేసి రూ.1.06 లక్షల పాత బకాయిలను వసూలు చేసినట్లు ఆయన వివరించారు. మిగిలిన రూ. 1.86 లక్షలు రద్దు చేశారు. కొత్తగా వ్యవసాయ సర్వీసు కావాలంటే వారం రోజుల్లోపు, గృహ అవసరాల కోసం 24 గంటల్లో సర్వీస్సులను ఇస్తామన్నారు. దీనదయాళ్ విద్యుద్దీకరణ యోజన కింద మొదటి విడత 622 సర్వీసులు పూర్తయ్యాయన్నారు. అలాగే రెండవ విడతగా 410 సర్వీస్సులను ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశామన్నారు కార్యక్రమంలో ఏడీఈ మదన్‌మోహన్, ఎస్ఈ సాగర్, ఎల్ఐ దాము పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమాను బంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఏదో వెలితి బాధిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.




వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

అంతర్జాతీయ వర్క్‌షాపుకు మిట్స్ విద్యార్థి ఎంపిక



పి.చరణ్‌సాయి

కురబలకోట: అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి అంతర్జాతీయ వర్క్‌షాపుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈసీఈ విభాగానికి చెందిన పి.చరణ్‌సాయి ఈనెల 17 నుంచి 21 వరకు ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరగనున్న సదస్సులో పాల్గొనడానికి అవకాశం దక్కింది. 40దేశాలకు చెందిన 650మంది ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సదస్సులో చరణ్‌సాయి దౌత్య భద్రతలో దక్షిణాసియా సంబంధాల్లో భారతదేశం పాత్ర గురించి చర్చించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా చరణ్‌సాయిని కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర చౌదరి, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్‌కుమార్ తదితరులు అభినందించారు.

జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శిగా కేశవులు



పీలేరు: జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ -17 విభాగం కార్యదర్శిగా ఎంఆర్‌పల్లె ఫిజికల్ డైరెక్టర్ కేశవులను నియమిస్తూ జిల్లా విద్యాశాఖాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలల స్థాయిలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆయన నియామకం పట్ల స్కూల్ గేమ్స్ అండర్ -19 జిల్లా కార్యదర్శి షాజహాన్, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రమౌళి, నారాయణరెడ్డి, ఉషారాణి, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రమౌళి హర్షం వ్యక్తం చేశారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.30,170
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,783
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.42.40


మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	315.10
గరిష్ఠం	396.10
సగటు	369.80

టమోటా ధరలు

మొదటి రకం	
కనిష్ఠం	40.00
గరిష్ఠం	48.00
రెండో రకం	
కనిష్ఠం	26.00
గరిష్ఠం	38.00



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	380.00
చెన్నై	: 387.00

భక్తజన సంద్రమైన తిరుమల

- శ్రీవారి సర్వదర్శనానికి 24గంటలు
- దివ్యదర్శన టోకెన్ల కోసం అర్ధరాత్రి నుంచే క్యూకట్టిన భక్తులు
- అలిపిరిలో 7.30 గంటలకే 14వేల టోకెన్లు అయిపోయాయి



వసతి గదుల కోసం క్యూలో వేచి ఉన్న భక్తులు

ఆంధ్రజ్యోతి, తిరుమల: శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల సంఖ్య శనివారం మరింత పెరగడంతో తిరుమల భక్తజనసంద్రమైంది. వరుస సెలవుల నేపథ్యంలో భక్తులు కొండకు పోటెత్తారు. దివ్యదర్శనం టోకెన్లకు స్లాట్ ఉన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని వేలాది మంది భక్తులు శుక్రవారం అర్ధరాత్రి నుంచే అలిపిరి కాలినడక మార్గంలోని పాదాల మండపం వద్ద క్యూకట్టారు. వేకువ జాము నుంచి 14వేల టోకెన్ల జారీని ప్రారంభించగా ఉదయం 7.30గంటలకే అయిపోయాయి. శ్రీవారి మెట్టు మార్గంలో ఉదయం ఆరు గంటలకు ఆరు వేల టోకెన్ల జారీని ప్రారంభించగా మధ్యాహ్నం ఒంటి గంటకు పూర్తయ్యాయి. 20వేల టోకెన్ల స్లాట్ పూర్తయిందన్న విషయాన్ని సిబ్బంది తెలియజేయడంతో కాలినడక మార్గాల్లో భక్తుల రాక తగ్గుముఖం పట్టింది. ఇక సర్వదర్శనం క్యూలైన్లు పూర్తిగా నిండి రోడ్లపై భక్తులు బారులు తీరారు. దీంతో సర్వదర్శనానికి 24 గంటలు పడుతోందని అధికారులు ప్రకటించారు. ఈ విషయాన్ని మైకుల ద్వారా విన్న భక్తులు కొందరు స్వామి దర్శనం చేసుకోకనే వెనుదిరిగారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు అన్నదాన విభాగం నిరంతరాయంగా అల్పాహారాలను వితరణ చేసింది. శనివారం పూర్తిగా దాదాపు 85వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అయినా తిరుమలలో లక్ష మందికిపైగా స్వామి దర్శనం కోసం నిరీక్షిస్తున్నారు. ఎక్కువగా సొంత వాహనాల్లో రావడంతో అలిపిరి తనిఖీ కేంద్రంలో బారులుతీరాయి. తిరుమలలో పార్కింగ్ సమస్య నెలకొంది. కొన్నిచోట్ల రోడ్లపైనే వాహనాలను పార్కు చేశారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొన్నాయి. మధ్యాహ్నం నుంచి తిరుగు ప్రయాణమైన భక్తులతో రెండు బస్టాండులు కిటకిటలాడాయి. ఉదయం వసతి గదుల కేటాయింపుల కంప్యూటర్లలో సాంకేతిక లోపం తలెత్తడంతో టోకెన్ల జారీలో జాప్యమేర్పడింది. సహనం కోల్పోయిన భక్తులు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న రిసెప్షన్ అధికారి హరీంద్రనాథ్ అక్కడికి చేరుకుని.. భక్తులకు సమస్యను వివరించారు. గదులు ఖాళీ కావడం ఆలస్యమవుతుందని చెప్పినా.. క్యూలైన్లలోనే భక్తులు నిరీక్షించారు. మరోవైపు ఆలయం నుంచి వెలుపల వచ్చేవారు, మాడవీధులను సందర్శించే భక్తులతో ఆయాప్రాంతాలు కిక్కిరిశాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా కొబ్బరికాయల కౌంటర్ వద్ద కూడా బారులు తీరారు. మొత్తానికి తిరుమలలో ఎటుచూసిన భక్తుల సందడి నెలకొంది. ముందస్తుగా సిఫార్సులు రద్దు చేయడంతో జేఈవో కార్యాలయం వద్ద వీఐపీల హడావుడి కనబడలేదు.

చింటూ వాయిస్ రికార్డింగ్ కోరుతూ పిటిషన్

పూర్తయిన ఇరువర్గాల వాదనలు, 18న తుది తీర్పు

చిత్తూరు లీగల్: సీకేబాబుపై జరిగిన హత్యాయత్నం కేసులో చింటూ వాయిస్ రికార్డింగ్ కోరుతూ దాఖలైన పిటిషన్‌పై వాదనలు పూర్తయ్యాయి. దీనిపై ఈనెల 18న 9వకోర్టు జడ్జి కపర్థి తీర్పు చెప్పనున్నారు. వివరాలివీ.. 2007, డిసెంబర్ 31న నగరంలోని సాయిబాబా ఆలయం వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే సీకేబాబు కారులో బయలుదేరారు. కణ్ణన్ కళ్యాణ మండపం వద్ద ఉన్న కల్వర్టు మీదుగా వెళ్తుండగా మందుపాతర పేలింది. ఈ ఘటనలో గన్ మ్యాన్ సురేంద్ర మృతిచెందగా, మిగిలిన వారందరూ గాయపడ్డారు. సంఘటనపై వన్‌టౌన్ పోలీసులు కటారి మోహన్, చింటూ, కటారిప్రవీణ్‌తో పాటు మరో 14 మందిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా, ఈ కేసులో ఇప్పటివరకు 50 మంది సాక్షులను కోర్టు విచారించగా, ఇక పోలీసులను విచారించాల్సి ఉంది. కేసు చివరి దశకు చేరుకున్న తరుణంలో సీకేబాబు తరపు న్యాయవాదులు పలు అంశాలపై పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో.. సీకేబాబును హత్య చేసేందుకు తనతోపాటు కటారిమోహన్, శ్రీనివాసులు ప్రయత్నించినట్లు చింటూ స్వయంగా ఒప్పుకున్నారు.. దీనికి సంబంధించిన సీడీ 2007 ఏప్రిల్‌లో అప్పటి ఎస్పీ శశిధర్‌రెడ్డికి విచారణాధికారులు పంపారు.. ఇప్పుడు సీడీని కోర్టులో ప్రవేశపెట్టాలనీ, చింటూ వాయిస్ రికార్డింగ్ కోరుతూ సీకేబాబు తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. దీంతో సీడీలో ఉన్న వాయిస్‌కు చింటూకు సంబంధం లేదని ఆయన తరపు న్యాయవాది ఎం.ఎస్.యోగానంద్ వాదించారు. వాయిస్ రికార్డింగ్ కోసం ఆయన్ను అనుమతించాల్సిన అవసరం లేదని చెప్పారు. ఇరువర్గాల వాదనలు పూర్తవడంతో దీనికి సంబంధించి 9వకోర్టు జడ్జి ఈనెల 18న తీర్పు వెల్లడించనున్నారు.

18 నుంచి సైన్స్ సెమినార్ పోటీలు

చిత్తూరు సిటీ: జిల్లాలోని విద్యార్థులకు ఈనెల 18 నుంచి సైన్స్ సెమినార్ పోటీలను నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులలో శాస్త్రీయ వైఖరి, విశ్లేషణాత్మకత నైపుణ్యాలను వెలికితీయడమే పోటీల లక్ష్యమన్నారు. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి డైరెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ సాధనలో శాస్త్ర, సాంకేతిక రంగాల పాత్ర- వాగ్దానాలు, సవాళ్లు అన్న అంశంపై 8, 9, 10 తరగతుల పిల్లలకు అన్ని యాజమాన్య పాఠశాలలు పోటీలు నిర్వహించాలని సూచించారు. ఈనెల 18న పాఠశాల స్థాయిలోనూ, 23న నియోజకవర్గ స్థాయిలో ప్రతి పాఠశాల నుంచి ఒక విజేత, 31న తిరుపతి రీజనల్ సైన్సు సెంటర్‌లో జరిగే జిల్లాస్థాయి పోటీలకు నియోజకవర్గ స్థాయిలో ఇద్దరు విజేతలు ఇందులో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.2వేల వంతున ఉపకార వేతనం మంజూరవుతుందని చెప్పారు. పూర్తి వివరాలకు డీవైఈవో, ఎంఈవోలను సంప్రదించాలని ఆయన సూచించారు.

42 మండలాల్లో వర్షం

చిత్తూరు అర్బన్: జిల్లావ్యాప్తంగా గడచిన 24 గంటల్లో 42 మండలాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసాయి. అత్యధికంగా నారాయణవనం మండలంలో 53.4 మి.మీ., అత్యల్పంగా కలకడ మండలంలో 0.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. తంబళ్ళపల్లె మండలంలో 9 మి.మీ., ములకలచెరువులో 10.2, ఎర్రావారిపాళెంలో 4, తిరుపతి అర్బన్‌లో 32.6, వరదయ్యపాళెంలో 9.4, సత్యవేడులో 51.4, నాగలాపురంలో 13.2, పిచ్చాటూరులో 1.6, విజయపురంలో 2.2, నింద్రలో 3.2, తిరుపతి రూరల్‌లో 18.4, రామచంద్రాపురంలో 1.2, చంద్రగిరిలో 16.2, చిన్నగొట్టిగల్లులో 1.8, రొంపిచెర్లలో 4.8, వాల్మీకిపురంలో 23.8, రామసముద్రంలో 11, సదుంలో 23.4, పాకాలలో 25.4, వెదురుకుప్పంలో 2.4, పుత్తూరులో 36.2, నగరిలో 29.8, కార్వేటినగరంలో 8.2, శ్రీరంగరాజపురంలో 1.2, పాలసముద్రంలో 11.2, పెనుమూరులో 5.6, పూతలపట్టులో 5.4, ఐరాలలో 32.2, తవణంపల్లెలో 20.6, గుడిపాలలో 15.4, బంగారుపాళ్యంలో 12.2, పలమనేరులో 24.4, గంగవరంలో 1.6, బైరెడ్డిపల్లెలో 6.8, వి.కోటలో 12, రామకుప్పంలో 3.8, శాంతిపురంలో 9.6, గుడుపల్లెలో 38.4, కుప్పంలో 41.4 మి.మీ. వర్షపాతం నమోదైంది.

భద్రతే ప్రథమ లక్ష్యం

- రక్షణకు 250 ప్రత్యేక బృందాలు
- మైదానంలో 25 సీసీ కెమెరాలు
- 1200 మంది సిబ్బందితో విధులు



తిరుపతి (నేరవిభాగం): 'సీఎం నుంచి సామాన్యుడి వరకు.. భద్రత కల్పించడమే మా ప్రథమ కర్తవ్యం. తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దిన వేడుకలు సజావుగా సాగేందుకు, ప్రముఖులకు భద్రత కల్పించేందుకు పోలీసు శాఖ గట్టి చర్యలే చేపట్టింది' అని వివరించారు. అనంతపురం రేంజి డీఐజీ ప్రభాకరరావు. తిరుపతిలోని ఎస్వీయూ స్టేడియంలో జరిగే వేడుకలకు భద్రతా చర్యలపై శనివారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

రక్షణకు ప్రత్యేక బృదాలు

స్వాతంత్ర్య దిన వేడుకలకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు ఎందరో ప్రముఖులు హాజరు కానున్నారు. వీరందరి రక్షణకు 250 ప్రత్యేక బృందాలను నియమించాం. మరో 250మంది ఆర్మ్‌డ్ సిబ్బందిని వినియోగించుకుంటున్నాం. తిరుపతి పోలీసు అర్బనX కు సంబంధించి సుమారు 1,200మంది సిబ్బందిని నియమించాం. వీరందరితోపాటు నలుగురు అదనపు ఎస్పీలు, పదిమంది డీఎస్పీలు, 65 మంది ఎస్ఐలు బందోబస్తు విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాం.

అన్నింటిపైనా నిఘా

ప్రతి అంశంపైనా నిఘా పెట్టాం. ముఖ్యంగా రైల్వే స్టేషను, బస్‌స్టేషన్, నగరంలోని లాడ్జీలు, ఇతర వసతి గృహాలు, హోటళ్లు.. ఇలా వాటిపైనా నిఘా ఉంచాం. చివరకు పరేడ్‌లో పాల్గొనేవారినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే తీసుకున్నాం. తిరుపతి నగరంలోకి ప్రవేశించే మార్గాల్లో ఆరు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశాం. నగరంలోకి వచ్చే ప్రతి వాహనాన్నీ తనిఖీ చేస్తున్నాం. పాదచారులను కూడా తనిఖీ చేసేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశాం.

స్టేడియంలో 25 సీసీ కెమెరాలు

ఎస్వీయూ స్టేడియంలో మొత్తం 25 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. వీటన్నింటినీ ఈస్ట్ పోలీసు స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటరుకు అనుసంధానిస్తాం. అలాగే స్టేడియంలోనూ తాత్కాలికంగా నెట్ బేస్‌డ్ కమాండ్ కంట్రోల్ సెంటరును ఏర్పాటు చేస్తాం. క్షేత్రస్థాయిలో భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండటమే కాకుండా సీసీ కెమెరాల ద్వారా కూడా మైదానం లోపల, బయట పరిస్థితులను అనుక్షణం గమనిస్తుంటాం.

సీఎం సెక్యూరిటీ సూచనలు

సీఎం సెక్యూరిటీ వింగ్ భద్రతకు సంబంధించి కొన్ని మార్పులు చేర్పులు సూచించింది. ఆ మేరకే మేము భద్రతా చర్యలు చేపట్టాం. తిరుపతిలో స్వాతంత్ర్య దిన వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన రోజు నుంచే ఎస్వీయూ స్టేడియంపై నిఘా మొదలు పెట్టాం. ప్రతిరోజూ స్టేడియాన్ని డాగ్, బాంబ్ స్క్వాడ్ జల్లెడ పడుతున్నాయి. ఇక సీఎం నగరానికి రానున్న 48 గంటల ముందునుంచే మైదానం పూర్తిగా భద్రతా వలయంలోకి వచ్చేస్తుంది.

ప్రజలు సహకరించాలి

స్టేడియంలో పరిమిత స్థలం కావడంతో.. అందరూ నేరుగా చూడటం సాధ్యం కాదు. అందుకే స్టేడియం వెలుపల డిజిటల్ తెరలను ఏర్పాటు చేస్తున్నాం. అక్కడ లైవ్‌లో చూడొచ్చు. ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కొన్ని ఆంక్షలు పెట్టాల్సి వస్తుంది. దీనికి అందరూ సహకరించాలి.





బైకులతో జంప్



విద్యార్థుల యోగా విన్యాసం



చివరి దశకు చేరుకున్న వ్యవసాయ శాఖ శకటం







పరేడ్‌లో పాల్గొనే పోలీసులకు దుస్తుల పరిశీలన - నృత్యం చేసే చిన్నారులకు సూచనలిస్తున్న జేఈవో భాస్కర్ - సబ్ కలెక్టర్ కార్యాలయానికి విద్యుద్దీపాలంకరణ

నాణ్యత లేకుంటే నగదు చెల్లించం

- కాంట్రాక్టరుకు కలెక్టర్ హెచ్చరిక

తిరుపతి (నేరవిభాగం): పనుల్లో నాణ్యత లేకుంటే బిల్లులు చెల్లించేది లేదని స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు చేస్తున్న కాంట్రాక్టరును కలెక్టర్ ప్రద్యుమ్న హెచ్చరించారు. ఆదివారంలోపు ఏర్పాట్లన్నింటినీ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని ఎస్వీయూ స్టేడియంలో జరుగుత్ను ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం సాధారణ పరిపాలన శాఖ (పొలిటికల్) కార్యదర్శి ఎన్.శ్రీకాంత్, రాష్ట్ర ప్రొటోకాల్ డైరెక్టర్ అశోక్‌బాబు, తిరుపతి కమిషనర్ హరికిరణ్, జేసీ గిరీషా, టీటీడీ జేఈవో భాస్కర్‌తో కలసి అధికారులతో ఆయన ఏర్పాట్లపై సమీక్షించారు. మైదానంలో 5580 మంది కూర్చుని వేడుకలను తిలకించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఏ1, ఏ2, బి1, బి2 కేటగిరీల కింద 2,160 కుర్చీలను వీఐపీలకు.. సాధారణ కేటగిరీలో 3460 కుర్చీలను కేటాయించినట్లు వివరించారు. వేదికకు ఎడమవైపు 11, కుడివైపు 14 గ్యాలరీలను ఏర్పాటు చేశామన్నారు. వేడుకల్లో 12 శకటాలు పాల్గొంటున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య దిన వేడుకలు ముగిశాక శకటాలతో ప్రకాశంరోడ్డు, బాలాజీ కాలనీ, తిలక్‌నగర్, కార్పొరేషనX కార్యాలయం మీదుగా ఇందిరా మైదానం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో బెటాలియన్ ఐజీ మీనా, అనంతపురం డీఐజీ ప్రభాకరరావు, అర్బనX ఎస్పీ అభిషేక్ మహంతి, సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్, జేసీ-2 చంద్రమౌళి, డీఆర్వో రజియాబేగం, ట్రైనీ కలెక్టర్ కీర్తి, 41 కమిటీలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

స్వాతంత్ర్య దినోత్సవం ఆవిష్కృతం

తిరుపతిలోని ఎస్వీయూ స్టేడియంలో స్వాతంత్ర్య దిన వేడలు శనివారం ఆవిష్కృతమయ్యాయి. ఆగస్టు 15న జరపనున్న కార్యక్రమాన్ని యధాతథంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. సీఎం, ఇతర ప్రముఖులుతప్ప మిగతా కార్యక్రమమంతా అసలైన వేడుకలను తలపించింది. పోలీసు, మాజీ సైనికోద్యోగులు, ఎన్‌సీసీ, సైనిక పాఠశాల విద్యార్థులు తదితరుల కవాతు అందరినీ ఆకట్టుకుంది.

జోరుగా పనులు

వర్షం లేకపోవడంతో శనివారం స్టేడియంలో అన్ని పనులు సజావుగా సాగిపోయాయి. విద్యార్థులు వివిధ సాంస్కృతిక.. యోగా కార్యక్రమాలను సాధన చేశారు. అధికారులు వీటిని పరిశీలించారు. 12 శకటాలకు సంబంధించిన పనులు ఊపందుకున్నాయి. కొన్ని ప్రాథమిక రూపును సంతరించుకుని ఆకర్షణగా నిలిచాయి.

తిమ్మప్ప దేవాలయ పునరుద్ధరణకు ఉద్యమిద్దాం

విద్యాపీఠంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల తీర్మానం





సమావేశంలో ప్రసంగిస్తున్న పీవీఆర్‌కే ప్రసాద్

తిరుపతి (సాంస్కృతికం): తొండవాడలోని తిమ్మప్ప దేవాలయ పునరుద్ధరణకు ఉద్యమించాలని పలువురు ప్రముఖులు తీర్మానించారు. అలాగే తిరుపతి పరిసరాల్లో శిథిలమైన చారిత్రక నేపథ్యం ఉన్న ఆలయాలను పునరుద్ధరించి.. అమూల్యమైన భారతీయ సంస్కృతిని భావితరాలకు అందివ్వడంపై దృష్టి పెట్టాలన్నారు.రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠంలో శనివారం ఈ అంశాలపై భారతీయ ఇతిహాస సంకలన సమితి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమితి ఛైర్మన్ డాక్టర్ ఎం.మల్లికార్జునరావు (ఎంఎంరావు) పర్యవేక్షణలో సాగిన ఈ సమావేశంలో పూర్వ టీటీడీ ఈవో పీవీఆర్‌కే ప్రసాద్ ప్రసంగించారు. తిరుచానూరు పద్మావతి, గోవిందరాజస్వామి ఆలయాలు ఒకనాడు శిథిలావస్థలో ఉన్నవేనన్నారు. పునరుద్ధరణ తర్వాత శోభాయమానంగా మారాయన్నారు. సనాతన భారతీయ సంస్కృతికి ఆలయాలు పునాదులన్నారు. తిమ్మప్ప ఆలయం ఆర్కియాలజీ పర్యవేక్షణలో లేదని.. న్యాయ పరమైన చిక్కుల్లేని పక్షంలో పునరుద్ధరణకు పెద్దగా అడ్డంకులు ఉండవన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ హిస్టారికల్ రీసెర్చి, న్యూఢిల్లీ ఛైర్మన్ ప్రొఫెసర్ వై.సుదర్శనరావు మాట్లాడుతూ దేవాలయాలకు రక్షణ వలయం ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. ఇందుకోసం దేవాలయ చట్టాల్లో మార్పులు అవసరమన్నారు. విద్యాపీఠం వీసీ మురళీధర్ శర్మ మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం ఉన్న ఆలయాలు, శాసనాలు, కొలనులు, కట్టడాలను పునరుద్ధరించడం అంటే.. భావితరాలకు మనం అమూల్యమైన సంపదను అందించటమేనన్నారు. దేవాలయాల్లో పనిచేసే అధికారులు.. ఆలయ సంప్రదాయాలు, ఆగమాలకు సంబంధించిన కోర్సుల్లో ఉత్తీర్ణత కావాల్సి ఉందన్నారు. డాక్టర్ ఎంఎంరావు (న్యూఢిల్లీ) మాట్లాడుతూ ఆలయ పునరుద్ధరణ విషయంలో ఆ ప్రాంతవాసులను భాగస్వాములు చేయాలన్నారు. తిమ్మప్ప ఆలయ పునరుద్ధరణపై స్థానిక సమాజం ఉత్సాహం చూపడం సంతోషకరమైన పరిణామమన్నారు. టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా చారిత్రక ఆలయాలను కాపాడుకోవాల్సి ఉందన్నారు. వకుళమాత ఆలయ పునర్నిర్మాణానికి దాదాపు 14 సంవత్సరాలు భక్తి ఉద్యమం చేపట్టాల్సి వచ్చిందన్నారు. ఆలయాల పూర్వ వైభవానికి టీటీడీ వంటి ధార్మిక సంస్థలు మరింత సహకారం ఇవ్వాలన్నారు. సమితి అధ్యక్షుడు డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ తమ సంస్థ ఆలయ పునరుద్ధరణలో భాగంగా తొలిసారిగా తిమ్మప్ప ఆలయాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. చరిత్రకారులు పేట శ్రీనివాసులురెడ్డి తిమ్మప్ప ఆలయ నేపథ్యం, చారిత్రక విశేషాలు, కట్టడాల సౌందర్యం తదితర అంశాలను తెలియజేశారు. అనంతరం ఎస్వీ వేద విశ్వవిద్యాలయ మాజీ వీసీ కేఈ దేవనాథన్, సాహితీవేత్త సముద్రాల లక్ష్మణయ్య, ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ సుందరమూర్తి డాక్టర్ అరవింద్‌కుమార్ (ద్రవిడ విశ్వవిద్యాలయం, కుప్పం), ప్రొఫెసర్ నారాయణస్వామి (తిరుపతి), ఎం.వీరేంద్ర (హైదరాబాదు), డాక్టర్ దళవాయి సుధాకర్ (తిరుపతి) తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో చారిత్రక పరిశోధకులు, సాహితీ వేత్తలు, కళాకారులు, భక్తి ఉద్యమ నేతలు పాల్గొన్నారు.

శ్రీరామనేని ఇంట గీర్వాణీ చంద్ర ప్రకాశం







- వైభవోపేతంగా జడ్పీ నేత తనయ వివాహం
- జిల్లాలో నభూతో నభవిష్యతి తీరున పెళ్ళి వేడుక
- తరలివచ్చిన అతిరథులు... వేలాదిగా ఆహూతులు

ఆ ఇంట సంతోష సంబరాలు మిన్నంటాయి. చూసేందుకు అతిరథ మహారథులు వేంచేశారు. ఇక ఆహూతులైతే వేలాదిగా తరలివచ్చారు. విభ్రాంతి కలిగించే సెట్టింగులు.... అబ్బురపరిచే పుష్పాలంకరణలు... హృద్యంగా కనిపించిన విద్యుద్దీపాలంకరణలు... శుభ కార్యానికి ఆధ్యాత్మికతను జోడించిన దేవతా ప్రతిమలు... తినాలని నోరూరిస్తున్నా తినలేనన్ని రకాల అద్భుత వంటకాలు... కాలక్షేపానికి వీనులవిందైన సంగీత విభావరి... ఇలా చెప్పుకుంటూ పోతే విశేషాలు ఒకటా రెండా? జిల్లా చరిత్రలోనే నభూతో నభవిష్యతి అన్న చందంగా వేడుకలు అట్టహాసంగా సాగాయి. ఇంతకీ అవేమంటే జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ శ్రీరామనేని గీర్వాణి, చంద్రప్రకాష్ దంపతుల ప్రథమ కుమార్తె స్నేహా చౌదరి వివాహ మహోత్సవ వేడుకలవి!







జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి, టీడీపీ నేత, జిల్లా పంచాయతీరాజ్ సర్వీసెస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు చంద్రప్రకాష్ దంపతుల పెద్ద కుమార్తె స్నేహా చౌదరికి, ఒంగోలుకు చెందిన డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తితో గత బుధవారం రాత్రి చిత్తూరు నగరంలో వివాహం జరిగింది. ఎన్నో ప్రత్యేకతలతో, విశేషాలతో ఈ పెళ్ళి జిల్లా చరిత్రలో రికార్డు సృష్టించింది.


అహో అనిపించిన అలంకరణలు

చిత్తూరు నగరం పుత్తూరు రహదారిలోని ఆర్.ఎల్.ఎన్. కళ్యాణమండపంలో జరిగిన ఈ పెళ్ళికి చేపట్టిన అలంకరణలు అహో అనిపించాయి. అసలే నగరంలోనే పెద్దదైన కళ్యాణమండపం. ఇక దాని ముందు వైపు రాజమండపాలు, ఏనుగులు, దేవతా మూర్తులు, జేగంటలు వంటి భారీ సెట్టింగులు ఏర్పాటు చేశారు. బెంగుళూరు, చెన్నై, హైదరాబాదు, జైపూరుల నుంచీ వచ్చిన కాంట్రాక్టర్లు ప్రత్యేక నిపుణులతో ఈ సెట్టింగులను అమర్చారు. వీటికి తోడు దేశ విదేశాల నుంచీ తెప్పించిన రకరకాల అందమైన పూలతో అలంకరణలు చేశారు. అలాగే సెట్టింగులకు, కళ్యాణ మండపానికి, అలాగే రెండు మార్గాల్లోనూ రోడ్డుకిరువైపులా కిలోమీటరు మేరా ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణల సంగతి చెప్పక్కరే లేదు. మండపంలో వివాహ వేదిక అలంకరణ ఆహూతుల మతులు పోగొట్టింది. మండపానికి ఇరువైపులా ఆహూతులు ఆసీనులయ్యేందుకు అదనంగా వసతులు కల్పించారు. మండప ప్రవేశ ద్వారం నుంచీ వేదిక వరకూ అనాస, దోస, ద్రాక్ష పళ్ళు, మొక్కజొన్నలతో రూపొందించిన స్వాగత ఆర్చీలు ప్రత్యేకంగా కనిపించాయి.

















తరలి వచ్చిన అతిరథ మహారథులు

ఓవైపు నంద్యాల ఉప ఎన్నికలు, మరోవైపు తిరుపతిలో రాష్ట్ర స్థాయి స్వతంత్ర దిన వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నందున పార్టీ నేతలు, అధికార గణం ఆయా పనుల్లో నిమగ్నమైంది. అయినా గీర్వాణి, చంద్రప్రకాష్‌ల ఇంట పెళ్ళి కావడంతో వాటిని కూడా పక్కన పెట్టి మరీ అతిరథమహారథులు పెళ్ళికి హాజరు కావడం విశేషం. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, జిల్లా మంత్రి అమరనాథరెడ్డి, చిత్తూరు ఎంపీ శివప్రసాద్, శ్రీకాకుళం జడ్పీ ఛైర్ పర్సన్ ధనలక్ష్మి, మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు సత్యప్రభ, సుగుణమ్మ, ఆదిత్య, ఎమ్మెల్సీలు గౌనివారి శ్రీనివాసులు, దొరబాబు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని, తుడా ఛైర్మన్ నరసింహయాదవ్, మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, కలెక్టర్ ప్రద్యుమ్న, ఎస్పీ రాజశేఖర్, తిరుపతి ఎస్పీ అభిషేక్ మహంతి, జాయింట్ కలెక్టర్ గిరీషా, అదనపు జేసీ చంద్రమౌళి, పలువురు జిల్లా శాఖల అధికారులు, మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అలాగే తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచీ కూడా పలువురు నేతలు వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

దేవాలయాన్ని తలపించిన కళ్యాణ వేదిక

మండపంలో వధూవరులు కూర్చునే పెళ్ళి వేదికను ప్రత్యేక శ్రద్ధతో రూపొందించారు. అది ఆలయాన్ని తలపించింది. అచ్చం దేవాలయ గర్భగుడిని పోలి కనిపించింది. చుట్టూ దేవతా మూర్తుల ప్రతిమలు, నడిమధ్యన వెంకటేశ్వరస్వామి, పద్మావతీ అమ్మవార్ల మూర్తులు కొలువు దీరి వధూవరులను ఆశీర్వదిస్తున్నట్లు మండపాన్ని రూపొందించారు. బంగారు రంగు పూతతో తయారు చేసిన ఈ మండపం స్వర్ణాలయ గోపురాన్ని తలపించింది. పెళ్ళికంతటికీ ఈ మండప నిర్మాణం హైలెట్‌గా నిలిచింది.

జాతరను తలపించిన వివాహ వేడుక

గీర్వాణి, చంద్రప్రకాష్‌లకు జిల్లావ్యాప్తంగా పరిచయాలు, అనుచరవర్గముండడంతో పాటు చుట్టుపక్కల జిల్లాలలోనూ, పొరుగు రాష్ట్రాలలోనూ స్నేహబాంధవ్యాలున్నాయి. తమ కుటుంబంలో తొలి పెళ్ళి కావడంతో వారు కాలికి బలపం కట్టుకుని జిల్లా నలుమూలలా తిరిగి స్వయంగా ఆహ్వానపత్రికలు అందజేశారు. దీంతో ములకలచెరువు నుంచీ శ్రీకాళహస్తి వరకూ, కలకడ నుంచీ కుప్పం వరకూ, ఎర్రావారిపాళ్యం నుంచీ సత్యవేడు వరకూ ఒకటనేమిటి అన్ని మండలాలు, గ్రామాల నుంచీ అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు వేలాదిగా తరలిరావడంతో పెళ్ళి వేడుక జాతరను తలపించింది. పాతిక వేల మందికి పైగా పెళ్ళికి హాజరుకావడం జిల్లా చరిత్రలో ఇదే ప్రథమం కావచ్చనే మాట అంతటా వినిపించింది.

నోరూరించిన షడ్రుచుల వంటకాలు

బెంగుళూరు, చెన్నైలకు చెందిన క్యాటరింగ్ కాంట్రాక్టర్లు మొత్తం రెండు వేల మంది వంటవాళ్ళు, వర్కర్లతో చేయించిన పెళ్ళి విందు అదరహో అనిపించింది. తెల్లన్నం, వెజిటబుల్ రైస్, పుల్కా, దోసె, సెట్ దోసె, చపాతి, బోండా, కట్‌లెట్, పూతరేకు, లడ్డు, రసగుల్లా, పాలకోవా, జిలేబి, పోలీ, ఐస్ క్రీమ్, రకరకాల పళ్ళు ఇలా యాభైకి పైగా ఆహార పదార్థాలు ఆహూతులకు నోరూరించాయి. అన్నీ నోరూరిస్తున్నా ఏది తినాలో తేల్చుకోలేని పరిస్థితి. అన్నింటినీ రుచి చూడలని వున్నా కొన్నింటితోనే కడుపు నిండిపోయే పరిస్థితి. కామధేను, అన్నపూర్ణ పేరిట రెండు చోట్ల ఏర్పాటు చేసిన బఫే ఆహూతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పసందైన విందు భోజనాలనందించాయి.

రంజింపజేసిన సంగీత విభావరి

పెళ్ళి వేడుకల్లో భాగంగా ఏర్పాటైన కార్యక్రమాలు ఒకదాన్ని మించి మరోటిగా జనాన్ని ఆకట్టుకున్నాయి. బెంగుళూరు నుంచీ రప్పించిన ఆర్కెస్ట్రా బృందం అటు భక్తి గీతాలు, ఇటు సుస్వర గీతాలాపనలతో ఆహూతుల మనసులను రంజింపజేసింది. మొత్తం మీద ఎటు చూసినా చిత్తూరు నగరంలోనే కాకుండా యావత్తు జిల్లాలోనే గీర్వాణి, చంద్రప్రకాష్‌ల కుమార్తె స్నేహాచౌదరి వివాహ మహోత్సవ వేడుకలు చర్చనీయాంశంగా మారాయంటే అతిశయోక్తి కాదు.



బాలసుబ్రహ్మణ్యంకు సాహితీ ప్రవీణ అవార్డు

శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలంలోని పెన్నలపాడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న బాలసుబ్రహ్మణ్యం చిత్తూరు వరసిద్ధి కళాక్షేత్రం అందించే సాహితీ ప్రవీణ అవార్డుకు ఎంపికైనట్లు ఆ సంస్థ అధ్యక్షుడు మొగిలయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మిమిక్రీ రంగంలో పేరుగాంచిన బాలసుబ్రహ్మణ్యం, బాలల సాహిత్యంపై 'బాలకిరణాలు' కవితా సంపుటిని రచించారు. ఇది రాష్ట్ర ఉత్తమ రచనగా ఎంపిక అయినట్లు మొగిలయ్య తెలిపారు. ఈ నెల 20న చిత్తూరులో ఈ అవార్డు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

చైనా ఉత్పత్తుల బహిష్కరణతో దేశభక్తి చాటుదాం

బీజేపీ నేత కోలా ఆనంద్



సమావేశంలో మాట్లాడుతున్న కోలా ఆనంద్

శ్రీకాళహస్తి: దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న చైనా ఉత్పత్తులను స్వచ్ఛందంగా బహిష్కరించి దేశభక్తిని చాటుకుందామని బీజేపీ నాయకులు, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ డిగ్రీ కళాశాలలో చైనా ఉత్పత్తుల బహిష్కరణపై బీజేవైఎం రాష్ట్ర క్రియాశీలక సభ్యుడు మునిశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోలా ఆనంద్ మాట్లాడుతూ మన భారతీయ మార్కెట్‌ను దెబ్బతీస్తూ శత్రుదేశమైన పాకిస్తాX కు పరోక్షంగా సహకారమందిస్తున్న చైనాపై నిషేధ పోరాటం సాగిద్దామని చెప్పారు. స్వదేశీ వస్తువుల వాడకంతోనే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుబ్రహ్మణ్యంరెడ్డి, నాగరాజు, చంద్రశేఖర్, పుష్ప, సునీతాసింగ్, విజయమ్మ, పద్మజ, వళ్లెమ్మ, ఫారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



ఏఐఎస్‌ఎఫ్ నాయకుల ర్యాలీ

శ్రీకాళహస్తి: అఖిల భారత విద్యార్థి సమాఖ్య 82వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. సంస్థ ఏరియా కార్యదర్శి వినోద్ ఆధ్వర్యంలో విద్యార్థులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ చారిత్రక కృషిని వివరించారు. విద్యార్థి సమస్యలపై ఏఐఎస్ఎఫ్ అలుపెరగని పోరాటాలతో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యాలయం భవనంపై ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరీశంకర్, ప్రవీణ్, చంద్రశేఖర్, వడివేలు తదితరులు పాల్గొన్నారు.

ముురుగు తొలగించిన అధికారులు



మురుగునీరు నిల్వ చేరిన వీధిని పరిశీలిస్తున్న అధికారులు

తొట్టంబేడు: మండలంలోని బోనుపల్లె గ్రామంలో వీధిలో నిల్వ చేరిన మురుగునీటిని అధికారులు శనివారం తొలగించారు. శుక్రవారం ఆంధ్రజ్యోతిలో 'బత్తినయ్య బాధను పట్టించుకునే వారేరి?' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు శనివారం బోనుపల్లెకు వెళ్లి మురుగునీరు నిల్వ చేరిన వీధిని పరిశీలించారు. అలాగే గ్రామంలో మురుగుకాలువలను కూడా పరిశీలించారు. ఇనX ఛార్జి ఎంపీడీవో అలీ, ఈవోపీఆర్డీ అరుణమ్మ, పంచాయతీ కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

శ్మశానాల ఆక్రమణను అరికట్టండి

ఏర్పేడు: మండలంలోని వికృతమాల, కోబాక, దుర్గిపేరి, చిందేపల్లెలో రోజురోజుకు పెరిగిపోతున్న శ్మశానాల ఆక్రమణలను రెవెన్యూ అధికారులు అరికట్టాలని సీపీఎం ఏర్పేడు మండల కార్యదర్శి కొల్లం రంగయ్య శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలో చాలా చోట్ల కాలవులు, వరవలు, చెరువులకు సంబంధించిన డీకేటీ భూములు, ఇళ్ల స్థలాలు, పంట పొలాలను ప్లాట్లుగా మారుస్తున్నారని విమర్శించారు. భూఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

శ్రీకాళహస్తిలో సినిమాలు...

సాయిరాం	: లై
బలరాం	: గౌతమ్‌నందా
శ్రీనివాస	: ఫిదా
విజయలక్ష్మి	: నేనే రాజు నేనే మంత్రి
ఆర్.ఆర్	: డర్టీగేమ్
రామచంద్ర	: జయ జానకి నాయక

పార్టీ పటిష్ఠతకు సాంకేతిక పరిజ్ఞానం

బొజ్జల గోపాలకృష్ణారెడ్డి



కైజాల యాప్‌ను ప్రారంభిస్తున్న బొజ్జల

శ్రీకాళహస్తి: సమాచారం సత్వరమే అందరికీ చేరేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని టీడీపీ కార్యకర్తలు వినియోగించుకోవాలని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సూచించారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరులోని స్వగృహంలో శనివారం కైజాలా యాప్‌ను ఆయన కార్యకర్తలకు పరిచయం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరూ ఒకే కుటుంబసభ్యులుగా ఉండే విధంగా కైజాల యాప్‌ను రూపొందించారని చెప్పారు. ఇందులో చేరడం వల్ల టీడీపీ కార్యకర్తలందరికీ ఎప్పటికప్పుడు సమాచారం చేరుతుందని వివరించారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇలా వినియోగించుకోవడం ఎంతో అవసరమని కూడా బొజ్జల అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని సాంకేతికంగా అభివృద్ధి చేయడానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కార్యకర్తలు కూడా ఇందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మX చెంచయ్యనాయుడు, కౌన్సిలర్లు నివేదిత, ఉదయ్‌కుమార్, రవి, ప్రసాదనాయుడు, టీడీపీ నాయకులు దశరధాచారి, ఉమేష్, బాలిశెట్టి వర్మ, బుజ్జి, చక్రాల ఉష, రుషేంద్రమణి, కోటా చంద్రశేఖర్, ప్రతాప్, రామకృష్ణయాదవ్, సుబ్రహ్మణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు పట్టణ టీడీపీ కమిటీ అభినందన సభ

శ్రీకాళహస్తి: పట్టణంలోని ఎన్టీఆర్ భవX లో నూతనంగా ఎంపికైన పట్టణ టీడీపీ కమిటీ నాయకులకు ఆదివారం ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డిచే అభినందన సభ జరగనున్నట్లు టీడీపీ పట్టణ అధ్యక్షుడు, పురపాలక సంఘ వైస్‌చైర్మX పార్థసారథి తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10 గంటలకు జరిగే అభినందన సభకు తెలుగుదేశం ముఖ్యనాయకులు, శ్రీకాళహస్తి దేవస్థాన చైర్మX , కమిటీ సభ్యులు, టీడీపీ అనుబంధ సంస్థల నాయకులు, పాల సరఫరా సంఘం కలిసి, టీడీపీ కౌన్సిలర్లు, తెలుగు యువత, తెలుగు మహిళ, అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

దుర్గంధం వెదజల్లుతున్న మురుగు కాలువ

● పట్టించుకోని అధికారులు



మురుగు పేరుకుపోయిన కాలువ

బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని కాళంగికుడి కాలువ దుర్గంధంగా మారి కంపుకొడుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కనే కాలువ ఉపయోగంలో లేకపోవడంతో పక్కనే ఉన్న హోటల్, ఇతర దుకాణదారులు వ్యర్థాలు, కడుగు నీరు, ఇతర వస్తువులను కాలువలోకి వదలుతున్నారు. కాలువ నుండి మురుగు నీరు పోయే దారి లేక నిల్వ చేరిపోవడంతో పందులకు నిలయంగా మారిందని ప్రజలు తెలిపారు. కాలువ దక్షిణ ప్రాతంలో ఉన్న చిన్న వ్యాపారస్థులు కాలువలో నుండి వచ్చే దుర్వాసన తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పలుమార్లు దుకాణాదారులకు మురుగునీరు, వ్యర్థాలను కాలువలోకి వదలవద్దని తెలిపినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. కంపు తట్టుకోలేక కొంత మంది షాపులు కూడా తెరవడం లేదని చెప్పారు. మండల స్థాయి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోలేదన్నారు. జిల్లా అధికారులు స్పందించి కాలువలో ఉన్న మురుగును తొలగించి వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని పజలు కోరుతున్నారు.

అలరించిన కృష్ణాష్టమి వేడుకలు





గోపికలు, శ్రీకృష్ణ వేషధారణలో పిల్లలు, ఉట్టి కొడుతున్న విద్యార్థి

శ్రీకాళహస్తి: పట్టణంలోని జయరామరావువీధిలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో శనివారం జరిగిన కృష్ణాష్టమి వేడుకలు అలరించాయి. ఇందులో భాగంగా విద్యార్థులు, శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలు ధరించారు. శ్రీకృష్ణుని ప్రతిమకు పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టి రంగులు చల్లుకున్నారు. గోపికల నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, ఏజీఎం శ్రీనివాసులు, డీనX కాశీరావు, లోకేష్‌రెడ్డి, అంజయ్య, మాధవీలత, గౌరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు శ్రీకృష్ణమందిరంలో ..

పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమీపంలో ఉన్న శ్రీకృష్ణమందిరంలో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం నిర్వహిస్తున్నట్లు శ్రీకాళహస్తి నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు లోకేష్‌యాదవ్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కృష్ణాష్టమి వేడుకలకు పట్టణ, నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

16న బీడీ కార్మికుల జిల్లా సదస్సు

శ్రీకాళహస్తి: బీడీ కార్మికుల సమస్యపై ఈ నెల 16న వీకోటలో జిల్లా సదస్సు జరగనున్నట్లు బీడీ వర్కర్స్ యూనియనX శ్రీకాళహస్తి కార్యదర్శి మూర్తి తెలిపారు. పట్టణంలోని సంస్థ కార్యాలయంలో శనివారం సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు.

రోడ్డు మనదే.. బోర్డు పాతెయ్ !

రహదారులను ఆక్రమిస్తున్న వ్యాపారులు

పెద్దలకో రీతి పేదలకో నీతిగా అధికారులు



రోడ్డను ఆక్రమించి వస్తువులను పెట్టిన ఓ ఫర్నిచర్ షాపు

శ్రీకాళహస్తిఅర్బX : రద్దీ ప్రాంతాల్లో పలువురు వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ట్రాఫిక్ సమస్యలను సృష్టిస్తున్నారు. పెద్ద వ్యాపారులకో రీతి. తోపుడు బండ్లపై జీవనం సాగించే పేదలకో నీతి అన్న విధంగా అధికారుల తీరు ఉందని చిరు వ్యాపారులు వాపోతున్నారు. శ్రీకాళహస్తిలో సుమారు లక్ష మంది జనాభా ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సంఖ్య సగటున రోజుకు 30వేలు ఉంటుంది. దీంతోపాటు వచ్చిపోయే వారి సంఖ్య సుమారు 40వేల దాక ఉంటుంది. రోజురోజుకి వాహనాల సంఖ్య, జనాభా పెరుగుతూనే ఉంది. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రం కావడంతో నియంత్రణకు కట్టుదిట్టమైన నిబంధనలు విధించారు. ప్రదానంగా నాలుగు మాడ వీధుల్లో ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా విధించారు. ఈ వీధుల్లో ఎలాంటి తోపుడు బండ్లు, చిరువ్యాపారులకు ప్రవేశం లేకుండా నిషేధించారు. అంత వరకూ బాగానే ఉంది. ముఖ్యంగా మాడ వీధుల్లో సమస్యకు కారణమయ్యే వారిపై మాత్రం నామమాత్రంగా కూడా చర్యలు తీసుకోవడంలేదు. నాలుగు వీధుల్లో పెద్ద పెద్ద ఏజెన్సీలు, లాడ్జీలు, బట్టల దుకాణాలు, షోరూంలు, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్, భారీ పైపులు, సిమెంటు వ్యాపారులున్నారు. నిబంధనలతో తమకేం పని అన్నట్లు కొందరు వ్యాపారులు పురపాలక సంఘం రోడ్లపై హోర్డింగులు, బోర్డులు నాటేస్తున్నారు. ఇక మరికొందరు తమ సరుకులు జనానికి బాగా కనబడాలని రోడ్లపైనే పరచిపెడుతున్నారు. ఇక రద్దీ వేళ్లలో సరుకు రవాణా వాహనాలు, భారీ లారీలను సరాసరి దుకాణాల ముందుకు చేర్చుకుని దించుకుంటున్నారు. ఇలా సరుకులు దించుకునే సమయంలో ట్రాఫిక్ స్తంభించిపోయి జనం తలపట్టుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా ఏ అధికారులు పెద్ద వ్యాపారుల జోలికి మాత్రం పోరు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమణదారులపై తగు చర్యలు తీసుకుని ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.



వర్షానికి కూలిన ఇల్లు

నిమ్మనపల్లె: వర్ష ధాటికి మండలంలోని వెంగంవారిపల్లె పంచాయతీ వెర్రివారి పల్లెలో చెందిన నీలమ్మ, వెంకటరమణల ఇల్లు శనివారం కూలింది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి ఇంటికి నెమ్ముతగిలి కూలినట్లు బాధితురాలు తెలిపింది. నాలుగేళ్ల క్రితం ఇందిరమ్మ పథకం కింద ఇల్లు నిర్మించుకున్నామన్నారు. ప్లాస్టింగ్ చేయలేక ఇంట్లోనే వుంటూ, కూలిన ఇంట్లో సామగ్రి భద్రపరిచామని, ఇల్లు కూలిన సమయంలో అందరూ పనులకు వెళ్లడంతో ప్రమాదం తప్పిందన్నారు ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

ఆలయాలకు శ్రావణ శోభ

వైభవంగా పూజలు ● భక్తజనంతో కిక్కిరిసిన కోవెలలు



ప్రత్యేకాలంకరణలో తరిగొండలక్ష్మీనరసింహస్వామి

మదనపల్లె రూరల్: మండలంలోని బసినికొండపై ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శిఖరంపై వున్న ఆలయాన్ని పూలతో అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు మెట్లదారిగుండా పిల్లలు, వృద్ధులు 1300 మెట్లు ఎక్కికొండపైకి చేరుకున్నారు. బీటీ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ కార్యకర్తలు సేవలందించారు. మెట్లు ఎక్క లేని చిన్నారులకు, వృద్ధులకు సహాయం అందించారు. ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ రాజశేఖర్, పరందామయ్య, ఎన్‌సీసీ అధికారి రవీంద్రనాథరెడ్డి పాల్గొన్నారు.

పెద్దమండ్యం: శ్రావణం శనివారాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆంజనేయస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కలిచెర్లలోని ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కలిచెర్ల ప్రభాకరరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. పెద్దమండ్యం, ముసలికుంట, కోటకాడపల్లె, పాపేపల్లె, కొలిమికాడపల్లె, వెలిగల్లు గ్రామాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోట కాడపల్లెలో ఆంజనేయస్వామి ఆలయంలో రామకోటి, అన్నదాన కార్యక్రమాలు నాగూరి స్వచ్ఛంద సంస్థ నిర్వహించింది.





కలిచెర్లలోని ఆంజనేయస్వామి సేవలో మాజీ ఎమ్మెల్యే కలిచెర్ల - బసినికొండ ఎక్కుతున్న భక్తులు

తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో..

గుర్రంకొండ: తరిగొండలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామికి విశేష అభిషేకాలు, పూజలు చేశారు. పంచామృతాభిషేకం అర్చకులు కాంతాచార్యులు, గోపాల్‌భట్టార్ చేశారు. స్వామివారిని అధికంగా భక్తులు దర్శించుకున్నారు. కృష్ణ ప్రసాద్, అనీల్, గోకుల్‌పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పాద పూజ

నిమ్మనపల్లె: మండలంలోని వెంగంవారిపల్లె పంచాయతీ బాల నాయునిపల్లె సమీపంలో వున్న శ్రీవెంకటేశ్వరస్వామి పాదాలకు శ్రావణమాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో గ్రామస్థులు పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి పాదాలను ప్రత్యేకంగా అలంకరించి భక్తాదులకు తీర్థప్రసాదాలు, అన్నదానం ఏర్పాటు చేశారు. గ్రామస్థులు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రావణమాసంలో శ్రీవారి పాదాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు.

ఆటోలు కండిషన్‌ లో లేకపోతే చర్యలు

పెద్దతిప్పసముద్రం: కండిషన్‌ లో లేని ఆటోలు నడిపితే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. ములకలచెరువు వద్ద శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన నేపథ్యంలో మండలంలోని ఆటో డ్రైవర్లకు శనివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆటో డ్రైవర్లు విధిగా నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. లైసెన్సు తప్పనిసరిగా ఉండాలన్నారు.

విద్యుత్‌ సబ్ స్టేషన్లలో మరమ్మతులు

ములకలచెరువు: ములకలచెరువు, చౌడసముద్రం, బురకాయలకోటలోని విద్యుత్‌ సబ్ స్టేషన్లలో శనివారం మరమ్మతులు చేపట్టారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ అందించేందుకు మూడు సబ్‌స్టేషన్లలోని భారీ ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు, స్విచ్‌ల మార్పు, రీడర్లు సరిచేయడం వంటి పనులు చేపట్టారు. తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించినట్లు ట్రాన్స్‌కో ఏఈ రెడ్డికుమార్ తెలిపారు. దీంతో రెండు గంటలకు పైగా విద్యుత్‌ సరఫరాకు అంతరాయం కలిగింది.

తంబళ్లపల్లె మాజీ సర్పంచ్‌ కృష్ణారెడ్డి మృతి



తంబళ్లపల్లె: తంబళ్లపల్లె మాజీ సర్పంచ్‌ ముత్ర కృష్ణారెడ్డి(85) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. 15 ఏళ్ల పాటు ఆయన సర్పంచ్‌గా పనిచేశారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ, టీఎన్‌ ప్రమీలమ్మ పలువురు ప్రముఖులు ఆయన మృతదేహాన్ని సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

పారిశుధ్య పనుల పరిశీలన

బి.కొత్తకోట: బండారువారిపల్లె, శీలంవారిపల్లె పంచాయతీలలో జరుగుతున్న పారిశుధ్య పనులు డీఎల్‌పీవో లక్ష్మీ శనివారం పరిశీలించారు. సర్పంచ్‌ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి షర్ఫుద్దీన్‌ పాల్గొన్నారు.



ఉట్టి సంబరం

విశ్వంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కురబలకోట: మండలంలోని అంగళ్లు సమీపంలోని విశ్వం పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల గోపికా కృష్ణ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ డేవిడ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంతో విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మస్థైర్యం పెంపొందించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లపై కేసు నమోదు

ములకలచెరువు: మండలంలోని నల్లగుట్ట సమీపంలో రెండు ఆటోలు ఢీకొని ఇంటర్ విద్యార్థిని గౌతమి, రైతు మల్లప్ప మృతికి కారణమైన ఇద్దరు డ్రైవర్లపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ ఈశ్వరయ్య తెలిపారు. లగేజీ ఆటో డ్రైవర్ మారెప్ప మద్యం సేవించి వున్నాడని, ప్యాసింజర్ ఆటో డ్రైవర్ అనిల్ మైనర్ రని విచారణలో తేలిందన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం పూర్తి నల్లగుట్ట సమీపంలో శుక్రవారం రెండు సాయంత్రం రెండు ఆటోలు ఢీకొన్న ప్రమాదంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన గౌతమి, రైతు మల్లప్ప(38) దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. వీరి మృతదేహాలకు శనివారం మృతదేహాలను స్వగ్రామాలకు తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. అడవినాయునిచెరువుపల్లెలోని మేనమామ నగేష్ ఇంటికి వచ్చిన గౌతమి, ఇలా ప్రమాదానికి గురికావడంతో ఆ గ్రామం విషాద ఛాయలు అలుముకున్నాయి.

భక్తిశ్రద్ధలతో వరుణయాగం

తంబళ్లపల్లె: గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ మండలంలోని కోసువారిపల్లె పంచాయతీ దేవరబురుజు దేవరకొండపై గ్రామస్థులు వరుణయాగం నిర్వహించారు. ప్రతి ఏడాది లాగే ఈఏడాది కూడా వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దఎత్తున అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు వెంకటరెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న గ్రామస్థులు

బెల్టు షాపులపై సమాచారం ఇవ్వండి



గ్రామస్థులు, ఎక్సైజ్ పోలీసుల ర్యాలీ

ములకలచెరువు: గ్రామాల్లో ఎవరైనా బెల్టుషాపులు నిర్వహిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ సీఐ భార్గవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కాలువపల్లెలో శనివారం బెల్టుషాపుల నియంత్రణపై గ్రామస్థులతో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్‌ఐ కరీముల్లా, సిబ్బంది శ్రీనివాసులు, లోకనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే శంకర్

● రూ.5లక్షలతో కమ్మగోవిందపల్లెకు రోడ్డు నిర్మాణం



చురుగ్గా సాగుతున్న రోడ్డు పనులు

కురబలకోట: తంబళ్లపల్లె ఎమ్మెల్యే శంకర్ ఇచ్చిన మాటను నిలుపుకున్నారు. ఇటీవల మండలంలోని మట్లివారిపల్లె పంచాయతీ ఎర్రమద్దివారిపల్లెలో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా కమ్మగోవిందపల్లెకు రోడ్డు వేయాలని టీడీపీ నాయకులు రుద్ర బాలకృష్ణ, చామంతిరెడ్డెప్ప, రెడ్డెప్పరెడ్డి తదితరులు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఎర్రమద్దివారిపల్లె నుంచి కమ్మగోవిందపల్లెకు రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ మేరకు రూ. ఐదు లక్షలతో నిర్మాణం చేపట్టారు.

క్రికెట్ టోర్నీ విజేత కురబలకోట జట్టు



విజేత జట్టుకు బహుమతి ప్రదానంచేస్తున్న రూరల్ సీఐ మురళి

కురబలకోట: మదనపల్లె రూరల్ సర్కిల్ పరిధిలోని సీపీవో జట్లకు జరిగిన క్రికెట్ పోటీల్లో కురబలకోట జట్టు విజేతగా నిలిచింది. శనివారం మండలంలోని కురబలకోట, బి.కొత్తకోట, నిమ్మనపల్లె, మదనపల్లె రూరల్ పోలీస్‌స్టేషన్‌ పరిధిలోని సీపీవోలు క్రికెట్ టోర్నిలో పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచి కురబలకోట సీపీవో జట్టు విజేతగా నిలిచింది. విజేతకు మదనపల్లె రూరల్ సీఐ మురళీ బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా విజేత జట్టును ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, తదితరులు అభినంధించారు.

అర్హులందరికీ పక్కా గృహాలు

బికొత్తకోట: అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా గృహాలు మంజూరు చేయడం జరుగుతోందని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని గుమ్మసముద్రం పంచాయతీలో టీడీపీ గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసాధికారిక సర్వేలో పారదర్శకంగా అర్హుల జాబితా సిద్ధమవుతోందన్నారు. బుచ్చిరెడ్డిగారిపల్లెకు తారురోడ్డు బస్సు షెల్టర్‌ను మంజూరు చేయాలని గ్రామ కమిటీలో తీర్మానించారు. ఈకార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, బండి రమణ, జల్లా రామప్ప, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు బారికేడ్లు

నగరి: చెన్నై-తిరుపతి జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు పలు చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు నగరి సీఐ మల్లికార్జునగుప్త తెలిపారు. శనివారం ఓంశక్తి ఆలయం వద్ద, బైపాస్ రోడ్డులోని గణపతి రంగ కల్యాణమండపం వద్ద, కీళపట్టులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు. వాహనదారులు ఈ విషయాన్ని గమనించి నిదానంగా ప్రయాణించాలని కోరారు.



విద్యుదాఘాతంతో గేదె మృతి



సత్యవేడు: పంచాయతీ మోటారు విద్యుత్ తీగలు తగిలి ఓ గేదె మృతి చెందింది. మండల పరిధిలోని మంజులమ్మకు చెందిన గేదె శుక్రవారం మేతకు వెళ్లింది. రాత్రి ఇంటికి వెళ్లే సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. విద్యుత్ స్తంభం లేకుండా తీగలు నేలపైనే ఉండడంతో ఈ ప్రమాదం జరిగినట్టు తెలిసింది. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.30 వేలు ఉంటుందని మంజులమ్మ తెలిపారు.

జేబీఆర్‌లో సంగమం 2కే17

పిచ్చాటూరు: పిచ్చాటూరు పట్టణంలోని జేబీఆర్ విద్యాసంస్థల్లో శనివారం సంగమం 2కే17ను ఎంపీపీ అజయ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆటల పోటీలు, చిత్రలేఖనంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని ఉట్లోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో నిండ్ర ఎస్ఐ నరేంద్ర, జేబీఆర్ విద్యాసంస్థ ఛైర్మన్ మునిరత్నం, పీఏవో గోపి పాల్గొన్నారు.

రైలులో వదిలేసిన నగదు బ్యాగు అప్పగింత

పుత్తూరు: రైలులో మరచిపోయిన నగదు బ్యాగును రైల్వే పోలీసులు ప్రయాణికులకు అప్పగించారు. వివరాలు ఇలా.. చెన్నైకి చెందిన మహేష్, సుహాసిని దంపతులు తమ బిడ్డకు తలనీలాలు సమర్పించడానికి గరుడాద్రి ఎక్స్‌ప్రెస్ ఎస్-4 బోగీలో తిరుత్తణికి బయలు దేరారు. రైలు దిగే సమయంలో తమ బ్యాగును వదిలేశారు. గమనించేలోగా రైలు బయలు దేరింది. వెంటనే వారు తిరుత్తణి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు పుత్తూరు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. అదే రైలులో ప్రయాణిస్తున్న పుత్తూరు రైల్వే సీఐ రవీంద్రనాథ్‌కు పుత్తూరు పోలీసులు విషయాన్ని చేరవేశారు. ఆయన ఎస్-4 బోగికి వెళ్లి బ్యాగును స్వాధీనం చేసుకుని పుత్తూరు రైల్వేస్టేషన్ లో అప్పగించారు. అనంతరం మహేష్‌కు ఫోన్ చేసి పుత్తూరుకు రప్పించి బ్యాగులో ఉన్న రూ.33 వేల నగదు, మొబైల్‌ను అప్పగించారు. కార్యక్రమంలో రైల్వే కానిస్టేబుల్ ప్రభాకర్ రాజు, స్టేషన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



బ్యాగును అందజేస్తున్న రైల్వే పోలీసులు

నేడు వసంతహరికుమార్ ఉత్తరక్రియలు

పుత్తూరు: మండలంలోని కైలాసపురంలో ఆదివారం పరమేశ్వరమంగళం సింగిల్‌విండో అధ్యక్షుడు హరివసంతహరికుమార్ ఉత్తర క్రియలు నిర్వహిస్తున్నట్లు ఆయన సోదరుడు వసంత తరుణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 8.30 గంటలకు దీపారాధన, 9 గంటలకు హరికథ, మధ్యాహ్నం భోజన కార్యక్రమాలుంటాయని తెలిపారు. టీడీపీ ఆవిర్భావ సమయంలో రాజకీయప్రవేశం చేసిన వసంతహరి నాయుడు అంచెలంచెలుగా ఎదిగి పరమేశ్వరమంగళం సింగిల్‌విండో అధ్యక్షుడిగా పలు సేవలందించిన విషయం తెలిసిందే.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

టీడీపీ మండల అధ్యక్షుడు నాగరాజారెడ్డి



నాగరాజారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

వెదురుకుప్పం: తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెదురు కుప్పం మండల టీడీపీ అధ్యక్షుడు ఎస్.నాగరాజారెడ్డి అన్నారు. శనివారం వెదురుకుప్పంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వర్గ విభేదాలు లేకుండా అందరినీ కలుపుకు పోతానని చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పేదలందరికీ అందేలా చూస్తానన్నారు. తనకు పదవి రావడానికి కృషి చేసిన ప్రతి ఒకరికీ కృతజ్ఞతలు చెప్పారు. అంతకు ముందు మండల అధ్యక్షుడిగా నియామకమైన నాగరాజారెడ్డిని, ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశులును నాయకులు పుజమాలతో సన్మానించారు. సర్పంచ్ సి.రమేష్, ఉప సర్పంచ్ పి.వెంకటేష్, పార్టీ మాజీ అధ్యక్షులు పి.జగన్నాథరెడ్డి, మాజీ ఎంపీపీ చంగల్‌రెడ్డి, రవి, బి.ఈశ్వరరెడ్డి, గంగయ్య, దేవరాజులు, పి.పురుషోత్తం, బి.రిపుంజయ, బి.చాణిక్య ప్రతాప్, నక్కా వర్మ, బి.ఆనందరెడ్డి, ఎన్. భాస్కర్, ఎం.రామయ్య, సి.జగన్నాథయాదవ్, తులసీరాం యాదవ్, నరసింహయాదవ్, బాబురెడ్డి, వెంకట్రామనాయుడు, శ్రీరాములు నాయుడు, పి.లోకేశ్వరరెడ్డి, బాలయ్య, బుజ్జి తదితరులు సన్మానిం చిన వారిలో ఉన్నారు.



బాలాజీ నాయుడు

నల్లవెంగనపల్లె కమిటీ అధ్యక్షుడిగా...

ఈ సందర్భంగా నల్లవెంగనపల్లె కమిటీ అధ్యక్షుడిగా ఇ.బాలాజీనాయుడిని నియమిస్తూ మండల టీడీపీ అధ్యక్షుడు నాగరాజారెడ్డి నియామకపత్రాలు అందించారు.

స్థానిక ఫ్యాక్టరీల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

మండల టీడీపీ సమావేశంలో తీర్మానం

విజయపురం: మండలంలోని చిన్న జంబాడ వద్ద నెలకొల్పుతున్న సెల్‌ఫోన్ ప్యాకింగ్ ఫ్యాక్టరీలో స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించాలని మండల టీడీపీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. శనివారం మండల కేంద్రం విజయపురంలో టీడీపీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు సమస్యలపై చర్చించారు. మండలంలో ఇసుక కొరత వలన రోడ్లు, కల్వర్టులు, గృహ నిర్మాణ పనులు స్తంభించాయని, మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపు సమస్యలను పరిష్కరించడానికి అధికారులతో చర్చించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దశరథరాజు, కార్యదర్శి నాగభూషణంయాదవ్, సింగిల్ విండో అధ్యక్షుడు నారపరాజు, విజయపురం పీహెచ్‌సీ అభి వృద్ధి కమిటీ అధ్యక్షుడు శివలింగం, కోఆప్షన్ సభ్యుడు ఏకుమల్లె, నాయకులు బాలసుబ్రహ్మణ్యంరాజు, వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెల్లెతమ్మ ఆలయానికి దాతల విరాళాలు

నిండ్ర: మండలంలోని కీళంబాకం సమీపంలో వెలసి ఉన్న చెల్లెతమ్మ ఆలయ అభివృద్ధికి తిప్పాపురం గ్రామానికి చెందిన పలువురు విరాళాలు అందించారు. తిప్పాపురానికి చెందిన కుమారరాజు రూ.27 వేల మైక్‌సెట్, శ్రీరాములు రాజు భార్య శ్యామలమ్మ రూ.10 వేల బంగారు నగలను అమ్మవారికి వితరణగా అందించారు. ఈ విరాళాలను నిండ్ర ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షుడు వెంకటేశులు నాయుడు చేతుల మీదుగా అందించారు.

ఘనంగా గరుడవాహన సేవ

నారాయణవనం: ద్రౌపదీదేవి సమేత ధర్మరాజులు స్వామివారి వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి ఉత్సవమూర్తులు గరుడ వాహనంపై ఊరేగారు. ఉదయం ఆలయంలో స్వామివార్లను అభిషేకించారు. మధ్యాహ్నం అమ్మవారిని విశేషంగా అలంకరించి గ్రామంలో ఊరేగించారు. రాత్రి ఉత్సవమూర్తులను ప్రత్యేక అలంకరణ చేసి గరుడ వాహనంపై అధిష్ఠింపచేసి నారాయణవనం పురవీధుల్లో ఊరేగించారు. నేడు ఉదయం అగ్నిగుండ ప్రవేశం జరగనుందన్నారు. అనంతరం సింహవాహన సేవ జరగనుంది. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సొరకాయలురెడ్డి, ఆలయ ట్రస్టు బోర్డు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ విద్యార్థులకు యూనిఫాం వితరణ

విజయపురం: మండలంలోని అగరం అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు తెలుగు యువత జిల్లా కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో యూనిఫాం పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేటా విద్యార్థులకు పుస్తకాలు, పలకలు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బేబి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణారెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్త భారతి పాల్గొన్నారు.

టీడీపీ మండల కన్వీనర్‌గా గిరిబాబు

నారాయణవనం: నారాయణవనం మండలం టీడీపీ కన్వీనర్‌గా పి.భాస్కర్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్య క్షుడు నానిని కలసి పూలమాల, శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కుమార్, శేఖర్, పొన్నుస్వామి, టైలర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

నాగలాపురం: మండల పరిధిలోని అచ్చంనాయుడు కండ్రిగ వద్ద శుక్రవారం అర్ధరాత్రి 1 గంట ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. గుర్తు తెలియని మృతదేహం అచ్చంనాయుడు కండ్రిగ రేణుకమ్మ నగర్ వద్ద పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ మునిస్వామి సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. మృతదేహం వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదు. మృతుడి వయసు సుమారు 38 సంవత్సరాల వయస్సు ఉంటుందని, నలుపురంగు చొక్కా, ముదురు గోధుమరంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని సత్యవేడు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

నేడు అగ్నిగుండ ప్రవేశం



నగరి: నగరి మున్సిపాలిటీ చింతలపట్టెడలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరునాళ్లలో భాగంగా ఈనెల 13న అగ్నిగుండ ప్రవేశం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అగ్నిగుండాన్ని పురస్కరించుకుని శనివారం చింతలపట్టెడలో అలుగు ఊరేగింపు నిర్వహించారు.

విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి చూపండి

నగరి: ప్రతి ఒక్కరు విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని వాటి వల్ల భవిష్యత్ లో ఎంతో ఉపయోగం ఉంటుందని నగరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రనాయుడు తెలిపారు. శనివారం డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల చిత్తూరు, కడప జిల్లాలోని పొద్దుటూరులో జరిగిన క్రీడా పోటీల్లో నగరి డిగ్రీ కళాశాలకు సంబంధించి మొత్తం 14 మంది విద్యార్థులు విజేతలుగా నిలవడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అరుణకుమార్, పీడీ రమేష్‌బాబు, మనోహర్, భాస్కరరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'హిమజ'లో కృష్ణాష్టమి వేడుకలు

పుత్తూరు: పుత్తూరు పట్టణంలోని హిమజ ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా కళాశాలల ఛైర్మన్ సురేంద్రరాజు, కరస్పాండెంట్ నిషిధరాజు పాల్గొన్నారు. అనంతరం కృష్ణాష్టమి ప్రాముఖ్యతను వివరించారు. ఉట్లోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పర్యవేక్షకులు, మేనేజర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


ఏఐఎస్ఎఫ్ జెండా ఎగురవేస్తున్న కృష్ణప్ప

ఐఎస్ఎఫ్ అలుపెరుగని పోరాటం

మదనపల్లె రూరల్: విద్యారంగ సమ స్యలపై ఏఐఎస్ఎఫ్ అలుపెరుగని పోరాటం చేస్తోందని ఏఐఎస్ఎఫ్ పూర్వనాయకుడు టి.కృష్ణప్ప అన్నారు. స్థానిక బీసీ కాలేజీ హాస్టల్ వద్ద శనివారం ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. 1936లో ఆవిర్భవించిన ఏఐఎస్ఎఫ్ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొందని కృష్ణప్ప చెప్పారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సాంబశివ, నాయకులు పవన్ కుమార్, సుబ్బరాయుడు, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆదరించాలి


దివ్యాంగులు, పాఠశాల సిబ్బంది ర్యాలీ

మదనపల్లె అర్బన్: దివ్యాంగులను ఆదరించాలని వెలుగు ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ లీలాకుమారి సూచించారు. స్థానిక అమ్మచెరువుమిట్టలోని వెలుగు పాఠశాల సిబ్బంది దివ్యాంగులతో కలసి పట్టణంలో ర్యాలీ శనివారం నిర్వహించారు. మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ అనే నేషనల్ ట్రస్ట్ ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించామని లీలాకుమారి తెలిపారు. దివ్యాంగులకు విద్య, ఉద్యోగం, ఉపాధి కల్పించాలన్నారు.

20 మందిపై దాడి, హత్యాయత్నం కేసు

మదనపల్లె అర్బన్: బీరు బాటిళ్లతో పరస్పర దాడులకు పాల్పడిన సంఘటనలో 20 మందిపై దాడి, హత్యా యత్నం కేసులు నమోదు చేసినట్లు వన్ టౌన్ పోలీసులు తెలిపారు. పట్టణంలోని రెండు వర్గాలకు చెందిన యువకులు పాతకక్షల కారణంగా శుక్రవారం రాత్రి స్థానిక రెడ్డీస్ కాలనీ సమీపంలోని ఓ మైదానంలో మద్యం మత్తులో బీరు బాటిళ్లతో పరస్పర దాడులు చేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో ఇరువర్గాలకు చెందిన ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

11మంది జూదరుల అరెస్టు
రూ.27వేలు స్వాధీనం

మదనపల్లె అర్బన్: స్థానిక సొసైటీ కాలనీలోని శనివారం దాడి చేసి 11 మంది జూదరులను అరెస్టు చేసి, రూ.27 వేలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని వన్ టౌన్ సీఐ నిరంజన్ కుమార్ తెలిపారు. వారిని స్థానిక కోర్టులో హాజరుపరిచామన్నారు. దాడుల్లో ఎస్ఐలు దస్తగిరి, సుకుమార్ పాల్గొన్నారన్నారు.

చేనేతపై జీఎస్‌టీ సమంజసం కాదు

మదనపల్లె రూరల్: చేనేతపై జీఎస్‌టీ వేయడం సరికాదన్ని భారత్ సామాజిక చేనేత కార్మిక సంస్థ అధ్యక్షుడు సురేంద్రరెడ్డి అన్నారు. నీరుగట్టువారిపల్లెలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడేళ్ల నుంచి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న చేనేత రంగం, జీఎస్‌టీతో పూర్తిగా దెబ్బతింటోందన్నారు. రుణాల మాఫీ, కొత్త రుణాలు, ఇళ్లు మంజూరు కావడం లేదన్నారు. సబ్సిడీపై సిల్క్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటరమణ, మస్తాన్ వలి, జనార్దనరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

సినిమా గైడ్
మదనపల్లె

ఏఎస్ఆర్	:	లై
ఎంఎస్ఆర్	:	జయ జానకి నాయక
సిద్ధార్థ	:	నక్షత్రం
మినీసిద్ధార్థ	:	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	:	నిన్ను కోరి
సాయిచిత్ర	:	నేనే రాజు నేనే మంత్రి
రవి	:	జయ జానకి నాయక
సునిల్	:	ఫిదా

తంబళ్లపల్లె: విజయ టాకీస్: లై

నేత్రపర్వంగా కృష్ణాష్టమి వేడుకలు


ఉట్టికొడుతున్న చిన్నారులు

మదనపల్లె రూరల్: స్థానిక శ్రీచైతన్య స్కూల్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు శనివారం నేత్రపర్వంగా నిర్వహించారు. కృష్ణ వేషధారణలో చిన్నారులు ఉట్టికొడుతూ అందరిని మురిపించారు. పౌరాణిక నాటకం ప్రదర్శించి శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఖాదర్‌వలి మాట్లాడుతూ ఇటువంటి వేడుకలు విద్యార్థులకు మనోవికాసాన్ని కలిగిస్తాయన్నారు. కార్యక్రమంలో ఏజీఎం శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

చైనా వస్తువులను బహిష్కరిద్దాం


విద్యార్థుల నృత్య ప్రదర్శన

మదనపల్లెటౌన్: క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు చైనా వస్తువులను బహిష్కరిద్దామని రాష్ట్ర బీజేవైఎం కార్యదర్శి బండి ఆనంద్ పిలుపు నిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమం 75 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా బీజేవైఎం శనివారం విద్యార్థులు, బీజేవైఎం నాయకులు ప్రదర్శన నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి క్విట్ ఇండియా ఉద్యమ వీరులకు నివాళులర్పించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

బి.కొత్తపేటలో ర్యాలీ

బి.కొత్తకోట: చైనా వస్తువులు బహిష్కరించాలని కోరుతూ స్వదేశీ జాగరన్ మంచు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మదనపల్లె తాలూక కార్యదర్శి భానుప్రకాష్, మండల కార్యదర్శి రంగారెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు, సకలా ప్రభాకర్, కొండారెడ్డి, నవీన్ సాయి చంద్, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థుల ర్యాలీ

రికార్డులు సక్రమంగా లేని 70 ఆటోలు సీజ్



ములకలచెరువు: రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు లేని 70 ఆటోలను శనివారం సీజ్ చేశామని సీఐ రుషికేశవ తెలిపారు. మద్యం సేవించి ఆటోలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక క్రీడా మైదానంలో ఆటో డ్రైవర్లకు ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఐ ఈశ్వరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్‌ను అభివృద్ధి చేయాలి
సీఐటీయూ నేత శ్రీనివాసులు



మదనపల్లె టౌన్: స్థానిక వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిపై పాలకవర్గం నిర్లక్ష్యం వహిస్తోందని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు ఆరోపించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన శనివారం మాట్లాడారు. రైతులు, హామాలీలకు విశ్రాంతి భవనం నిర్మించాలని, పారిశుధ్యం మెరుగు పరచాలన్నారు. తక్షణం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో ప్రబలుతున్న విషజ్వరాలు
ప్రజా సంఘాల ధర్నా

మదనపల్లె టౌన్: అధికారుల నిర్లక్ష్యంతో విషజ్వరాలు ప్రబలుతున్నాయని మాజీ సైనికుల సంక్షేమం సంఘం డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు ఆరోపించారు. అధికారుల తీరును తప్పు బడుతూ మున్సిపల్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల నాయకులు శనివారం ధర్నా చేశారు. పట్టణంలో పారిశుధ్యం లోపించడంతో విషజ్వరాలు ప్రబలుతున్నాయని శ్రీనివాసుల నాయుడు అన్నారు. ఓ ప్రైవేటు ఆసుపత్రిలో 20 మంది వరకు డెంగ్యూ బారినపడి చికిత్సలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇంకా విషమించకముందే అధికారులు స్పందించి పట్టణంలో పారిశుద్ధ్య పనులు మెరుగుపరచాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో తిరుపతిరావు, గుత్తా మోహన్, మల్లికార్జున పాల్గొన్నారు.

ఉత్తరక్రియలు



కీ॥శే॥ వసంత హరికుమార్ నాయుడు

ల్యాండ్ లార్డ్, సింగిల్ విండో అధ్యక్షులు, పరమేశ్వర మంగళం, పుత్తూరు మండలం
వైస్ చైర్మెన్, హస్వితా గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, హైదరాబాద్

మా అందరి మనసులలో మీ జ్ఞాపకాలే... మా గుండెల నిండా మీ తీపి గుర్తులే...
మా కంటి నిండా మీ మమతల మాలికలే...ఆదరణ,అనుబంధాలకు మారుపేరైన మా ఇంటి వెలుగు
శ్రీ వసంత హరికుమార్ నాయుడు గారు 31-07-2017వ తేది సోమవారం స్వర్గస్తులైనారు.
తదుపరి వీరి ఉత్తరక్రియలు 13-08-2017వ తేది ఆదివారం ఉదయం 10గంటలకు
చిత్తూరు జిల్లా పుత్తూరు మండలంలోని కైలాసపురం మా స్వగృహం నందు ఉత్తరక్రియలు జరుగునని
తెలియజేయడమైనది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.....

అల్పాహారం : ఉదయం 8.30 ని॥ల నుండి
హరికథా కాలక్షేపం : 9.00గంటల నుండి

దీపారాధన : ఉదయం 8.30 ని॥ల నుండి
భోజనం : 12.30 గంటల నుండి

అన్న :
వసంత తరుణ్ కుమార్
చైర్మెన్, హస్వితా గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్,
హైదరాబాద్

కుమారులు :
వసంత మోహనక్రిష్ణ, 2nd MBBS
వసంత మురళీక్రిష్ణ, 1st B.tech

మరియు కుటుంబసభ్యులు

శాస్త్రోక్తంగా ధ్వజారోహణం

సోమల: స్థానిక బంగారు తిరుత్తణికొండపై ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాల్లో భాగంగా శనివారం ధ్వజారోహణ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని మూలవర్లకు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవమూర్తిని పుష్పపల్లకిలో అలంకరించి పురవీధుల్లో బాణసంచా వేడుకలతో ఊరేగించారు. భక్తులు మంగళహారతులతో స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రఘుపతి, పద్మావతమ్మ, మురళి, ఉభయదారులు పాల్గొన్నారు.

15న శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

పుంగనూరు రూరల్: ఈ నెల 15న పుంగనూరులో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు యాదవసంఘ నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మంగళం కాలనీ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణదేవాలయం నుంచి పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. 14న స్వామి వారికి అభిషేకం, అర్చనలు, గోపూజ, రథం ఊరేగింపు, కోలాటలు, చెక్కభజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యప్రదర్శనలు, ఉట్లుకొట్టుట, అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని యాదవ కులస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

14, 15తేదీల్లో ఆడికృత్తిక ఉత్సవాలు

చౌడేపల్లె: స్థానిక బజారువీధిలో వెలసిన షణ్ముగ సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఈనెల 14, 15 తేదీల్లో ఆడికృత్తిక వేడుకలు వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 14న భరణి కావళ్ల, కల్యాణోత్సవం, 15న కృత్తిక కావళ్ల చెల్లించనున్నారు. భక్తులకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు.

ఘనంగా శ్రావణ శనివార పూజలు



ప్రత్యేకాలంకరణలో కల్యాణ వెంకటరమణస్వామి

పుంగనూరు రూరల్: శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా పట్టణంలోని కల్యాణ వెంకటరమణ స్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పట్టణ వాసులే కాకుండా సమీప గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. టీటీడీ కంకణాలు భక్తులకు అందజేశారు. కార్యక్రమాల్లో ఆలయ ఛైర్మన్ కేశవమూర్తి, ఈవో ఏకాంబరం ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అలాగే పుంగమ్మ చెరువు మొరవరాళ్ళ, దండుపాళ్యం రోడ్డులో వెలసిన శనేశ్వరస్వామి ఆలయం, మారెమ్మ, భోగనంజుండేశ్వరస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

నేడు న్యాయవిజ్ఞాన సదస్సు



మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధులు

పుంగనూరు: పాపులర్ ఫ్రంట్ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పుంగనూరులో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు సంస్థ డివిజన్ అధ్యక్షుడు యూసుఫ్ తెలిపారు. శనివారం సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఆదివారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర హైకోర్టు న్యాయవాది అబీద్ హుస్సేన్, కర్ణాటక హైకోర్టు న్యాయవాది మహ్మద్ తాహీర్, పుంగనూరు న్యాయవాదులు పాల్గొంటారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా పుండీశ్వరుడికి క్షీరాభిషేకం





ప్రత్యేకాలంకరణలో స్వామివారు, క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు

రామసముద్రం: మండలంలోని మూగావాడిలో ఉన్న ప్రసన్న పార్వతీ సమేత పుండీశ్వరస్వామికి శనివారం ఉదయం నుంచి వేదపండితులు 24 గంటల పాటు క్షీరాభిషేకం నిర్వహించారు. శ్రావణమాస శనివారం సందర్భంగా ఆలయంలో క్షీరాభిషేకం, గణపతిపూజ, స్వస్తి వాచనం, గంగపూజ, గోపూజ, ద్వాదశి పార్థివ లింగపూజ, నిరంతర పాలాభిషేకం, రుద్రాభిషేకం, నవగ్రహ, రుద్రహోమాలు, శివకోటి, స్వామి వారి కల్యాణం, ఊరేగింపు, అన్నదాన కార్యక్రమాలు వైభవంగా జరిపారు. వేదపండితులు చంద్రమౌళిదీక్షితులు, స్థానికం షణ్ముగదీక్షితులు, నిర్మల్‌బాబు తదితరులు కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, దాతలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయాన్ని ప్రత్యేకంగా పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

సోమల: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్రీనివాసులు సూచించారు. శనివారం అడుసుపల్లె ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీరాములు మాట్లాడుతూ వాతావరణ కాలుష్య నివారణకు చెట్లు ఎంతో ఉపయోగపడుతాయని వాటిని రక్షించుకునే బాధ్యత ప్రతి వ్యక్తికి ఉందన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌బీవోలు రామకృష్ణ, జబీవుల్లా, నాగరాజ, సుమిత్ర, వాల్మీకిసంఘ మండలాధ్యక్షుడు నరసింహులు, సుబ్రహ్మణ్యం, రైతులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న అటవీశాఖసిబ్బంది

పరిసరాల శుభ్రతతో అంటు వ్యాధుల నివారణ



వెంకటరమణస్వామి ఆవరణ శుభ్రం చేస్తున్న కార్మికులు

పుంగనూరు: పట్టణ పరిసరాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకొని అంటువ్యాధులకు దూరంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ కెవెల్.వర్మ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కల్యాణ వెంకటరమణస్వామి ఆలయ ఆవరణను మున్సిపల్ కార్మికులు శుభ్రం చేశారు. అలాగే ఆలయ ఎదురుగా ఉన్న కోనేరును శుభ్రం చేశారు. అలాగే పట్టణంలో రోడ్లపై పశువులను కట్టి అపరిశుభ్రంగా చేస్తున్న ప్రాంతాల్లో పశువులు రోడ్లపై కట్టకుండా రాళ్లు తొలగించారు. స్థానిక పెద్దరామ స్వామివీధి, కుమ్మరవీధి, చింతలవీధి ప్రాంతాల్లో ఆవులను రోడ్లపై కట్టినవారికి అపరాధరుసుం విధించారు. ఇకపై మళ్లీ రోడ్లపై ఆవులను కడితే గోశాలకు తరలిస్తామన్నారు. కార్యక్రమంలో శానిటరీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన మోరుకొండ



రామసముద్రం: మండల పరిధి దిన్నెపల్లె వద్ద ఉన్న మోరుకొండలోని గవితిమ్మరాయస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాస మూడో శనివారం సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు కులశేఖర్‌భట్టర్ స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. స్థానికులే కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

వైభవంగా గంగమ్మ విగ్రహప్రతిష్ఠ



పుంగనూరు రూరల్: మండలంలోని ఈడిగపల్లె సమీపంలో కట్టమీద గంగమ్మ విగ్రహాన్ని శనివారం ప్రతిష్ఠించారు. నూతనంగా నిర్మించిన అమ్మవారి ఆలయంలో గత రెండు రోజులుగా వేదపండితులు వివిధ హోమాలు నిర్వహించి ప్రాణప్రతిష్ఠ చేశారు. స్థానికులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తులకు దాతలు ఉమా మహేశ్వర్, వినోద్‌కుమార్, రాధాకృష్ణ, సహదేవరెడ్డి, ప్రసాద్‌రెడ్డి అన్నదానం చేశారు.

వినాయక ప్రతిమల ఏర్పాటుకు అనుమతి పొందాలి

పుంగనూరు: వినాయక చవితి సందర్భంగా పట్టణంలో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవడానికి పోలీసుల అనుమతి పొందాలని సీఐ చంద్రశేఖర్ సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ వినాయక ప్రతిమల ఏర్పాటుకు ఈనెల 15లోపు అనుమతి పొందాలన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేయడానికి కమిటీ వేయడం జరుగుతుందని, కమిటీ నిర్ణయం మేరకు ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

పుంగనూరు: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఆటోడ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆటో వెనకవైపు డోర్‌కు వెల్డింగ్ చేయాలని, డ్రైవర్ కుడివైపు పూర్తిగా మూత వేయాలని ఆదేశించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చొపెట్టుకుంటూ జరిమానా తప్పదన్నారు. వాహనాలకు సంబంధించిన రికార్డులతో పాటు లైసెన్స్ తప్పక ఉండాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు



కృష్ణ, గోపికల వేషధారణలో విద్యార్థులు

పుంగనూరు: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని పుంగనూరు చైతన్య టెక్నో పాఠశాలలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణలతో నృత్యాలు, పాటలు, నాటికలు చూపరులను అబ్బురపరిచాయి. అనంతరం పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ దేవరాజ్, ఏవో చాన్‌బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని కాపాడుదాం

పుంగనూరు రూరల్: మతోన్మాద శక్తుల కబంధ హస్తాల నుంచి దేశాన్ని కాపాడటానికి శాంతిని కోరే భారత పౌరులు ముందుకురావాలని సోషియల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా పట్టణ కన్వీనర్ జమీర్‌లాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హుస్సేన్‌బాషా పిలుపునిచ్చారు. శనివారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోసంరక్షణ పేరిట దళితులు, ముస్లిం మైనారిటీలపై దాడులు చేయడం దారుణమన్నారు. మతోన్మాద హంతక సమూహాలకు వ్యతిరేకంగా పోరాడడానికి ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. న్యాయవాది జహర్‌బాషా మాట్లాడుతూ ఎస్డీపీఐ జాతీయ ఉద్యమంలో భాగంగా ఈనెల 1 నుంచి 25వ తేదీ వరకు సమావేశాలు నిర్వహిస్తున్న తెలిపారు. కార్యక్రమంలో అతిక్‌బాషా, హఫీజ్, ఆసీఫ్, దళిత నేతలు రమణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	పిదా
తాజ్‌మహల్	జయ జానకి నాయక
గోకుల్	నేనే రాజు నేనే మంత్రి
ఎంఎస్ఆర్	నక్షత్రం

ముక్కంటి సేవలో దివ్యదర్శనం భక్తులు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని శనివారం తూర్పుగోదావరి జిల్లా భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మోహన్‌ తదితరులు పాల్గొన్నారు.



దర్శనానికి విచ్చేసిన దివ్యదర్శనం భక్తులు

క్రీడలతోనే మానసికోల్లాసం



క్రికెట్ టోర్నీ ప్రారంభిస్తున్న డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం

ఏర్పేడు: క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని రష్ ఆసుపత్రి అధినేత టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని పాతవీరాపురంలో సిపాయి సుబ్రహ్మణ్యం సతీమణి శాంతి 5వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యువత క్రీడలలో రాణించి దేశఖ్యాతిని పెంచాలన్నారు. క్రీడలు మానసికోల్లాసం కలిగిస్తుందన్నారు. ఈ టోర్నీకి ఆర్గనైజర్‌గా మునిశేఖర్ వ్యవహరిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ ఈ టోర్నీలో మొత్తం 14 జట్లు ఆడుతున్నట్లు తెలటిపారు. విజేతగా నిలిచిన జట్టుకు రూ.10వేలు, ద్వితీయస్థానంలో నిలిచిన జట్టుకు రూ.5వేలు నగదు బహుమతి అందజేస్తామన్నారు. అనంతరం డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాతవీరాపురం టీడీపీ నాయకులు మాజీ జడ్పీటీసీ మునిరంగారెడ్డి, సర్పంచ్‌ ధనలక్ష్మి, నాయకులు విజయకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కళత్తూరులో ప్రబలుతున్న జ్వరాలు



కంపు కొడుతున్న మురుగుకాలువ

కేవీబీపురం: మండలంలోని కళత్తూరు దళితవాడలో ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారు. పారిశుధ్యం లోపం కారణంగా జ్వరాలు వస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. డ్రైనేజీలో రోజులు తరబడి మురుగును తొలగించకపోవడంతో దోమలకు ఆవాసంగా మారిందని చెప్పారు. దోమలు కారణంగా తమకు వ్యాధులు వస్తున్నట్లు వారు చెబుతున్నారు. వైద్యశిబిరాలు ఏర్పాటు చేసినా ఫలితం కనిపించలేదన్నారు. అధికారులు స్పందించి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని వారు కోరుతున్నారు.

మరమ్మతులకు గురైన రైల్వేగేటు

పుత్తూరు: పుత్తూరు-చెన్నై జాతీయ రహదారిపై ఉన్న ఆర్‌డీఎం రైల్వేగేటు శనివారం ఉదయం మరమ్మతులకు గురైంది. దీంతో నాగలాపురం-సత్యవేడు మీదుగా చెన్నై వెళ్లే వాహనదారులు ఇబ్బంది పడ్డారు. సమాచారం అందుకున్న సిబ్బంది ఉదయం 8 గంటల ప్రాంతంలో అరక్కోణం నుంచి వచ్చి మరమ్మతులు చేపట్టినా మధ్యాహ్నం వరకు పూర్తి కాలేదు. ఈ మార్గంలోనే నారాయణవనం మండలానికి వెళ్లాల్సి ఉంది. అలాగే పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలతో పాటు సిద్ధార్థ ఇంజనీరింగ్, వేదనారాయణ, వేదవ్యాస జూనియర్, డిగ్రీ కళాశాలలు ఉండడంతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. ప్రయాణికులు, విద్యార్థులు మరాఠిగేటు మీదుగా గమ్య స్థానాలకు చేరుకున్నారు. సాయంత్రం 5 గంటల ప్రాంతంలో గేటు మరమ్మతులు పూర్తి కావడంతో రాకపోకలు సాగాయి.

నీట మునిగిన వరి



పుత్తూరు: ఈనెల 11న సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పుత్తూరు, పరిసర ప్రాంతాల్లో వరి నీట మునగగా, వేరుశనగ పంటలో నీరు నిలిచిపోయి కుళ్లిపోయే పరిస్థితి ఏర్పదింది. శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి తడుకు, చెర్లోపల్లి, శిరుగురాజుపాళెం, తొరూరు గ్రామాల్లో సాగుచేసిన వరి, వేరుశనగ పంటలకు నష్టం వాటిల్లడంతో రైతులు కంటకన్నీరు పెడుతున్నారు. పంట చేతికొచ్చే దశలో ప్రకృతి బీభత్సానికి నేలపాలు కావడంతో రైతులు దిగాలు పడిపోతున్నారు.

వైభవంగా కానుగలమ్మ తిరుణాళ



కార్వేటినగరం: కార్వేటినగరం శివాలయం వీధిలో ఉన్న కానుగలమ్మ ఆలయంలో తిరుణాళ శనివారం వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. అనంతరం యాదవ కులస్తులు తెచ్చిన పట్టువస్త్ర, సుగంధపుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి సర్వదర్శనం కల్పించారు. అలాగే కారేటి వంశస్తులు కానుగలమ్మకు రూ.50 వేల విలువైన గంగపెట్టె, అడ్డకత్తి, వీర జాటీలను వితరణ చేశారు. రాత్రి అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక వాహనంపై అధిష్టింపజేసి పట్టణంలో ఊరేగించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గురుమూర్తి, కార్యదర్శి మోహన్‌ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బస్టాండ్ ఆవరణలో మృతదేహం

వరదయ్యపాళెం: వరదయ్యపాళెం బస్టాండ్ ఆవరణలో ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి శనివారం ఉదయం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి ఆ వ్యక్తి శివకాశికి చెందిన నాగరాజుగా గుర్తించారు. ఇతడు తడలోని ఒక దాబాలో పని చేస్తున్నాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్యవేడు ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎస్సై షేక్ షావలి తెలిపారు.

పొయ్యకొత్తూరులో నీటి కరువు

తొట్టంబేడు: పొయ్యకొత్తూరు గ్రామంలో గత 20 రోజులుగా తాగునీటి ఎద్దడి నెలకొని ఉన్నట్లు స్థానికులు తెలిపారు. సుమారు 105 కుటుంబాల వారు ఇక్కడ నివసిస్తున్నారు. ఇక్కడ 3 చేతిపంపులు ఉన్నాయి. అలాగే ఒక రక్షిత మంచి నీటి ట్యాంకు ఉంది. అయితే విద్యుత్‌ మోటారు 20 రోజుల క్రితం కాలిపోయింది. ఇక రెండు చేతిబోర్లు మరమ్మతుకు గురయ్యాయి. మూడో చేతి పంపు నీటిలో చిలుము ఎక్కువగా వస్తుండటంతో తాగలేని పరిస్థితి. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్‌, అధికారులకు తెలిపినా పట్టించుకోవడంలేని వారు తెలిపారు.

వికాస్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి



శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో చిన్నారులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని వికాస్ విద్యాసంస్థలో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకృష ్ణుడుకి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషదారణలో విద్యార్థులు చేసిన కోలాటాలు, వివిద నృత్యాలు ఎంతోగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఛైర్మన్ పల్లమాల సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు మన దేవుళ్ళు, పండుగలగురించి తెలపడం వలన బాగా గుర్తు ఉంటుందన్నారు. శ్రీకృష్ణ జననం, ఆయన చేసిన చిలిపి చేష్టలు, ధర్మ స్థాపన కోసం ఆయన చేసిన కృషి, అర్జునుడిని యుద్ధంవైపు నడపడానికి భగవద్గీత ఉపదేశం మొదలైన విషయాలను విద్యార్థులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వికాస్ ప్రిన్స్‌పాల్ హమీద్, ఏవో రాము, మేనేజర్ సంపత్, వైస్ ప్రిన్స్‌పాల్ మనోహర్, ప్రధానోఉపాధ్యాయులు హేమచంద్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


చిందేపల్లె బీసీకాలనీలో సీసీరోడ్డు నిర్మాణం



సిమెంటు రోడ్డు పనులు నిర్వహిస్తున్న దృశ్యం

ఏర్పేడు: మండలంలోని చిందేపల్లె బీసీకాలనీలో సీసీరోడ్డు నిర్మాణ పనులు శనివారం ప్రారంభించారు. ఈ కాలనీలో రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో పంచాయతీ నిధులు రూ.7లక్షలతో సీసీరోడ్లు నిర్మిస్తున్నట్లు పంచాయతీ సర్పంచ్‌ మంజుల తెలిపారు. ఇందులో భాగంగా బీసీ కాలనీలోని 4 వీధులకు సంబంధించి సీసీరోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దశరధయ్య తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహైస్కూల్‌లో అమ్మా భగవాన్ ఆర్వోప్లాంట్



ఆర్వోప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సునీల్ దాసాజీ

వరదయ్యపాళెం: మండల కేంద్రమైన వరదయ్యపాళెం జడ్పీహైస్కూల్ ఆవరణలో శ్రీఅమ్మాభగవాన్ సేవాట్రస్టు నిర్వాహకులు ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి కేంద్రాన్ని శనివారం ట్రస్టు సభ్యులు సునీల్ దాసాజీ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీల్ దాసాజీ మాట్లాడుతూ స్థానిక పాఠశాలకు చెందిన ఆటస్థలాన్ని శుభ్రం చేయడంతోపాటు చుట్టూ కంచెను ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధులను ట్రస్టు ద్వారా మంజూరు చేసినట్లు తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం పెరియరాజన్ మాట్లాడుతూ పాఠశాల పరిధిలోని 630మంది విద్యార్థులకు ట్రస్టు ఏర్పాటు చేసిన ఆర్వోప్లాంట్ ఎంతో ఉపకరంగా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురుషోత్తం, మునిసుబ్రమణ్యం, వ్యాయామ ఉపాధ్యాయులు యాగయ్య, ఒన్‌హ్యూమనిటీ కేర్ యువత మునిరాజ, సతీష్‌లు పాల్గొన్నారు.

ఆడికృత్తిక గోడపత్రికల ఆవిష్కరణ



కార్వేటినగరం: కార్వేటినగరం స్కంధపుష్కరిణి సమీపంలోని కుమారగిరిపై ఉన్న వళ్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో 15 తేదీ నుంచి నిర్వహించే ఆడికృత్తిక వార్షిక ఉత్సవాల గోడపత్రికలను ఆలయ కమిటీ అధ్యక్షుడు రవియాదవ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దర్శనాలకు, కావళ్ళ చెల్లింపు ప్రత్యేకంగా క్యూలు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే పుష్కరిణిలో చేపట్టే స్వామివారి తెప్పోత్సవాలను భక్తులు తప్పక వీక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మురళీకృష్ణారెడ్డి, చంద్రమౌళిరెడ్డి, జగన్నాథం, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అంకాళమ్మ గెరిగె ఊరేగింపు



వడమాలపేట: వడమాలపేట పట్టణంలోని అంకాళమ్మ అమ్మవారి ఆలయ 8వ వార్షిక ఉత్సవాల్లో భాగంగా గెరిగె ఊరేగింపు వైభవంగా జరిగింది. శనివారం అమ్మవారికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పొంగళ్లు పెట్టారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం అమ్మవారి ప్రతిరూపంగా గెరిగెను మేళతాళాలు, మంగళవాయిద్యాలతో గ్రామంలో ఊరేగించారు. రాత్రి ఊంజల్‌సేవ నిర్వహించారు.

బెల్టుషాపులపై సమాచారం అందించండి: ఎక్సైజ్ ఎస్ఐ



వడమాలపేట: గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు బెల్టుషాపులపై సమాచారం అందజేయాలని పుత్తూరు ఎక్సైజ్ ఎస్ఐ రాజశేఖర్ కోరారు. మండలంలోని ఓబీఆర్ కండ్రిగలో సర్పంచ్‌ నాగమ్మ అధ్యక్షతన మహిళా సంఘాలకు బెల్టుషాపులపై అవగాహన కల్పించారు. అంతకుముందు ఎస్ఐ ఆధ్వర్యంలో ఓబీఆర్ కండ్రిగలో బెల్టుషాపులపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వెలుగు సీసీ జె.కె.రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు గణేష్ ఉత్సవ కమిటీ సమావేశం

పీలేరు: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఉన్న ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో ఆదివారం సాయంత్రం గణేష్ ఉత్సవ కమిటీ తొలి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ కార్యదర్శి వారణాశి మోహన్‌రెడ్డి తెలిపారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పట్టణంలో గణేష్ కేంద్రాలు నిర్వహించే కమిటీల సభ్యులు సమావేశానికి విధిగా హాజరు కావాలని, ఈ సమావేశంలో విగ్రహాల ఏర్పాటు, నిమజ్జనోత్సవం తదితర అంశాల గురించి చర్చించడం జరుగుతుందన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి


సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమూర్తి నాయుడు

కల్లూరు: పులిచెర్ల మండలంలో టీడీపీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, కార్యదర్శి లోకేష్ అన్నారు. శనివారం కావేటిగారిపల్లెలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా పార్టీని పటిష్ట పరిచేందుకు ముందుంటామని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. తమ నియామకానికి సహకరించిన మంత్రి అమరనాథరెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు నాని, నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటరమణరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో టీడీపీ నాయకులు దొరస్వామి, కేశవులనాయుడు, శివ, అన్నాస్వామి, వెంకటేష్, పురుషోత్తం, ప్రసాద్, అన్వర్‌బాషా, రామకృష్ణ నాయుడు, అన్వర్‌బాషా, నూర్‌బాషా, పురుషోత్తంచౌదరి, ఖాదర్‌వల్లీ, అబ్బాస్, అల్తాఫ్, సుదర్శన్‌నాయుడు, గురుప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబును నిలదీసే స్థాయి జగన్‌కు లేదు

పీలేరు: సీఎం చంద్రబాబునాయుడును నిలదీసే స్థాయి ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి లేదని పీలేరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఇక్బాల్‌అహ్మద్‌ఖాన్ అన్నారు. శనివారం స్థానిక భాస్కర నేత్రాలయ ఆస్పత్రిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సీఎంను ప్రతిపక్ష నేత నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. జగన్‌కు ఫ్యాక్షనిజం వారసత్వంగా వచ్చిందని, ఉప ఎన్నికలో ఓటమి భయంతోనే సీఎంను కాల్చివేయాలి, ఉరితీశ్త, కాలర్ పట్టుకోవాలి అంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రజలు తగు రీతిలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగన్ తండ్రి సీఎంగా ఉన్నప్పుడు అవినీతితో లక్షల కోట్లు దోచుకున్నారని దుయ్యబట్టారు. నైతిక విలువలు లేని ప్రతిపక్ష నేత సభ్యసమాజం తలదించుకునేలా ముఖ్యమంత్రిపై వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఇక్బాల్ తదితరులు

సమావేశంలో కలకడ, గుర్రంకొండ జడ్పీటీసీ సభ్యులు తిరుపతినాయుడు, రెడ్డిరాజ, పీలేరు మండల టీడీపీ అధ్యక్షుడు కేశవర్ధన్, నియోజకవర్గ సమన్వయకర్త కారపాకుల భాస్కరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

19న కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

కలకడ: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 19న శనివారం మండలంలో కార్పొరేషన్ల ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ధనలక్ష్మి తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో రావాలన్నారు. అలాగే 2015-16, 2016-17లో నమోదు చేసుకుని లోన్లు పొందని వారు దరఖాస్తులు రెండు సెట్ల సర్టిఫికెట్లు తీసుకొని వస్తే వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని అన్నారు.

నేటినుంచి ఆడికృత్తిక ఉత్సవాలు

కల్లూరు: పులిచెర్ల మండలం 102ఇ.రామిరెడ్డిగారిపల్లె ఎలకబైలు సుబ్రహ్మణ్య చెంగల్రాయస్వామి ఆలయ ఆడికృత్తిక ఉత్సవాలకు ముస్తాబయింది. ఆదివారం గణపతిపూజ, ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. సోమవారం భరణి, మంగళవారం కళ్యాణోత్సవం, 16న బుధవారం ధ్వజారోహణంతో ఉత్సవాలు పరిపూర్ణమవుతాయని ఆలయ ధర్మకర్త సీహెచ్ ఏకాంబర రెడ్డి తెలిపారు. ఆడికృత్తిక సందర్భంగా ఆలయాన్ని అందంగా అలంకరించారు.

ఐకమత్యంతో శాంతి సమాజ నిర్మాణం



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మలబెహన్ - కృష్ణ, గోపికల వేషధారణలో విద్యార్థులు

పీలేరు: ఐకమత్యంతో శాంతి సమాజ నిర్మాణం సాధ్యమని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం తిరుపతిశాఖ బాధ్యురాలు లీలాబెహన్, పీలేరుశాఖ బాధ్యురాలు నిర్మలబెహన్ అన్నారు. శనివారం పీలేరు కోర్టు ఆవరణలో బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో రక్షాబంధన్, కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీలేరు 11వ అదనపు జిల్లా జడ్జి ఆదినారాయణ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి సురేష్‌బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రఫీఅన్సారీ, న్యాయవాదులు చంద్రశేఖర్, శివకుమార్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, పూజారి ఎల్లయ్య పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని స్ప్రింగ్‌బోర్డు పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు కృష్ణ, గోపిక వేషధారణలు వేయించి ఉట్టి ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు శివారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్లూరు టీడీపీ అధ్యక్షుడిగా అన్వర్‌బాషా



అన్వర్‌బాషా, అన్వర్‌బాషా

కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీ టీడీపీ అధ్యక్షుడిగా అన్వర్ బాషా, కార్యదర్శిగా అన్వర్‌బాషాను ఎన్నుకున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, కార్యదర్శి లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా అన్వర్ బాషా, అన్వర్‌బాషా మాట్లాడుతూ కల్లూరు పంచాయతీ పరిధిలో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా టీడీపీ అధ్యక్షుడు నాని, నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటరమణరాజు, నాయకులు చల్లా రామచంద్రారెడ్డి, రామనాథం నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

జగన్‌కు మతిస్థిమితం లేకే సీఎం చంద్రబాబుపై దూషణలు


సమావేశంలో మాట్లాడుతున్న చల్లా రామచంద్రారెడ్డి

రొంపిచెర్ల: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మతిస్థిమితం కోల్పోయి సీఎం చంద్రబాబునాయుడుపై దూషణలు చేస్తున్నారని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా రామచంద్రారెడ్డి విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలో ఓటమి భయంతోనే ముఖ్యమంత్రిపై దూషణలకు దిగారని, నంద్యాలలో టీడీపీ విజయం ఖాయమన్నారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఉయ్యాల రమణ, మాజీ అధ్యక్షుడు ఓబులేశ్వరరెడ్డి, సర్పంచు రవికుమార్‌నాయుడు, మాజీ సర్పంచు రామచంద్రయ్య, నాయకులు హరికృష్ణ, రంగనాధం, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగొంగళి పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి

కేవీపల్లె: వేరుశనగలో ఎర్రగొంగళి పురుగు నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖాధికారిణి శ్రావణి అన్నారు. శనివారం కేవీపల్లె మండలంలోని గర్నిమిట్ట, వగళ్ల, గ్యారంపల్లె పంచాయతీల పరిధిలోని పలు ప్రాంతాల్లో వేరుశనగ పంటను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెల్లరెక్క పురుగులతోపాటు ఎర్రగొంగళి పురుగులు అక్కడక్కడా వ్యాపిస్తున్నాయని వీటిని ముందుగా నివారించి పంటను రక్షించుకోవాలని రైతులకు సూచించారు. ఇవి ఉధృతం కాకముందే రైతులు పొలాలవద్ద రాత్రుల్లో సామూహికంగా మంటలు వేయాలన్నారు. అలాగే పొలాల చుట్టూ జిల్లేడు కొమ్మలు వేయాలని చెప్పారు. వీటివల్ల కొంతవరకూ ఎర్రగొంగళి పురుగులను నివారించవచ్చని అన్నారు. వేరుశనగపంటతో పాటు పొలాల చుట్టూ వేసిన అలసంద, పెసర, కంది పంటలను సైతం ఎర్రగొంగళి నాశనం చేస్తుందన్నారు.

వైభవంగా బాలగుర్రప్పస్వామి ఉత్సవాలు

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలం చట్టివారిపాళెం పంచాయతీ పొట్టిగానితోపు గ్రామంలో ఉన్న బాల గుర్రప్పస్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, ఊరేగింపు నిర్వహించారు. ఆదివారం స్వామివారికి పొంగళ్లు పెట్టి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారని ధర్మకర్తలు తెలిపారు.

అక్రమవాహనాల నిరోధానికి చర్యలు

కేవీపల్లె: అక్రమవాహనాల నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ సుమన్ అన్నారు. శనివారం మండలంలోని పలు ప్రాంతాల్లో అక్రమవాహనాలకు జరిమానా విధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపైన నడిచే ప్రతి వాహనానికి రికార్డులు ఉండాలన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడిపినట్లైతే కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుందన్నారు.

రాజకీయ రిజర్వేషన్లతోనే మైనారిటీల భవిష్యత్తు


సమావేశంలో మాట్లాడుతున్న వేంపల్లె అబ్దుల్‌ఖాదర్

పీలేరు: ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ పరంగా వెనుకబడి ఉన్న అల్ప సంఖ్యాకులకు రాజకీయ రిజర్వేషన్ల ద్వారానే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నూర్‌భాషీయ ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వేంపల్లె అబ్దుల్ ఖాదర్ అన్నారు. శనివారం పీలేరులో ఆ సంఘ సమావేశం రాయలసీమ ప్రాంతీయ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు గుండ్లూరు ఇందాదుల్లా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ దూదేకుల కులస్తుల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల వెనుకబాటుతనానికి ప్రధాన కారణం నిరక్షరాస్యతేనన్నారు. హక్కుల సాధనకు జిల్లాలోని నూర్‌భాషీయులు ఏకం కావాలన్నారు. రాజకీయ ప్రాధాన్యంతోనే పురోగతి సాధ్యమన్నారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షకీల్‌అహ్మద్, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు పజులుల్లా, నాయకులు బాబాసాహెబ్, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

మండలశాఖ కార్యవర్గం ఎంపిక

నూర్‌భాషీయ ముస్లిం సంక్షేమ సంఘం పీలేరు మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.అమీర్‌బాషా, ప్రధాన కార్యదర్శిగా పి. ఖాజాపీర్, కోశాధికారి అబ్దుల్ మునాఫ్, సభ్యులుగా మౌలాలి, కరీంసాబ్, రెడ్డిహుస్సేన్, సిద్దుహుస్సేన్, పీరాసాబ్, సాబ్‌జాన్‌సాబ్, యహసానుల్లా, ఖాదర్‌బాషా, మునాఫ్ ఎన్నికైనట్లు వివరించారు.

సినిమా గైడ్

ఘుకూర్	ఫిదా
ఎస్వీ మహల్	నక్షత్రం
ఎస్వీ డీలక్స్	నేనే రాజు నేనే మంత్రి
అజంతా	జయ జానకి నాయక